
ప్రభాతనవ
SINGIDI తెలుగు దినపత్రిక
# సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
మంగళవారం 23 జూన్ 2026 | సంపుటి: 1 సంచిక: 6 పేజీలు 12 వెల: 6.50
Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar Adilabad

### సింధుజలాలపై
## అవసరమైతే యుద్ధం
### భారత్‌తో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధం
పాక్ రక్షణ మంత్రి ఖవాజా ప్రేలాపనలు



**ఇస్లామాబాద్, జూన్ 22 (సింగిడి)**
సింధు జలాల కోసం అవసరమైతే భారత్‌తో యుద్ధం చేస్తామని పాక ప్రగల్భాలు పలికింది. సింధు జలాల ఒప్పందం విషయంలో వెనక్కి తగ్గేది లేదని భారత్ స్పష్టం చేసిన నేపథ్యంలో, పాకిస్థాన్ రక్షణమంత్రి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. 2



మాస్కోపై విరుచుకుపడ్డ
## ఉక్రెయిన్
డ్రోన్లతో వరుస దాడులతో రష్యా ఉక్కిరిబిక్కిరి 2

### నాంపల్లి కోర్టు సమన్లు... వర్చువల్‌గా
## విచారణకు హాజరైన అల్లు అర్జున్



షూటింగ్ వల్ల వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరిన బన్నీ.. వర్చువల్‌గా హాజరు 2

## ఖతార్ గ్యాస్ క్షేత్రంలో భారీ పేలుడు
### 54 మందికి తీవ్ర గాయాలు..18 మంది ఆచూకీ గల్లంతు



**ఖతార్, జూన్ 22 (సింగిడి):**
ప్రపంచ గ్యాస్ వాణిజ్యానికి ఆయువుపట్టు వంటి ఖతార్ రస్ లఫాన్ క్షేత్రంలో బర్జాన్ ప్లాంట్‌లో ఆదివారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 54 మంది గాయపడగా.. 18మంది జాడ గల్లంతైంది. ఈ పేలుడుతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అయితే పేలుడుకు గల కారణాలు తెలియాల్సి ఉంది. అలాగే ప్రాణనష్టంపై వివరాలు అందాల్సి ఉంది. వాస్తవానికి ఇరాన్–అమెరికా యుద్ధం వేళ ఐఆర్‌జీసీ దళాలు ఈ గ్యాస్ క్షేత్రాన్ని లక్ష్యంగా చేసుకొని భారీగా దాడులు చేశాయి. 2



డబ్బులు లేక ఏ ఒక్కరూ
## చికిత్సకు దూరం కావద్దు
రజతోత్సవ వేడుకల్లో బసవతారకం ఛైర్మన్ బాలకృష్ణ 2
చంద్రబాబు, వెంకయ్య, ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల హాజరు

# పొలిటికోల్.. హీట్

## బొగ్గు మాయంపై విపక్షాల భగ్గు
- కోల్ బెల్ట్ బాట పట్టిన బీఆర్ఎస్, బీజేపీ, టీఆర్ఎస్
- 'ప్రైవేటు' కుట్ర అంటున్న కాంగ్రెస్
- సింగరేణిలో వేడెక్కిన రాజకీయం
- ఆరోపణలను ఖండించిన యాజమాన్యం

*సింగరేణిలో బొగు మాయంపై విపక్షాలు భగుమంటున్నాయి. తమదైన శైలిలో విమర్శనాస్త్రాలు సంధిస్తున్నాయి. కాంగ్రెస్ సర్కారు టార్గెట్ గా ఆరోపణలు గుప్పిస్తున్నాయి. భారీ స్కాం చోటు చేసుకుందని బీఆర్‌వేస్ ఈ ఎపిసోడ్ కు తెర లేపగా బీజేపీ గొంతు కలిపింది. టీఆర్ఎస్ కూడా తోడైంది. విచారణ జరిపించాలంటూ అన్ని పక్షాలు డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో తాజాగా సింగరేణి యాజమాన్యం చేసిన ప్రకటన ఆసక్తికరంగా మారింది.*

*– స్టేట్ బ్యూరో (సింగిడి)*



**బొగ్గు మాయంపై..**
సింగరేణిలో 40 లక్షల టన్నుల బొగ్గు గల్లంతయిందంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సంచలన ఆరోపణలకు తెర లేపారు. ఈ ఘటనపై విచారణ జరిపించాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తొలుత కేంద్రం బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశారు. స్పందించిన ఆయన విచారణ చేపట్టాలంటూ సీఎం రేవంత్ కు లేఖ రాయడం చర్చనీయాంశంగా మారింది. ఇష్యు విపక్షాలు వర్సెస్ కాంగ్రెస్ గా మారి కోల్ వార్ మొదలైంది. అలాంటిదేమీ జరగలేదంటూ రాష్ట్ర సర్కారు.. మరోవైపు యాజమాన్యం పేర్కొనగా నిగ్గు తేల్చాల్సిందే అని విపక్ష పార్టీలు పట్టుబట్టాయి. వరుసగా సింగరేణి బాట పట్టాయి. కార్మిక క్షేత్రం వైపు కదిలాయి.

**దూకుడు పెంచిన బీఆర్ఎస్..**
ఈ అంశంపై భారత రాష్ట్ర సమితి దూకుడు పెంచింది. హరీష్ రావు స్వయంగా రంగంలోకి దిగారు. బొగ్గు గనులను సందర్శించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బొగ్గు అదృశ్యమైన తీరును వివరించారు. ఇందులో ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని ఆయన ఆరోపించారు. మాయమైన బొగ్గుకు సంబంధించి సెస్ చెల్లింపు, సీఎస్ఆర్ నిధుల విడుదల అంశాన్ని ప్రస్తావించారు. మొత్తంగా గులాబీ పార్టీ ఈ అంశాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందుకు సాగుతుంది.

**రంగంలోకి 'భట్టి'**
విపక్షల ఆరోపణల నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రంగంలోకి దిగారు. మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ను ఇటీవల సందర్శించారు. పూర్తి నిఘా నీడన తరలింపు ఉంటుందని.. ఒక్క పెల్ల బొగ్గు కూడా అదృశ్యం కాలేదని స్పష్టం చేశారు. సింగరేణి ప్రైవేటు పరం చేసేందుకు బీఆర్ఎస్, బీజేపీ కలిసి కుట్ర చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. గద్దలు, డేగలను సింగరేణి పై వాలనివ్వమంటూ విమర్శించారు.

**బాయి బాటతో కవిత**
కార్మికుల సమస్యలు తెలుసుకోవడంతో పాటు బొగ్గు అదృశ్యం అంశాన్ని పరిశీలించేందుకు తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్)చీఫ్ కల్వకుంట్ల కవిత ఇటీవల బొగ్గు బాయి బాట పట్టారు. ఆయా గనులపై గేట్ మీటింగులు నిర్వహించి పలు ఆరోపణలు చేశారు. సింగరేణిని ప్రభుత్వ పెద్దలు దోచుకుంటున్నారని విమర్శించారు. మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు తో పాటు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును బందిపోట్లుగా అభివర్ణించారు.



**ఆరోపణలు అవాస్తవం.. సింగరేణి యాజమాన్యం**
సింగరేణిలో రూ.1,600 కోట్ల బొగ్గు మాయంపై వస్తున్న ఆరోపణలను యాజమాన్యం ఖండించింది. బొగ్గు అదృష్టం అంటూ వస్తున్న వార్తలు అవాస్తవమని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. సంస్థలో బొగ్గు ఉత్పత్తి, నిల్వ, రవాణా, విక్రయాలు వంటి కీలకమైన ప్రక్రియలు పూర్తి పారదర్శకంగా, సాంకేతిక వ్యవస్థల పర్యవేక్షణలో సాగుతాయని వెల్లడించింది.

**తాజాగా బీజేపి**
బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు మంచిర్యాల జిల్లాలో ఇటీవల పర్యటించారు. శ్రీరాంపూర్ లో ఓసిపిని సందర్శించేందుకు వెళ్లే క్రమంలో వారిని పోలీసులు అడ్డుకున్నారు. ప్రభుత్వం బొగ్గును దోచుకుంటూ సింగరేణిని అప్పులపాలు చేసిందని, దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని ఏలేటి డిమాండ్ చేశారు. అఖిల పక్షంతో పాటు నిజనిర్ధారణ కమిటీలను ఏర్పాటు చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇలా రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారిన బొగ్గు మాయం అంశం ప్రధాన పార్టీల మధ్య కోల్ వార్ కు దారితీసింది. అయితే యాజమాన్యం చేసిన తాజా ప్రకటనపై విపక్షాలు ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి మరి.





### కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో
## సీఎం రేవంత్ భేటీ
### కిషన్ రెడ్డితో కలసి వెళ్లిన రేవంత్
మెట్రో రెండోదశ విస్తరణ తదితర ప్రాజెక్టులపై చర్చ

**తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం భేటీ అయ్యారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి రైల్వేమంత్రితో రైల్ భవన్‌లో ఆయన సమావేశమయ్యారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 అనుమతులపై వారు చర్చించారు. ఐఆర్ఎఫ్‌సీ రుణ నిధుల విడుదలపైనా నేతలు సమీక్షించినట్లు సమాచారం. - న్యూఢిల్లీ, జూన్22 (సింగిడి)**

ఇటీవల కిషన్‌రెడ్డికి రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్ మెట్రో రైలుకు ఐఆర్ఎఫ్‌సీ రుణం త్వరగా వచ్చేలా చూడాలని కోరారు. రైల్వేమంత్రితో భేటీ ఏర్పాటు చేయించాలని కోరారు. ఈ క్రమంలో తాజా సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట టేకోవర్, మెట్రో ఫేజ్ 2 విస్తరణ, ఐఆర్ఎఫ్‌సీ పెండింగ్ నిధులు గురించి ...మిగతా 2లో

## తెలంగాణకు రక్షణ రంగం బూస్ట్
### కేంద్ర మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీ!



- రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- పలు అంశాలపై 20 నిమిషాలు చర్చ
- ఆదిలాబాద్‌లో వాయుసేన విమానాశ్రయానికి సహకరిస్తామన్న రక్షణ మంత్రి

2



### నేను కేసీఆర్ అంత
## మంచోణ్ని కాదు
వచ్చే ఐదేళ్లు సినిమా చూపిస్తా: కేటీఆర్
- ప్రత్యర్థులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన కేటీఆర్
- మా కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టేది లేదని స్పష్టీకరణ
- సప్తసముద్రాలు దాటినా వెతికి పట్టుకొస్తానని శపథం
- వచ్చే ఐదేళ్లు చిట్టి నాయుడుకి, ఆయన బృందానికి సినిమా చూపిస్తాన్న కేటీఆర్
- వర్ధన్నపేట కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు

2

## డీటీవో వెంకన్న మృతిపై రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో టిప్పర్ ఢీకొని డీటీఓ వెంకన్న దుర్మరణం
విచారణ జరపాలంటూ రవాణాశాఖ జాయింట్ కమిషనర్‌కు రేవంత్ ఆదేశం
వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని సీఎం హామీ



2

## చిత్తూరు జిల్లాలో దారుణ ఘటన
ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బలవన్మరణం



### వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు
## 100 సీట్లు పక్కా
మహేశ్ కుమార్ గౌడ్
- ఓట్ల దొంగతనంతో పాటు బీజేపీ సీట్ల దొంగతనానికి పాల్పడుతోందని ఆరోపణ
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తప్పుడు ప్రచారం



2



## నేడు ఏపీ కేబినెట్ భేటీ
కీలక నిర్ణయాలపై చర్చించే అవకాశం 2



## మహారాష్ట్రలో కీలక రాజకీయ పరిణామం
ఆరుగురు ఉద్ధవ్ ఎంపీలు శిందే వర్గంలో చేరిక 2

# లఖ్‌నవూలో ఘోర అగ్నిప్రమాదం
## 14 మంది మృతి..
### మరికొందరు అభ్యర్థులు భవనంలోపల చిక్కుకున్నారని భావిస్తున్న పోలీసులు

ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. అలీగంజ్ ప్రాంతంలోని ఓ కోచింగ్ సెంటర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మొదట 8 మంది మృతి చెందగా, ఇప్పుడు ఆ సంఖ్య 14కు పెరిగింది.

**- లఖ్‌నవూ, జూన్ 22 (సింగిడి)**



పలువురు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. ఇంకా కొందరు వ్యక్తులు లోపల చిక్కుకుపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. మంటలు నుంచి తప్పించుకునేందుకు భవనంలోపల ఉన్న విద్యార్థులు కిందకు దూకేసిన దృశ్యాలు స్థానికులను భయాందోళనలకు గురిచేశాయి. సహాయక చర్యలను యూపీ డిప్యూటీ సీఎం బ్రిజేశ్ పాఠక్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

**ఇంతకీ ఏం జరిగింది?**
ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూ అలీగంజ్ ప్రాంతంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. మూడు అంతస్తుల వాణిజ్య భవనంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాపించి అదే భవనంలోని రెండో ...మిగతా 2లో

### కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో

# సీఎం రేవంత్ భేటీ

**మొదటి పేజీ తరువాయి**

ఈ సమావేశంలో చర్చించనున్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి మధ్య డైలాగ్ వార్ జరుగుతోన్న వేళ ఈ భేటీకి ప్రాధ్యానత సంతరించుకుంది. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మధ్య మాటల యుద్ధం నడుస్తోన్న విషయం తెలిసిందే. ఇరువురు ఒకరిపై ఒకరు విమర్శలు వర్షం కురిపించుకుంటున్నారు. కిషన్ రెడ్డి వల్లే హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 ప్రాజెక్ట ఆగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించగా.. తన వల్ల తెలంగాణకు రావాల్సిన ఏ ప్రాజెక్ట ఆగిపోలేదని కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. అయితే, హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట ఫేజ్ 2 అనుమతులు, పెండింగ్ నిధులపై చర్చించేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మీటింగ్ అరేంజ్ చేయాలని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ కోరారు. సీఎం అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన కిషన్ రెడ్డి.. సోమవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మీటింగ్ సెట్ చేశారు. ఈ సమావేశంలో ఆయన కూడా పాల్గొన్నారు. ఉప్పు నిప్పులా ఉన్న ఇద్దరు నేతలు ఒకే గదిలో కూర్చొని చర్చించడం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపికగామారింది.

# నేడు ఏపీ కేబినేట్ భేటీ

### కీలక నిర్ణయాలపై చర్చించే అవకాశం

**అమరావతి,జూన్22 (సింగిడి)**

సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళశారం ఉదయం 10.30 గంటలకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ఇప్పటికే ఆమోదించిన పెట్టుబడి ప్రతిపాదనలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. మొత్తం రూ.30,515 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించే అవకాశం ఉండగా, వీటి ద్వారా రాష్ట్రంలో 29,677 మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. అమరావతిలో ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న క్వాంటం వ్యాలీ ప్రాజెక్టులో భాగంగా 10 సంస్థల ఏర్పాటుకు కూడా ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ఈ నిర్ణయం రాష్ట్రంలో సాంకేతిక, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి మరింత ఊతమివ్వనుంది. అలాగే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకానికి సంబంధించిన నిధుల విడుదలపై కూడా మంత్రివర్గం నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఇక, కేబినెట్ అజెండా ముగిసిన అనంతరం కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై సమీక్ష నిర్వహించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ సందర్భంగా రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు సమగ్రంగా వివరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులకు దిశానిర్దేశర చేయనున్నట్లు తెలుస్తోంది.

### తెలంగాణకు

# రక్షణ రంగం బూస్ట్

**హైదరాబాద్, జూన్ 22 (సింగిడి)**

దిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. ఆయనతో దాదాపు 20 నిమిషాల పాటు పలు అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు సంబంధించిన రక్షణభూములు బదలాయించినందుకు రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశమైనందువల్ల ఆదిలాబాద్‌లో వాయుసేన విమానాశ్రయానికి సహకరిస్తామని రక్షణ మంత్రి హామీ ఇచ్చారు. వాయుసేన టెర్మినల్‌తోపాటు కార్గో, హ్యాంగర్, ఎమ్ఆర్‌వో సౌకర్యాలు కల్పించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. హ్యాంగర్స్ ఏర్పాటుకు ఆదిలాబాద్ విమానాశ్రయం అనుకూలంగా ఉంటుందని తెలిపారు. దేవరకద్ర సమీపంలో డీఆర్‌డీవో ప్రాజెక్టును త్వరగా మంజూరు చేయాలని ఆయన కోరారు.

### వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు

# 100 సీట్లు పక్కా

**వరంగల్, జూన్ 22 (సింగిడి)**

తెలంగాణలో ఎప్పుడు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించినా కాంగ్రెస్ పార్టీ 100 స్థానాల్లో ఘనవిజయం సాధించడం ఖాయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించిన బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణా కార్యక్రమంలో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఓట్ల దొంగతనంతో పాటు సీట్ల దొంగతనానికి కూడా బీజేపీ పాల్పడుతోందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని ఏ విధంగా దోచుకున్నారో ప్రజలు ఇంకా మర్చిపోలేదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రస్తుతం సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల్లా ముందుకు సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను కావాలనే తిరస్కరించారని ఆరోపించారు. పార్టీ యంత్రాంగాన్ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే లక్ష్యంతో ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు.

# డీటీవో వెంకన్న మృతిపై రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి.. విచారణకు ఆదేశం

**హైదరాబాద్, జూన్ 22 (సింగిడి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విధి నిర్వహణలో ఉండగా బొగ్గు టిప్పర్ లారీ ఢీకొని జిల్లా రవాణా శాఖ అధికారి ఎం. వెంకన్న ఘోర మరణం చెందిన ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డీటీఓ వెంకన్న మృతిపై సమగ్ర విచారణ జరపాలని రవాణాశాఖ జాయింట్ కమిషనర్‌ను సీఎం ఆదేశించారు. ఈ ఘటనపై వీలైనంత త్వరగా పూర్తి స్థాయి నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రెస్ నోట్ విడుదల చేసింది. వెంకన్న మృతి పట్ల సంతాపం ప్రకటించిన సీఎం.. ఆయన కుటుంబానికి ప్రభుత్వం తరఫున భరోసా ఇచ్చారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన డీటీఓ వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా ఆ కుటుంబానికి అందాల్సిన అన్ని ప్రయోజనాలు త్వరగా అందేలా చూస్తామన్నారు. ప్రమాదం వివరాల్లోకి వెళితే... ఈ ఉదయం గణపురం మండలం చెల్పూరు శివారులో వాహనాలను తనిఖీలు చేస్తుండగా బొగ్గు లోడ్‌తో వెళుతున్న టిప్పర్ లారీ వెంకన్నపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు.

# నేను కేసీఆర్ అంత మంచోణ్ని కాదు

**మొదటి పేజీ తరువాయి**

విడిచిపెట్టను" అని అన్నారు. కార్యకర్తలను వేధించిన వారు ఎక్కడున్నా వదలబోమని కేటీఆర్ హెచ్చరించారు. "రిటైరైనా, పారిపోయినా, సప్తసముద్రాల అవతల దాక్కున్నా.. మా కార్యకర్తలను సతాయించిన ఒక్కొక్కడినీ వెతికి తెచ్చి మీ ముందట నిలబెట్టే బాధ్యత నాది. వదిలిపెట్టే సమస్యే లేదు. ఇది ఊరికే చెప్పడం లేదు, గుర్తు పెట్టుకోండి" అని ఆయన వ్యాఖ్యానించారు.

# లఖ్‌నవూలో ఘోర అగ్నిప్రమాదం

**మొదటి పేజీ తరువాయి**

అంతస్తులో ఉన్న కోచింగ్ సెంటర్, గేమింగ్ జోన్, సాఫ్ట్‌వేర్ ఆఫీసులను చుట్టుముట్టాయి. మంటల్లో చిక్కుకుని కోచింగ్ సెంటర్‌లోని పలువురు సజీవదహనం అయ్యారు. తీవ్ర భయాందోళనకు గురైన విద్యార్థులు ప్రాణభయంతో పరుగులు తీశారు. కొందరు ప్రాణాలను రక్షించుకునేందుకు భవనం పైనుంచి కిందకు దూకే ప్రయత్నం చేశారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు 14 మంది ప్రాణాలు కోల్పోగా పలువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఏకంగా 14 ఫైర్ ఇంజిన్లు, ఒక హైడ్రాలిక్ ప్లాట్‌ఫారమ్ వాహనంతో మంటలను ఆర్పివేశారు. భవనం లోపల దట్టమైన పొగ కమ్ముకోవడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగింది. ఈ క్రమంలో పక్కనే ఉన్న మరో భవనం గోడను పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. ఉత్తర్‌ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి




బ్రిజేశ్ పాఠక్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కొందరు విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చామని చెప్పారు. రెస్క్యూ సిబ్బంది ప్రతి గదిని, బాత్రూమ్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారని తెలిపారు. వాణిజ్య భవనంలో మొదట మూడో అంతస్తులో మంటలు అంటుకున్నాయి. అయితే చూస్తుండగానే అవి ఆఫీస్ మొత్తాన్ని చుట్టుముట్టాయని స్థానికులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో కార్యాలయంలో 20 నుంచి 30 మందికి పైగా ఉండొచ్చని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో అక్కడ ఒక్కసారిగా తొక్కిసలాట, గందరగోళం ఏర్పడింది. భవనంలో పనిచేస్తున్న వారు, ఇతరులు తమ ప్రాణాలను రక్షించుకోవడానికి అటూఇటూ పరుగులు తీశారు. బయటకు రావడానికి ఎలాంటి దారులు కనిపించకపోవడంతో, పక్కనే వేలాడుతున్న ఒక వైర్‌ను పట్టుకొని కిందకు దూకడం ప్రారంభించారు. ఈ క్రమంలో ఒక యువతి సహా ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి**

ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులు కుటుంబాలకు రూ.2 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను ప్రధాని కార్యాలయం ప్రకటించింది. క్షతగాత్రులకు 50వేల రూపాయలు ఇవ్వనున్నట్లు పేర్కొంది. భవనంలో ఎంతమంది చిక్కుకున్నారు? ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఏంటనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

### నాంపల్లి కోర్టు సమన్లు వర్చువల్‌గా

# విచారణకు హాజరైన అల్లు అర్జున్

**మొదటి పేజీ తరువాయి**

ఎదుట హాజరయ్యారు. 2024 డిసెంబర్ 4వ తేదీన హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో గల సంధ్య థియేటర్‌లో పుష్ప-2 సినిమా బెనిఫిట్ షో ప్రదర్శించారు. ఈ సందర్భంగా నటుడు అల్లు అర్జున్‌ను చూసేందుకు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. థియేటర్ వద్ద సరైన రక్షణ చర్యలు, ముందస్తు ఏర్పాట్లు లేకపోవడంతో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ దురదృష్టకర ఘటనలో రేవతి అనే మహిళ ఊపిరాడక ప్రాణాలు కోల్పోగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన చిక్కడపల్లి పోలీసులు లోతుగా దర్యాప్తు జరిపారు. ఏ-11గా అల్లుఅర్జున్ : థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యాన్ని వేలెత్తి చూపుతూ



సంధ్య థియేటర్ యాజమాన్య సభ్యులను ఏ-1 నుంచి ఏ-10 నిందితులుగా చేర్చారు. అలాగే శాంతి భద్రతల సమస్యకు కారణమయ్యారనే ఆరోపణలతో నటుడు అల్లు అర్జున్‌ను ఈ కేసులో ఏ-11 నిందితుడుగా పేర్కొంటూ పోలీసులు ఇప్పటికే 23 మందిపై ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో ట్రయల్ ప్రారంభించడానికి ముందే నిందితులందరినీ వ్యక్తిగతంగా పరిశీలించాల్సి ఉండటంతో, నాంపల్లి కోర్టు అల్లుఅర్జున్‌తో సహా 19 మంది నిందితులకు వ్యక్తిగతంగా హాజరుకావాలని సమన్లు జారీ చేసింది. జులై 6న తదుపరి విచారణ : అయితే ముందస్తు షూటింగ్ ఒప్పందాల కారణంగా తాను రాలేకపోతున్నానని, హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు కోర్టుకు విన్నవించారు. ఆయన మినహా మిగిలిన నిందితులంతా ఈరోజు న్యాయస్థానం ముందు హాజరయ్యారు. అనంతరం ఇంఛార్జ్ జడ్జి సమక్షంలో నిందితులంతా కమిటెడ్ బాండ్లపై సంతకాలు చేశారు. నిందితుల హాజరు ప్రక్రియ ముగియడంతో నాంపల్లి కోర్టు ఈ కేసు తదుపరి విచారణను జులై 6వ తేదీకి వాయిదా వేసింది.

# సింధుజలాలపై అవసరమైతే యుద్ధం

భారత్ చర్యలు తమ నీటి సరఫరాకు ముప కలిగిస్తున్నాయని, అవసరమైతే ఆ దేశంపై యుద్ధానికి వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని పాక రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తాజాగా హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం సింధు జలాల ఒప్పందం అమలును భారత్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఉగ్రవాదానికి పూర్తిగా, విశ్వసనీయంగా అడ్డుకట్ట వేయకపోతే ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదని భారత్ తేల్చి చెప్పింది. కాగా, పాకిస్థాన్‌కు వచ్చే నీటి ప్రవాహాన్ని తగ్గించే లేదా అడ్డుకునే ప్రయత్నాలు జరిగితే అది జాతీయ భద్రతా సమస్యగా మారుతుందని ఆసిఫ్ అన్నారు. పాక ఆర్థిక వ్యవస్థ, కోట్లాది మంది ప్రజల జీవనాధారం సింధు నదీ వ్యవస్థపై ఆధారపడి ఉందని ఆసిఫ్ అన్నారు. ఈ నేపథ్యంలో నీటి హక్కులను కాపాడుకునేందుకు అన్ని మార్గాలనూ ఉపయోగిస్తామని, అవసరమైతే యుద్ధం వరకు వెళ్లడానికి కూడా వెనుకాడబోమని ఆసిఫ్ హెచ్చరించారు. సింధు జలాల ఒప్పందం 1960లో కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం సింధు నదీ వ్యవస్థలోని ఆరు నదులను భారత్, పాకిస్థాన్‌కు సమానంగా కేటాయించారు. ఒప్పందం ప్రకారం రావి, బియాస్, స్లటెజ్ నదులపై భారత్‌కు హక్కులుంటాయి. సింధు, జీలం, చీనాబ్ నదులపై పాకిస్థాన్‌కు హక్కులుంటాయి. అలాగే పాకిస్థాన్‌కు కేటాయించిన మూడు నదులపై కూడా భారత్‌కు కొన్ని పరిమిత హక్కులు ఉన్నాయి. పాకకుకేటాయించిన నదులపై భారత్ జలవిద్యుత్ ప్రాజెక్టులు నిర్మించుకోవచ్చు. తాగునీరు, గృహ అవసరాలకు నీటిని వినియోగించుకోవచ్చు. అలాగే పరిమిత స్థాయిలో సాగునీటికి కూడా ఉపయోగించు కోవచ్చు. అయితే నదుల ప్రవాహాన్ని పూర్తిగా అడ్డుకునే హక్కు భారత్‌కు లేదు. ఇటీవలి ఉగ్రవాద ఘటనల తర్వాత భారత్ ఈ ఒప్పంద అమలును నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఉగ్రవాదానికి మద్దతు కొనసాగితే పాత విధానంలో ఒప్పందం కొనసాగదని భారత్ స్పష్టం చేసింది. ఇటీవలి కాలంలో చీనాబ్, జీలం నదులపై కొన్ని ప్రాజెక్టులు నిర్మిస్తోంది. ఈ నిర్మాణాలపై పాకిస్థాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.

### డబ్బులు లేక ఏ ఒక్కరూ

# చికిత్సకు దూరం కావద్దు

**25 ఏళ్ల క్రితం ఓ సదాశయంతో ఈ ఆస్పత్రిని ప్రారంభించాం**

**రజతోత్సవ వేడుకల్లో బసవతారకం ఛైర్మన్ బాలకృష్ణ**

**చంద్రబాబు, వెంకయ్య, ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల హాజరు**

**హైదరాబాద్,జూన్22 (సింగిడి)**

పేదలకు అండగా ఉండాలనే లక్ష్యంతో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభమైందని ఆసుపత్రి ఛైర్మన్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. రోజుకి 35 నుంచి 40 శస్త్రచికిత్సలు చేస్తున్నామని.. వేలాది మందికి ఇది ఓ ఆశాకిరణమని చెప్పారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి రజతోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రులు అనుప్రియ పటేల్, పెమ్మసాని చంద్రశేఖర్, తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ, ఏపీ మంత్రి సత్యకుమార్‌తో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఎన్టీఆర్ కుటుంబసభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడారు. నటుడిగా, ఎమ్మెల్యేగా కాదు.. ఓ కొడుకుగా మీ ముందు నిలుచున్నా. మా అమ్మ బసవతారకం క్యాన్సర్ బారిన పడినప్పుడు ఎంతో బాధపడ్డాం. డబ్బు ఉంది కాబట్టి గట్టిగా పోరాడగలిగాం. డబ్బు లేని వారు ఈ వ్యాధితో ఎలా పోరాడుతారని మా అమ్మ ప్రశ్నించారు. అప్పుడే ఈ ట్రస్ట్ ఏర్పాటు ఆలోచన వచ్చింది. 3.75 లక్షల మందికి ఓపీ సేవలు అందించాం. బాధతో ఆసుపత్రికి వచ్చే వారు నవ్వుతూ తిరిగి వెళ్లాలి అనేదే మా ఉద్దేశం. భారత్‌లోనే మొట్టమొదటి బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ కేంద్రం అప్పట్లో ప్రారంభించాం. ప్రభుత్వాలు మాకు ఎంతగానో సహకరించాయి. ఎన్నో సంస్థలు, ఎందరో దాతలు ఈ ప్రయాణంలో మాకు అండగా నిలిచారు. ఏ ఒక్క రోగి కూడా డబ్బు లేక క్యాన్సర్ చికిత్సకు దూరం కాకూడదు. 25 ఏళ్ల క్రితం చేసిన ప్రమాణాన్ని నిలబెట్టుకున్నాం.. భవిష్యత్తులోనూ కొనసాగిస్తాం. అమరావతిలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మిస్తాం. హైదరాబాద్‌లో సేవలు మరింత విస్తరిస్తాం అని బాలకృష్ణ అన్నారు. హైదరాబాద్ నోవాటెల్ హోటల్‌లో బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు- పురందేశ్వరి దంపతులు, కాంగ్రెస్ సీనియర్ నేత కేవీపీ, సినీనటి గౌతమి తదితరులు పాల్గొన్నారు. రజతోత్సవ వేడుకల సందర్భంగా ఆస్పత్రి ప్రస్థానం, వైద్య సేవలు, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై చర్చించారు. క్యాన్సర్ చికిత్స రంగంలో ఆస్పత్రి అందిస్తున్న సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని అతిథులు అభినందించారు.

# చిత్తూరు జిల్లాలో దారుణ ఘటన

### ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బలవన్మరణం

**చిత్తూరు,జూన్22 (సింగిడి)**

చిత్తూరు జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ ఘటన దిగుమసపల్లె పంచాయతీ బంగారెడ్డిల్లిలో జరిగింది. దామోదరం(30) అనే వ్యక్తి.. తన భార్య నిర్మల(25), కుమారుడు రాజేష్, కుమార్తె శ్రీవిద్యకు విషమిచ్చి, అనంతరం తానూ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్యకు బ్రెయిన్ స్ట్రోక రావడంతో కొన్ని రోజులుగా సీఎంసీ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. భార్య ఆరోగ్య పరిస్థితి బాగోలేకపోవడం, ఆర్థిక పరిస్థితులు అంతంతమాత్రంగానే ఉండటంతో దామోదరం ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న బీఎన్ఆర్ పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దామోదర్.. సూసైడ్ నోట్‌లో బ్యాంకు ఏటీఎం కార్డు, ఫోన్‌పే పిన్ నెంబర్ రాసిపెట్టాడు. అంత్యక్రియలకు తన ఖాతా నుంచే డబ్బులు వాడుకోవాలని లేఖలో పేర్కొన్నాడు.


# రాష్ట్రంలో కుట్రలు పన్నే పార్టీలు

**రాజకీయం రంగు పులుముతున్న నేతలు**

**ఫేక ప్రచారాలపై ఉద్యోగులు అప్రమత్తం కావాలి**

**ప్రజల సమస్యల పరిష్కారంలో మానవీయకోణం ముఖ్యం.. ఆర్టీజీఎస్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు హెచ్చరిక**

**అమరావతి,జూన్22 (సింగిడి):**



రాష్ట్రంలో కుట్రలు పన్నే పార్టీలు ఉన్నాయని.. ప్రతి అంశాన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. వివిధ ఘటనలకు కులమతాల రంగు పులుముతున్నారని.. వాటిని వివాదాస్పద అంశాలుగా మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీజీఎస్‌పై సమీక్షలో భాగంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. ప్రచారం చేస్తూ ఉద్యోగులు, అధికారులను బద్నాం చేస్తున్నారన్నారు. ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. ఇలాంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. మానవీయ కోణంలో పీజీఆర్ఎస్ అర్జీలను పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల కాలంలో మానసిక సమస్యల కారణంగా కూడా కొంతమంది నేరాలకు పాల్పడుతున్నారని చంద్రబాబు అన్నారు. డ్రగ్స్, గంజాయిలకు అలవాటు పడి తపరొదారి పడుతున్నారని వ్యాఖ్యానించారు. 2019లో జరిగిన కొన్ని నేరాలను ఇపరొడు ట్రేస్ చేసి పట్టుకుంటున్నారని, శిక్షలు కూడా పడుతున్నాయని చెప్పారు. ఇలాంటివి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరముందన్నారు. తపరొచేసిన వాడు ఎపరొడూ తప్పించుకోలేడని హెచ్చరించారు. డిసెంబర్ నెలలో క్వాంటం కంప్యూటర్ లాంచ్ చేసేలోపు క్వాంటం పార్కు, సెమీ కండక్టర్ల పార్కు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య పరిష్కారం కోసం అధికారులు, ఉద్యోగుల వద్దకు వచ్చే పౌరులతో సౌమ్యంగా వ్యవహరించాలన్నారు.పీజీఆర్ఎస్ అర్జీలను మానవీయ కోణంలో పరిష్కరించాలని అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. అర్జీదారుల స్థానంలో ఉండి ఫిర్యాదులను పరిష్కరించే దిశగా దృష్టి సారించాలని ఆదేశించారు. ఉద్యోగులు, అధికారులు సాఫ్ట్ స్కిల్స్ అలవరచుకోవాలన్నారు. వినూత్న ఆలోచనలతో పని చేసే విధంగా ప్రోత్సహిస్తామన్నారు. పనితీరు ఆధారంగానే బాధ్యతలు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలతో వ్యవహరించే సమయంలో సౌమ్యంగా, మర్యాదపూర్వకంగా ఉండాలని సూచించారు. దీనివల్ల పాలనపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ఉద్యోగులు తమ సామర్థ్యాలను ఎప్పటికపరొడు పెంచుకోవాలని చెప్పారు. తపరొడు ప్రచారాలను, విద్వేషాలు పెంచే ఘటనలను అదుపు చేసేలా ఉద్యోగులు, అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. ఇటీవల కాలంలో మానసిక సమస్యల కారణంగా కూడా కొంతమంది నేరాలకు పాల్పడుతున్నారని సీఎం పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయిలకు అలవాటు పడి తపరొదారి పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

### మహారాష్ట్రలో కీలక

# రాజకీయ పరిణామం

**ముంబయి,జూన్22 (సింగిడి)**

మహారాష్ట్రలో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. శివసేన (యూబీటీ)కు చెందిన ఆరుగురు ఎంపీలు శిందే నేతృత్వంలోని శివసేనలో చేరారు. దీంతో గడిచిన కొన్ని రోజులుగా శివసేన (యూబీటీ)లో చీలికపై జరుగుతున్న ప్రచారానికి తెరపడింది. 'ఆరు పులులు (ఎంపీలనుద్దేశించి) ఇప్పుడు అసలైన శివసేన ఫ్యామిలీలోకి వచ్చాయి. వారికి స్వాగతం. ఆపరేషన్ టైగర్ విజయవంతమైంది' అని మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏకనాథ్ శిందే ప్రకటించారు. శిందే క్యాంప్‌లో చేరిన ఎంపీల్లో ఓం రాజే నింబాల్కర్, సంజరు దిన పాటిల్, సంజరు జాదవ్, సంజరు దేశ్‌ముఖ్, నగేష్ పాటిల్ అష్టికర్, బౌసాహెబ్ వక్చౌరే ఉన్నారు. మొత్తం 9 మంది ఎంపీల్లో ఆరుగురు శిందే క్యాంప్‌లో చేరడంతో పార్టీ ఫిరాయింపుల చట్టం వర్తించకుండా జాగ్రత్త పడినట్లు తెలుస్తోంది. నాలుగేళ్ల క్రితం 2022 జూన్ 22న 40 మంది ఎమ్మెల్యేలు తమతో వచ్చారన్న శిందే.. ఇప్పుడు ఏకంగా 'సిక్స' కొట్టామని పేర్కొన్నారు. శివసేన రెండో విడత విస్తరణ ప్రణాళికగా ఈ చేరికను అభివర్ణించారు. మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే ఇటీవల దిల్లీలో పార్లమెంటరీ పార్టీ సమావేశం ఏర్పాటు చేయగా.. కేవలం ముగ్గురు ఎంపీలు మాత్రమే హాజరయ్యారు. దీంతో శివసేనలో మరోసారి చీలిక ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలోనే కొన్ని రోజులుగా అధికార, విపక్ష కూటముల మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న వేళ తాజాగా ఆరుగురు ఎంపీలు శిందే క్యాంప్‌లో ప్రత్యక్షమయ్యారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అందడం లేదన్న కారణంతోనే తాము పార్టీ మారుతున్నట్లు రెబల్ ఎంపీలు చెప్పుకొచ్చారు.

### మాస్కోపై విరుచుకుపడ్డ

# ఉక్రెయిన్

**మాస్కో,జూన్22(సింగిడి):**

రష్యాపై ఉక్రెయిన్ భీకర దాడులు కొనసాగిస్తోంది. మాస్కో, దాని పరిసరాల ప్రాంతాలే లక్ష్యంగా ఆదివారం వందల డ్రోన్లతో విరుచుకుపడింది. వాటిలో దాదాపు 60 డ్రోన్లను కూల్చేసినట్లు రష్యా ఎయిర్ డిఫెన్స్ అధికారులు వెల్లడించారు. దాడుల నేపథ్యంలో నగరంలోని నాలుగు విమానాశ్రయాలు మూతపడ్డాయి. క్రిమియాపై కూడా ఉక్రెయిన్ దాడులకు పాల్పడుతుండడంతో అదనపు భద్రతా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా క్రిమియాలో సోమవారం జరగాల్సిన అన్ని బహిరంగ కార్యక్రమాలను అధికారులు రద్దు చేశారు. సాధ్యమైనంత వరకు విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు.. ఇంధన సదుపాయాలు, చమురు శుద్ధి కేంద్రాలపై కీవ్ దాడులు చేయడంతో క్రిమియా ప్రాంతంలో ఇంధన సరఫరాకు తీవ్ర అంతరాయం నెలకొంది. దీంతో నగరవ్యాప్తంగా ఉన్న పెట్రోల్ స్టేషన్లలో ప్రజలకు, ప్రభుత్వేతర సంస్థలకు ఇంధన విక్రయాలను నిలిపివేశారు. విరామం ఇవ్వకుండా ఉక్రెయిన్ ప్రతిరోజూ వందల డ్రోన్‌లతో విరుచుకుపడుతుండడంతో మాస్కో ఉక్కిరిబిక్కిరవుతోంది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌లోని దక్షిణ ఒడెసా ప్రాంతంపై రష్యా చేసిన ప్రతిదాడుల్లో ఒకరు మరణించగా.. ముగ్గురు గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ దాడుల్లో పలు వాహనాలు ధ్వంసమవ్వగా.. ఇంధన నిల్వ ట్యాంకులలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి.

# ఖతార్ గ్యాస్ క్షేత్రంలో భారీ పేలుడు

**దోహ, జూన్22(సింగిడి):**

దీంతో గ్యాస్ ప్లాంట్ దెబ్బతిని భారీగా ఉత్పత్తి సామర్థ్యం పడిపోయింది. కొన్నాళ్ల క్రితమే ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో గ్యాస్ ఉత్పత్తి తిరిగి ప్రారంభించేందుకు ఖతార్ చర్యలు చేపట్టింది. ఖతార్ రాజధాని దోహాకు ఈశాన్యంగా 80 కిలోమీటర్ల దూరంలో పర్షియన్ గల్ఫ్ తీరంలో రస్ లఫాన్ నగరం ఉంది. భౌగోళికంగా వ్యూహాత్మక ప్రదేశంలో ఉండటంతో ఇది ఆసియా, ఐరోపా ఎగుమతులకు అత్యంత అనువైన ప్రదేశం. ఇక్కడి నుంచి గ్యాస్ దాదాపు 30 దేశాలకు పైగా ఎగుమతి అవుతోంది. వీటిల్లో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన జపాన్, దక్షిణ కొరియా, భారత్, ఐరోపా సమాఖ్య, చైనా వంటి దేశాలు ఉన్నాయి.

# వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సమస్యలు రావద్దు.. ఎంపీడీవో కృష్ణయ్య



**కల్వకుర్తి, (సింగిడి) :** వేసవికాలంలో ప్రజలకు తాగండి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఎంపీడీవో కృష్ణయ్య ఆదేశించారు. తాగునీటి ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా బుధవారం ఊరుకొండ మండల పరిధిలోని తిమ్మనపల్లి, రేవల్లి,, రాచాలపల్లి గ్రామాలను సందర్శించి ఆయా గ్రామాల సర్పంచులు, వార్డ్ మెంబర్లు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి లభ్యత తగ్గడం నీటిమట్టలు పడిపోవడం వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకోవాలని సూచిం చారు. గ్రామాలలో తాగునీరు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో ఉన్న బోర్ల స్థితిని సమీక్షించాలని, తాగునీటి మూలాలను పరిశుభ్రంగా ఉంచి తాగునీటి వనరులను సద్వినియోగం చేసుకొని ప్రజలకు రక్షిత మంచినీటిని అందించాలన్నారు. గ్రామాల్లో రిపేరు చేయాల్సిన బోర్ మోటార్లు ఏమైనా ఉంటే వాటిని రిపేరు చేయించి, పైపు లైన్ లీకేజిలు బాగుచేయించుటకు, హ్యాండ్ పంపులు రిపేరు చేయించుటకు, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా తాగు నీరు సరఫరా చేయుటకు,లీజ్ బోర్లు మాట్లాడుకొని సిద్ధంగా ఉంచాలని సూచిం చారు. అలాగే అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు క్రమం తప్పకుండా చేపట్టి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రాచాలపల్లి నర్సరీని సందర్శించి, నాణ్యమైన విత్తనాలు తెప్పించి మొక్కలను పెంచాలని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ సందర్భనలో సంబంధిత గ్రామాల సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి ప్రజాపాలన సంక్షేమం

## అందిస్తున్నాం: కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మొయినాబాద్‌లో కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం



**మహేశ్వరం, సింగిడి:** పురపాలిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థుల తరపున మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌ఛార్జి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి (ఖు=) విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనను అమలు చేస్తూ, ప్రతీ ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నదని స్పష్టం చేశారు. మాటలకే పరిమితం కాకుండా, అమలులో కనిపించే విధంగా సంక్షేమాన్ని ప్రజల గుమ్మాల వద్దకు తీసుకొచ్చిందన్నారు. మున్సిపాలిటీలు, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. నిజమైన ప్రజాస్వా మ్య విలువలతో నడిచే ఇందిరమ్మ రాజ్యానికి ప్రజలంతా మద్దతు ఇవ్వాలని కేఎల్ఆర్ పిలుపునిచ్చారు. అదే సమయంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ ప్రాజెక్టులకు తీవ్ర వివక్ష చూపినా, ఆ పార్టీకి చెందిన ఎంపీలు నోరు మెదపకపోవడం రాష్ట్ర ప్రజలకు అన్యాయమని మండిపడ్డారు. రాష్ట్ర హక్కుల విషయంలో మౌనం వహించడం తగదన్నారు. ఇక బీఆర్ఎస్‌పై కూడా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి విమర్శలు చేశారు. బీఆర్ఎస్‌కు ఓటు వేసినా అది బూడిదలో పోసిన పన్నీరులా వృథా అవుతుందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే శక్తి, చిత్తశుద్ధి కాంగ్రెస్‌కే ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా, చెవ్వేళ్ల నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు కార్యకర్తలు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి జాతీయ నూతన అధ్యక్షుని

## కలిసిన రాఘవేందర్ గౌడ్



**కల్వకుర్తి, (సింగిడి) :** తెలంగాణలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సభ సందర్భంగా బుధవారం మహబుబ్ నగర్ జిల్లా ఎంబీసీ కళాశాలలో ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు యువ నాయకుడు నితిన్ నబిన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కల్వకుర్తి 10 వ వార్డ్ బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి నీరుకంటి రాఘవేందర్ గౌడ్. అనంతరం ఆయన స్పందించి రాఘవేంద్రర్ గౌడ్ విజయం సాధించి రావాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర గౌడు కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేయాలని కోరారు.

## మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ

**కల్వకుర్తి, (సింగిడి) :** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో రూ : 10 లక్షల నిధులతో మంజూరైన నూతన మహిళా సమాఖ్య భవనం నిర్మాణానికి బుధవారం జిల్లా రాజ,ూ అట్రాసిటీ డవిజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు ఆధ్వర్యంలో సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవిగౌడ్ లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, విద్యా, మహిళా సంక్షేమం, పేదల గృహ అవసరాల పై ప్రభుత్వ ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట్ రాములు,ూజు షబ్బీర్, ఉప సర్పంచ్ ఎముక రవి,వార్డు సభ్యులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య నిర్లక్ష్యానికి తావులేదు..!

సూచికల మెరుగుదలపై దృష్టి సారించాలి

జిల్లా ఆరోగ్య వ్యవస్థపై

## డీఎంహెచ్ఓ సమీక్ష





**కొత్తగూడెం, (సింగిడి):** జిల్లాలో ప్రజారోగ్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ తుకా రాం రాథోడ్ కొత్తగూడెం, భద్రాచలం డివిజన్లకు చెం దిన పర్యవేక్ష కులతో డివిజనల్ సమీక్షా సమావేశాలు నిర్వహిం చారు. ఈసమావేశంలో జిల్లాలో అమలవు తున్న ఆరోగ్య కార్యక్రమాల పనితీరు, ఆరోగ్య సూచి కల ఆధారంగా సౌకర్యాల స్థితిగతులను సమగ్రంగా పరిశీలించారు. తక్కువ పనితీరు చూపుతున్న ఆరోగ్య సౌకర్యాలు తమవి ధుల్లో మార్పు తీసుకురావాలని, ఆరోగ్య సూచికల మెరు గుదలపై నిర్లక్ష్యం వహిస్తే నిబంధనల ప్రకారంచర్యలు తప్పవని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని గుర్తు చేశారు. సమావేశంలో సాధారణ ఆరోగ్య సంరక్షణ పద్ధతులపై విస్తృతంగా చర్చించారు. ఒత్తిడి నియంత్రణ ప్రాము ఖ్యతను వివరించిన డీఎంహెచ్ఓ, ఒత్తిడిని అదుపులో ఉంచడం ద్వారా రక్తపోటును నియంత్రించవచ్చని చెప్పారు. ప్రజల్లో ఆరోగ్య అవగా హన పెంపొందిం చేందుకు "థెన్షే" భావనను వివరిం చారు. ఇందులో టి అంటే దంతాలు, నాలుక, హెచ్ అంటే తల, జుట్టు, గుండె, చేతులు, ఈ అంటే చెవులు, కళ్ళు, ఎన్ అంటే ముక్కు, గోర్లు, ఎస్ అంటే చర్మం, వెన్నెముక, కడుపు, నిద్రతోపాటు సరిగ్గా తినే అలవా ట్లపై శ్రద్ధ వహిం చాలని సూచించారు. అసంక్రమిత వ్యాధుల విభాగం బాధ్యుడు డాక్టర్ మధువరన్ సికిల్ సెల్ పరీక్షల ప్రస్తుత స్థితిని సమీక్షించి, పరీక్షల పరిధిని మరింత విస్తరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. మలేరియా విభాగం బాధ్యురాలు డాక్టర్ స్పందన మలేరియా ప్రభావిత, అంటువ్యాధి ప్రాంతాలపై వివరాలు వెల్ల డిస్తూ, సర్వేలు నిర్వహించడం, పిచికారీ కార్యాచరణ ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేయా లని సూచిం చారు. క్షయ వ్యాధి విభాగం బాధ్యుడు డాక్టర్ బి.పుల్లా రెడ్డి క్షయ వ్యాధి పరీక్షలను పెంచాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించాల్సిన కుష్టు వ్యాధి అవగాహన కార్య క్రమాలను తప్పనిసరిగా చేపట్టాలని ఆదేశిం చారు. కుష్టు వ్యాధి కేసులు లేని సౌకర్యాల్లో ముందస్తు గుర్తిం పునకు రోజువారీ పరీక్షలు నిర్వహిం చాలని స్పష్టం చేశారు. రోగాల సమాచారం నమోదు వ్యవస్థను క్రమం తప్పకుండా నవీకరించాలని ఆదేశిం చారు. కొత్తగూ డెం డివిజన్‌లో పాము కాటు, జంతు కాటు కేసులు తక్కువగా నమోదవుతుం డటం పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పర్యవేక్షకులు బాధ్యతగా వ్యవహరించి నిజమైన వివరాలు నమోదు చేయాలని డీఎంహెచ్ఓ సూచిం చారు. అలాగే వసతి గృహాలను క్రమంతప్పకుండా సందర్శించి నివేదికలు సమర్పిం చాలని సూపర్‌వైజ ర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో నెలవారీ పురోగతి నివేదికలను కూడా సేకరించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్‌తోపాటు క్షయ వ్యాధి విభాగం బాధ్యుడు డాక్టర్ బి. పుల్లా రెడ్డి, అసంక్రమిత వ్యాధుల విభాగం బాధ్యుడు డాక్టర్ మధువరన్, మలేరియా విభాగం బాధ్యురాలు డాక్టర్ స్పందన, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి. ప్రసాద్ పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన గ్రూప్1 ట్రైనీ ఆఫీసర్ల బృందం





**కల్వకుర్తి, (సింగిడి) :** కల్వకుర్తి పట్టణ సమీపంలోని గిరిజన గురుకుల పాఠశాలను ఫిబ్రవరి 2 నుండి మూడు రోజుల పాటు గ్రూప్ 1 ట్రైనీ ఆఫీసర్లు సందర్శించారు. మొదటి రోజు ఉదయం 7.00 లకు ప్రిన్సిపాల్ పి. స్వరూప వారికి స్వాగతం పలికారు. తదుపరి పాఠశాల ప్రాంగణంలో లోతుగా నిమగ్నమై, అన్ని తరగతి గదులను సందర్శించి, ఉపాధ్యాయులు, విద్యార్థులతో సంభాషించి, అంతర్దృష్టితో కూడిన సెషన్‌లను నిర్వహించారు, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి, ఉన్నత స్థాయి కెరీర్‌ల కోసం విద్యార్థులను ప్రేరేపించారు. సాయంత్రం ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం వారిని ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులలో స్ఫూర్తి పెంపొందించడానికి అధికారులు అన్ని తరగతులకు బహుమతులు పంపిణీ చేశారు. గ్రూప్ 1 ట్రైనీ ఆఫీసర్ల 2 రాత్రులు ఇక్కడే బస చేసి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులను, పాఠశాల, కళాశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. స్వరూప, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ టి. ప్రీతి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ పి. విజయ, పి. డి. నిర్మల, పిఈటీ పి. అనిత, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

బొడిగే శోభక్క గాలన్న మనువరాలిని

## ఆశీర్వదించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**చేవెళ్ల, (సింగిడి):** చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభక్క గాలన్న కూతురు డాక్టర్ బొడిగే దివ్య డాక్టర్ రవిందర్, లు పండంటి కూతురికి జన్మనివ్వ డంతో, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అస్మికంగా ఆసుపత్రికి వెళ్లి స్వయంగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా డాక్టర్ దివ్య డాక్టర్ రవీందర్ ల, నవజాత శిశువును చూసి శుభాకాంక్షలు తెలిపారు. తల్లి, బిడ్డ ఆరోగ్య పరిస్థితుల గురించి అక్కడున్న వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడిన మంత్రి బండి సంజయ్ కుమార్, చిన్నారి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. బండి సంజయ్ ఆకస్మికంగా ఆసుపత్రికి వచ్చి ఆశీర్వదించడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.



## కొనగట్టు శివాలయంలో బ్రహ్మోత్సవాలు

**చేవెళ్ల (సింగిడి):** చేవెళ్ళ మున్సిపల్ కేంద్రంలోని కొనగట్టు శివాలయంలో బుధవారం బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగాయి. శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దంపతులు హోమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూజలు నిర్వహించారు. అంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. బుధవారం రాత్రి ఆలయంలో భజన భక్తుల చే భజన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

### సేవకుడిగా పని చేస్తా

## ఆశీర్వదించండి

17వవార్డు కౌన్సిలర్ అభ్యర్థి మూడవత్ కృష్ణ నాయక్




**చేవెళ్ల, (సింగిడి):** ప్రజలకు సేవకుడిగా పనిచేయడా నికి ఆదరించి ఆశీర్వదించాలని 17వ కౌన్సిలర్ అభ్యర్థి మూడవత్ కృష్ణ నాయక్ అభ్యర్థించారు.. బుధ వారం చేవెళ్ల మున్సిపల్ 17 వ కౌన్సిలర్ అభ్యర్థి మూడవ కృష్ణ నాయక్ ప్రచారాన్ని ముమ్మరం చేశారు.. నాయ కుడిగా కాదు ప్రజలకు, సేవకుడిగా పనిచేయడా నికి చేవెళ్ళ మున్సిపల్ 17వ వార్డు అభ్యర్థిగా మూడవత్ కృష్ణ నాయక్ ను ప్రజలకు సేవ చేయడానికి మీ ముందుకు వస్తున్నానని, గడపగడపకు తిరుగుతూ ప్రజలకు విన్నపించుకున్నారు.. కౌన్సిలర్గా గెలిపిస్తే వార్డులో ప్రధానమైన సమస్యలు, సీసీ రోడ్డులు అండర్ డ్రైనేజ్, తాగునీరు, స్ట్రీట్ లైట్లు, వంటి పరిష్క రించి, మౌలిక సదుపాయం కల్పిస్తానని, నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తానని అభ్యర్థించారు.. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### నేడు తహసీల్దార్ కార్యాలయంలో

## ఇసుక బహిరంగ వేలంపాట

తహసీల్దార్ రామ్ నరేష్ యాదవ్



**దమ్మపేట,సింగిడి:** ఇటీవల అక్రమంగా ఇసుక తరలిస్తున్న 4 లారీలను స్థానిక పోలీసులు సీజ్ చేసి జరిమానా చెల్లించన వాహనాలను విడుదల చేసి అనంతరం ఇసుకను తహసీల్దార్ కార్యాలయంలో డంపింగ్ చేశారు. ఈ క్రమంలో నేడు ఉదయం 11 గంటలకు తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎమ్మార్వో రామ్ నరేష్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. వేలం దక్కించుకున్న వారు సగం నగదు వెంటనే చెల్లించి మిగిలిన మొత్తాన్ని మూడు రోజుల్లో చెల్లించాలని తెలిపారు. అనంతరం ఇసుక తీసుకెళ్లాలని సూచించారు. వేలంలో సరైన ధర రాకపోయిన ఎడల వేలం రద్దు చేయడం జరుగుతుందని, అంతేకాకుండా వేలం పాడినవారు మిగిలిన నగదును మూడు రోజుల్లో చెల్లించకపోతే ముందుగా చెల్లించిన నగదు ఇవ్వబడదని అన్నారు. అంతేకాకుండా వేలం దక్కించుకున్న వారు సొంత ఖర్చులతో ఇసుకను తరలించుకోవాల్సిటుందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## యూరియాను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### చిలుకూరులో సిపిఐ నాయకుల రాస్తారోకో



**కోదాడ, (సింగిడి):** రైతులకు యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఐ నాయకులు ఆరోపిస్తూ బుధవారం మండల కేంద్రంలోని కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిపై రైతులతో రాస్తారోకో నిర్వహించారు. వారు మాట్లాడుతూ రైతులు యూరియాను తీసుకోవడం కోసం ప్రభుత్వాలు ఒక కొత్తగా యాప్ ను తీసుకువచ్చి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ యాప్ ద్వారా ఆన్ లైన్ లో యూరియాను రైతులు బుక్ చేసుకోవడం చాలా సమస్యగా మారిందని అన్నారు. జిల్లా యూనిట్ కాకుండా ఆయా మండలాలకు సంబంధించిన రైతులకు వారి మండలానికి సంబంధించిన సొసైటీల ద్వారానే రైతులకు యూరియా అందించే విధంగా యాప్ ను తయారు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి షేక్ సాహెబ్ అలీ, గ్రామ కార్యదర్శి చిలువేరు ఆంజనేయులు, జిల్లా నాయకులు పిల్లుట్ల కనకయ్య,మండవ అచ్చయ్య, కస్తూరి సైదులు, దొంతగాని వీరస్వామి, మాదారపు వెంకటేశ్వర్లు, దొడ్డ నాగేశ్వర రావు, పిల్లుట్ల కృష్ణయ్య మాదాసు చిన్న ముత్యాలు టైలర్ సైదులు బాలెబోయిన రవి సిద్దల రాములు, కొండ శేషయ్య, బొడ్డు కాశయ్య, కాసాని అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలుస్తాం

### బిజెపి రాష్ట్ర నాయకులు బాలకృష్ణ మోహన్



**మిర్యాలగూడ, సింగిడి:** రాష్ట్రసిఎం రేవంత్ రెడ్డి వస్తున్నారని బిజెపి నాయకుల అరెస్టు కట్టడి అరెస్టులు ఏమిటని బిజెపి రాష్ట్ర నాయకులు మిర్యాలగూడ మునిసిపల్ ఎన్నికల ఇంచార్జి కె. బాలకృష్ణమోహన్ ప్రశ్నించారు. బుధవారం స్థానిక బిజెపి కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ డిఎస్పీ ఎలా అరెస్టులు చేయించారని అన్నారు. ప్రభుత్వ ధనంతో ఎన్నికల ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మిర్యాలగూడ పట్టణ సమీపంలోని గ్రామంలో బహిరంగ సభ ఎన్నికల ప్రచారమేనన్నారు. మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని తిప్పి కొట్టాలన్నారు. మిర్యాలగూడ మునిసిపల్ లో బిజెపి విజయం సాధిస్తుందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ లు మిర్యాలగూడ మున్సిపాలిటీని మురికిపాలిటీగా చేశారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాతినేని శ్రీనివాస్ ఆరోపించారు. వసూలు చేసిన పన్నులు, కేంద్రం నిధులతో ఏం చేశారని ప్రశ్నించారు. ఒక్క మురికి కాల్వ, సీసీ రోడ్డు సక్రమంగా లేవని విమర్శించారు. సీఎం కు ఇచ్చిన రెండు కోట్ల చెక్కుతో ఎంతమంది రైతు లకు యూరియ పంపిణి చేశారని ప్రశ్నించారు. కుటుంబ పాలనకు తెర లేపారని, దోచుకోవడం దాచుకోవడం తప్ప ఏమి చేయలేదని ఆరోపించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో 29 వార్డుల్లో బిజెపి, 2వార్డుల్లో బలపర్చిన అభ్యర్థులున్నారని, మిగిలిన వార్డుల్లో స్వతంత్రులకు బిజెపి బలపరుస్తున్నదన్నారు. మిర్యాలగూడ అభివృద్ధిలో ఎమ్మెల్యే పాత్ర జీరో అని బిజెపి సీనియర్ నాయకులు బంటు సైదులు ఆరోపించారు. మునిసిపల్ ఎన్నికల్లో గెలుస్తామన్నారు. సమావేశంలో మునిసిపల్ ఎన్నికల ఇంచార్జి సజ్జల నాగిరెడ్డి, ఎడ్ల రమేష్, కంచుకోమ్ముల వేణు, బాషాలున్నారు.

### భారతీయ జనతా పార్టీ

## అభ్యర్థులను గెలిపించండి..

ప్రచారంలో పాల్గొన్న ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి.



**చేవెళ్ల (సింగిడి):** మున్సిపల్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ 5,6,7, వాడులలో ప్రచారంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం స్థానిక నాయకులతో కలిసి గడపగడపకు ప్రచారంలో పాల్గొన్నారు.. గ్రామంలోని వాడవాడలా గల్లి గల్లి తిరుగుతూ ప్రజలతో మమేకమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని, అన్నారు. గ్రామాల పట్టణాల అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని, గ్రామీణ పట్టణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, మున్సిపల్ పట్టణాలు అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థులు పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## వృద్ధురాలు మృతి

**మహాదేవపూర్ (సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్‌మండలం కుదురుపల్లి గ్రామానికి చెందిన సల్లం మధునమ్మ అనే వృద్ధురాలు 108వాహనంలో ఆక్సిజన్ అందక మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఆమె కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మధురమ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆక్సిజన్ పై ఇంటిలో ఉందని ఆమె పరిస్థితి బాగోలేదని 108 వాహనానికి కాల్ చేయగా గ్రామానికి వచ్చిన 108 వాహనంలో పవర్ సప్లై లేకఆక్సీజన్ అందలేదని అంతేకాకుండా తమ ఇంటిలో ఉన్న ఆక్సిజన్ 108 లో పెట్టినపవర్ సప్లై అందలేదని దీంతో మహాదేవపూర్ నర్సరీ క్రాస్ వద్దకు రాగానే మృతిచెందిందని ఆరోపించారు. 108 వాహనంలో ఉన్న డ్యూటీ డాక్టర్ అశ్రద్ధ వల్లనే ఈసంఘటన చోటుచేసుకుందని వారు తెలిపారు. వెంటనే 108 వాహనంలో పనిచేస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## దాతల సహకారంతో కొనసాగుతున్న అన్నదానం



**కోదాడ, (సింగిడి):** అనంతగిరి అయ్యప్ప సన్నిధిలో ప్రతి బుధవారం స్వామివారి పూజ కార్యక్రమం అనంతరం అన్నదాన నిర్వహిస్తున్నారు. స్వామి కోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం అంతేకా కుండా పేదలకు ఈ అన్నదాన కార్యక్రమం ఉపయోగపడు తుంది. వెంకటాపురం గ్రామానికి చెందిన పొనుగోటి కనకయ్య మనవడు ఉమేష్ కార్తికేయ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని భక్తులు అన్నదానానికి ఆర్థిక సహాయం అందించారని ట్రస్ట్ ఛైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్నదానం నిర్వహించా లని సంకల్పించట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అ.భా.అ.దీ. ప్ర, సమితి జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ, జగిని ప్రసాద్, కొండపల్లి కిషన్ రావు, వంగవీటి నాగరాజు, ఓరుగంటి రమేష్, కక్కిరేణి రామారావు, కక్కిరేణి ప్రభాకర్, ఆశీర్వాదం, దండు రమేష్, గరిడేపల్లి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగుతూ వీటిని తింటున్నారా..?

ఆల్కహాల్ తాగడం (మద్యపానం) ఆరోగ్యానికి హానికరం.. ఈ విషయం మందుబాబులందరికీ తెలుసు.. మద్యపానం శరీరానికి ప్రమాదకరం.. దీంతో పలు సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు తరచూ హెచ్చరిస్తుంటారు. అయినా.. చాలా మంది వినరు.. మద్యం తాగుతూ ఎంజాయ్ చేస్తుంటారు. అంతేకాకుండా.. మద్యంతోపాటు.. నాన్ వెజ్, నూనె పదార్థాలు -- ఫ్రైలు, కారంగా ఉండే పదార్థాలను తింటుంటారు.. అయితే.. మద్యంతోపాటు.. కొన్ని ఆహారాలు తీసుకోవడం మరింత హానికరమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిలో, చాక్లెట్ తీసుకోవడం మరింత భయంకరమైన పరిణామాలకు దారితీస్తుందని పేర్కొంటున్నారు.



చాలామంది మందుబాబులు మద్యంతో ఏదైనా తినడానికి ఇష్టపడతారు.. కానీ మద్యంతో ఏమి తినాలో, ఏమి తినకూడదో తెలుసుకోవడం ముఖ్యం. మీ డ్రింకింగ్ దినచర్యలో .. మీకు నచ్చిన కొన్ని విషయాలు, పదార్థాలు ఉండవచ్చు.. కానీ వాటిని మద్యంతో తినడం ఆరోగ్యానికి హానికరం. మద్యంతో తినకూడని ఆహారాలు ఏమిటో చూద్దాం..

**మద్యంతోపాటు.. వీటిని తినకండి..**

**చాక్లెట్, స్వీట్లు:** సాధారణంగా చాక్లెట్, స్వీట్లను ఆల్కహాల్ తో కలిపి తినరు. కొంతమంది తమ మత్తును పెంచడానికి చాక్లెట్ తింటారు. అయితే, అలాంటి పొరపాటు ఆరోగ్యానికి హానికరం. చాక్లెట్‌లో కెఫిన్, చక్కెర ఉంటాయి. ఇవి జీర్ణశయాంతర సమస్యలను కలిగిస్తాయి. దీని కారణంగా, మత్తు త్వరగా పెరుగుతుంది.

**వేరుశనగ – బీన్స్:** వేరుశనగ -- బీన్స్ వంటి వాటిని ఆల్కహాల్ తో తీసుకోవడం మంచిది కాదు. కొంతమంది బీన్స్, చిక్‌పీస్, బీన్స్‌లను ఆల్కహాల్ తో తీసుకుంటారు. ఈ ఆహారాలను ఆల్కహాల్ తో తీసుకోవడం వల్ల ఉబ్బరం వస్తుంది. ముఖ్యంగా రెడ్ వైన్ తో బీన్స్‌కు దూరంగా ఉండాలి.



**పిజ్జా –బర్గర్లు:** ప్రజలు పిజ్జా, బర్గర్లు తినడానికి ఇష్టపడతారు. పిజ్జా తినడం వల్ల కడుపు నిండిపోతుంది. ఇది స్నాక్‌గా కూడా పనిచేస్తుంది. పిండి ఉత్పత్తులను ఆల్కహాల్‌తో తీసుకోవడం కడుపుకు ప్రమాదకరం. ఇది యాసిడ్ రిఫ్లక్స్‌కు దారితీస్తుంది.


బ్రెడ్ – ప్రాసెస్ చేసిన ఆహారాలు: కొంతమంది ఆల్కహాల్ తో శాండ్‌విచ్‌లు లేదా బ్రెడ్ ఫ్రైటర్లు వంటి బ్రెడ్ ఉత్పత్తులను తింటారు. దీనివల్ల గ్యాస్, అజీర్ణం వస్తుంది. ముఖ్యంగా ఆల్కహాల్ తో బ్రెడ్ తింటే, అది కాలేయానికి హానికరమని పేర్కొంటున్నారు.

నూనె పదార్థాలు – నాన్ వెజ్ ఫ్రైలు: మద్యంతో పాటు ఫ్రైలు, కారంగా ఉండే పదార్థాలు తీసుకోవడం మంచిది కాదు.. ఇవి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. అంతేకాకుండా లివర్ ఆరోగ్యానికి హాని చేస్తాయి.

ఆహారం తిన్నా.. తినకున్నా.. మద్యపానం ఆరోగ్యానికి హానికరం.. దీనిని అందరూ దృష్టిలో ఉంచుకోవడం మంచిది..

# ఏ సమయంలో విటమిన్ డి అధికంగా ఉంటుందంటే..

శరీరంలో విటమిన్-డి లోపం వల్ల ఎముకలు బలహీనపడటం, రోగనిరోధక శక్తి బలహీనపడటం, నిరాశ మొదలైన అనేక సమస్యలు వస్తాయి. అందువల్ల విటమిన్-డి లోపాన్ని నివారించడం చాలా ముఖ్యం. అయితే నేటి బిజీ జీవితంతో పాటు కొన్ని రకాల అలవాట్లు కారణంగా చాలా మందిలో విటమిన్-డి లోపం ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. అయితే ఈ విటమిన్ సహజంగా లభిస్తుంది. సూర్య రశ్మి నుంచి శరీరానికి అందుతుంది. అయితే రోజులో ఏ సమయంలో (బెస్ట్ టైమ్ టు బూస్ట్ విటమిన్-డి) సూర్యరశ్మి తీసుకోవడం చాలా ప్రయోజనకరం అని ఆలోచిస్తున్నారా.. విటమిన్-డిని పెంచుకునేందుకు రోజులో మూడు గంటలు ఉత్తమ సమయం.






**విటమిన్ డి పెంచే ఉత్తమ సమయం**

సూర్య కిరణాల నుంచి శరీరానికి విటమిన్ డి లభిస్తుంది. కనుక ఈ విటమిన్ పొందడానికి సరైన సమయం తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య సమయం విటమిన్ డి ని గ్రహించడానికి ఉత్తమ సమయంగా పరిగణించబడుతుంది. ఈ సమయంలో, %ఖఎదీ% కిరణాలు అత్యధికంగా ఉంటాయి. ఇవి చర్మానికి తాకినప్పుడు విటమిన్ డి ఉత్పత్తి అవుతుంది.

**ఎండలో ఎంతసేపు కూర్చోవాలి?**

తెల్లటి చర్మం ఉన్నవారు 15-20 నిమిషాలు పాటు ఎండలో కూర్చోవాలి. ఎందుకంటే వీరి చర్మం విటమిన్ డిని త్వరగా ఉత్పత్తి చేస్తుంది. అయితే నల్లటి చర్మం ఉన్నవారిలో విటమిన్ డిని ఉత్పత్తి అయ్యేందుకు ఎక్కువ సమయం పడుతుంది. ఎందుకంటే వీరి శరీరంలో అధిక మెలనిన్ కారణంగా విటమిన్ డి సులభంగా ఉత్పత్తి కాదు. అందువల్ల వీరు దాదాపు 30-40 నిమిషాలు ఎండలో కూర్చోవాలి.

**సూర్యరశ్మిలో కూర్చునే సమయంలో ఈ విషయాలను గుర్తుంచుకోండి**

ప్రత్యక్ష సూర్యకాంతిలో కూర్చోండి: గాజు తలుపులున్న కిటికీ వెనుక కూర్చోవడం వల్ల విటమిన్ డి లభించదు.
శరీరంలో కనీసం 40% (చేతులు, కాళ్ళు, వీపు) ప్రత్యక్ష సూర్యకాంతి తగిలేలా కుర్చుకోవాలి.
సన్‌స్క్రీన్ అప్లై చేసిన తర్వాత ఎండలో కూర్చోవద్దు, ఎందుకంటే అది విటమిన్ డి శోషణను తగ్గిస్తుంది.
ఎండలో ఎక్కువసేపు ఉండవద్దు. వడదెబ్బ లేదా డీహైడ్రేషన్ సంభవించవచ్చు.

విటమిన్ డి లోపం లక్షణాలు ఏమిటంటే శారీరకంగా అలసటగా, బలహీనంగా అనిపిస్తుంది. ఎముకలు, కీళ్ల నొప్పి సమస్యలతో ఇబ్బంది పడతారు. తరచుగా అనారోగ్యానికి గురి అవుతారు. జుట్టు రాలిపోతుంది. నిరాశగా ఉంటారు. మానసిక స్థితిలో మార్పులు శరీరానికి గాయాలు అయితే అవి మానడంలో జాప్యం జరుగుతుంది. ఎవరైనా ఈ లక్షణాలను గమనించినట్లయితే.. వెంటనే విటమిన్ డి స్థాయి గురించి పరీక్షించుకోడానికి వైద్యుడిని సంప్రదించాలి. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొంత సమయం ఎండలో కూర్చోవడం విటమిన్ డి లోపాన్ని అధిగమించడంలో చాలా సహాయపడుతుంది. దీనితో పాటు, గుడ్లు, చేపలు, పాలు, పుట్టగొడుగులు వంటి విటమిన్ డి అధికంగా ఉండే ఆహారాలను తినే ఆహారంలో చేర్చుకోవాలి.

# త్వరలో తగ్గనున్న స్మార్ట్‌ఫోన్, టీవీల ధరలు..!

**స్టాక్ మార్కెట్**
Stock Market

**సామాన్యులకు ఊరట..**

బడ్జెట్ 2026లో దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఊరట కలిగించే ప్రకటన చేసింది. టీవీలు, స్మార్ట్‌ఫోన్ల తయారీకి ఉపయోగించే విడి భాగాలు, ఇతర పరికరాలపై కస్టమ్స్ డ్యూటీని తగ్గిస్తూ కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో ప్రకటించారు.

దీంతో దేశంలో టీవీలు, స్మార్ట్‌ఫోన్ల ధరలు త్వరలో తగ్గే అవకాశాలున్నాయిన మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఇండియాలో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఇంట్లో టీవీలు వాడుతూ ఉంటారు. ఇప్పటివరకు టీవీల ధరలు అధికంగా ఉన్నాయి. అలాగే మొబైల్స్ కూడా ప్రతిఒక్కరూ వాడుతున్నారు. వీటి ధరలు తగ్గనుండటం సామాన్యులకు శుభవార్తగానే చెప్పవచ్చు. భారత్ ఎక్కువగా విదేశాల నుంచి టీవీలు, స్మార్ట్‌ఫోన్ల తయారీకి ఉపయోగించే విడి భాగాలను దిగుమతి చేసుకుంటూ ఉంటుంది. వీటిపై కస్టమ్స్ డ్యూటీని ఇప్పుడు తగ్గించడంతో వాటి ధరలు త్వరలో తగ్గే ఛాన్స్ ఉంది.

**తగ్గనున్న వంటగది ఎలక్ట్రానిక్ వస్తువులు**



ఇక వంట గదిలో ఉపయోగించే పలు ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు కూడా తగ్గనున్నాయి. మైక్రోవేవ్ ఓ వెన్లపై కస్టమ్ డ్యూటిని ప్రభుత్వం తగ్గించింది. దీంతో వీటి ధరలు త్వరలో తగ్గున్నాయని తెలుస్తోంది. ఇక చెప్పులు, లెదర్ వస్తువులపై కూడా కస్టమ్స్ డ్యూటీని తగ్గిస్తున్నట్లు బడ్జెట్‌లో నిర్మలమ్మ ప్రకటించారు. దీంతో వాటి ధరలు కూడా త్వరలో పడిపోనున్నాయి. అలాగే వీడియో గేమ్స్ తయారీకి ఉపయోగించే విడి భాగాలపై కూడా పన్ను రాయితీలను కేంద్రం ప్రకటించింది. దీంతో వాటి ధరలు కూడా తగ్గనున్నాయి. అయితే బడ్జెట్‌లో ప్రకటించగానే వెంటనే ధరలు తగ్గవు. బడ్జెట్ ఏప్రిల్ నుంచి అమల్లోకి వస్తోంది. దీంతో ఆ తర్వాత మెల్లమెల్లగా ధరలు తగ్గుతాయి. ఇక ఈవీ బ్యాటరీల ధరలు కూడా తగ్గనున్నాయి. అటు 17 రకాల క్యాన్సర్ మందులపై ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీని తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో క్యాన్సర్ రోగులకు ఊరట కలగనుంది.

**వీటి ధరలు పెంపు**

ఇక బడ్జెట్‌లో కొన్ని ధరలు తగ్గనుండగా.. మరికొన్ని ధరలు పెరగనున్నాయి. బొగ్గు, కాఫీ, వెండింగ్ మిషన్ల ధరలు భారీగా పెరగనున్నాయి. సిగరెట్లు, విదేశీ మద్యం ధరలు పెరగనున్నాయి. ఇక పాన్ మసాల్ల ధరలు కూడా భారీగానే పెరగనున్నాయి. ఇక బడ్జెట్‌లో తీసుకున్న నిర్ణయాలతో గడియారాలు, ఖరిజాల ధరలు కూడా పెరగనున్నాయి. దీంతో బడ్జెట్ వల్ల కొన్ని వస్తువుల ధరలు పెరగనుండగా.. మరికొన్ని వస్తువుల ధరలు తగ్గనున్నాయి. బడ్జెట్ వల్ల కొన్ని రంగాలు లాభపడనుండగా.. ధరల పెరుగుదలతో మరికొన్ని రంగాలపై తీవ్ర ప్రభావం చూపనుంది.

## ఆఖర్లో కొనుగోళ్ల మద్దతు..
### దూసుకెళ్లిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాలతో ముగిశాయి. బడ్జెట్‌లో పన్నుపోటుతో నిన్నటి స్పెషల్‌లో భారీ నష్టాలు మూటగట్టుకున్న సూచీలు.. బడ్జెట్‌లోని ఇతర అంశాలపై మదుపర్లు దృష్టి సారించడంతో నేడు దూసుకెళ్లాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ పోర్ట్స్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమై ఓ మోస్తరు శ్రేణి లాభాల్లో కదలాడిన సూచీలు.. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. దీంతో మదుపర్ల సంపద ఒక్కరోజులోనే దాదాపు రూ. 5 లక్షల కోట్లు పెరిగి రూ. 455 లక్షల కోట్లకు చేరింది. నిఫ్టీ మళ్లీ 25వేల మార్కును అందుకుంది.

సెన్సెక్స్ ఉదయం 80,555.68 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,722.94) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,732.25 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 943.52 పాయింట్ల లాభంతో 81,666.46 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 252.95 పాయింట్ల లాభంతో 25,088.40 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 91.50గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్, అదానీ పోర్ట్స్, బీఈఎల్, రిలయన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా ప్రధానంగా లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, ట్రెంట్, టైటాన్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం 4,680 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# మరింత పడిన బంగారం, వెండి ధరలు

**బంగారం, వెండి కొనాలనుకునే వారికి గుడ్‌న్యూస్. వీటి ధరలు మరింత దిగొచ్చాయి. గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణతో శుక్రవారం భారీగా పతనమైన ఈ లోహాల ధరలు.. సోమవారం మరింత దిగువకు చేరాయి. అంతర్జాతీయ స్పాట్ గోల్డ్ మార్కెట్‌లో బంగారం ఔన్సు మరో 6 శాతం క్షీణించి 4,538 డాలర్లకు చేరగా.. వెండి ఔన్సు 74 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దీన్ని అనుసరించి దేశీయంగానూ వీటి ధరలు తగ్గుముఖం పట్టాయి.**



హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర రూ. 1.48 లక్షల వద్ద కొనసాగుతుండగా.. వెండి రూ. 2.48 లక్షల వద్ద ట్రేడవుతోంది. ఇటీవల బంగారం రూ. 1.80 లక్షలకు, వెండి దాదాపు రూ. 4 లక్షలకు చేరిన సంగతి తెలిసిందే. గరిష్ఠ ధరలతో పోలిస్తే చాలావరకు వీటి ధరలు దిగి వచ్చాయి. బంగారం, వెండి కొనుగోలు ప్రణాళిక ఉన్నవారికి ఇటీవల ధరలు షాకివ్వగా.. తాజాగా వీటి ధరలు తగ్గుముఖం పట్టడం అలాంటివారికి ఊరట కలిగించే అంశం.

కమొడిటీల ట్రేడింగ్ జరిగే మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో 10 గ్రాముల బంగారం ఏప్రిల్ కాంట్రాక్టు ధర రూ. 1,39,446 వద్ద కొనసాగుతోంది. దాదాపు 6 శాతం మేర పతనమైంది. కిలో వెండి మార్చి కాంట్రాక్టు ధర ఏకంగా 14.55 శాతం క్షీణించి రూ. 2.27 లక్షల వద్ద కొనసాగుతోంది.

కారణాలు ఇవే..
అమెరికా ఫెడరల్ రిజర్వ్ చీఫ్‌గా జెరోమ్ పావెల్ స్థానంలో కెవిన్ వార్ష్ పేరును ట్రంప్ ప్రతిపాదించడంపై మదుపర్లు ప్రతికూలంగా స్పందించడంతో వీటి ధరల్లో కరెక్షన్ జరిగింది. ఇతర కరెన్సీలతో పోలిస్తే డాలర్ బలోపేతం కావడంతో వీటి ధరలు దిగి వస్తున్నాయి. రాకెట్ వేగంతో దూసుకెళ్లిన ఈ రెండు లోహాల్లో మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం ఇంకో కారణం. అంతర్జాతీయ స్పాట్ గోల్డ్ మార్కెట్‌లో ఎప్పుడూ లేనివిధంగా బంగారం ఔన్సు 5,600 డాలర్లు, వెండి 122 డాలర్లకు చేరిన సంగతి తెలిసిందే.
మరోవైపు ఇరాన్‌తో డీల్ ఉంటుందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలు ఇవ్వడంతో భౌగోళిక అనిశ్చితులు తగ్గుముఖం పట్టొచ్చన్న అంచనాలు తోడయ్యాయి. దీనివల్ల కూడా ఈ రెండు లోహాల ధరలు దిగి వస్తున్నాయని అనలిస్టులు పేర్కొంటున్నారు.

# ఆరోగ్యానికి అమృతం.. సపోటా
## ఈ ఫలం తినకపోతే చాలా నష్టపోతారు!


**మనం సపోటాను సాధారణ పండుగానే తీసుకుంటాం. కానీ, సపోటా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియకపోవచ్చు. పోషకాలతో నిండిన ఈ పండు మనకు చాలా సులభంగా దొరుకుతుంది. దుకాణాల్లోనే కాదు, చాలా ఇళ్లలో కూడా ఇది సాధారణంగా కనిపిస్తుంది. అయినప్పటికీ, సపోటా యొక్క నిజమైన ఆరోగ్య ప్రయోజనాలు చాలామందికి ఇంకా తెలియవు. సపోటాను పచ్చిగా తినవచ్చు లేదా రసంగా తీసుకోవచ్చు. ప్రతిరోజూ ఆహారంలో సరైన మోతాదులో సపోటాను చేర్చుకుంటే, అనేక ఆరోగ్య సమస్యలను నియంత్రించుకోవచ్చు అని నిపుణులు చెబుతున్నారు.**

**ప్రతిరోజూ సపోటా తింటే కలిగే లాభాలు**

మన రోజువారీ ఆహారంలో సపోటాను చేర్చుకోవడం వల్ల శరీరానికి అవసరమైన అనేక పోషకాలు అందుతాయి. ముఖ్యంగా ఇందులో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.
వారానికి కనీసం మూడు సార్లు సపోటా తినడం వల్ల మలబద్ధకం సమస్యలు తగ్గుతాయి. జీర్ణ సంబంధిత ఇబ్బందులు ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.



**గుండె ఆరోగ్యానికి మేలు**



సపోటాలో పొటాషియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉన్నాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరచి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఇవి సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**కంటి చూపు, చర్మ సంరక్షణకు ఉపయోగకరం**

కంటి సమస్యలు ఉన్నవారికి సపోటా మంచి ఆహారంగా పరిగణించబడుతుంది. ఇందులో ఉండే విటమిన్ ా కంటి చూపును మెరుగుపరుస్తుంది. అదేవిధంగా, విటమిన్ జు చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మం మెరిసేలా ఉండేందుకు సపోటా తోడ్పడుతుంది.



**రోగనిరోధక శక్తి పెరుగుదల**

సపోటాలో విటమిన్ జ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తరచూ అలసట, నీరసం అనుభవించే వారికి ఇది మంచి శక్తినిచ్చే పండు. రోజూ సపోటా తినడం వల్ల శరీరం ఉత్సాహంగా ఉంటుంది.

**రోజుకు ఎన్ని సపోటా తినాలి?**

నిపుణుల సూచనల ప్రకారం, రోజుకు 1 నుంచి 2 మధ్యతరహా సపోటాలు తినవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు కూడా పరిమిత మోతాదులో, వైద్యుల సలహాతో సపోటాను తీసుకోవచ్చు. మొత్తానికి, తక్కువ ఖర్చుతో సులభంగా లభించే సపోటా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కాబట్టి, మీ రోజువారీ ఆహారంలో ఈ పోషక విలువల పండును తప్పక చేర్చుకోండి.



ప్రభాతనవ
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
మంగళవారం
23-6-2026

# కార్పొరేషన్‌లో ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం

## నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్

**నిజామాబాద్ ప్రతినిధి, సింగిడి :** నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో బిజెపి ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఎంపీ అరవింద్ మాట్లాడుతూ 40 శాతం మైనార్టీలు ఉన్నా బిజెపికి 28 సీట్లు రావడం గర్వకారణం అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుతంత్రాలు పన్నినా ప్రజలు బిజెపికి బ్రహ్మరథం పట్టారన్నారు. ఇందూరు ప్రజలకు బిజెపి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. టిఆర్ఎస్ కార్పొరేటర్ ను ఇంటి నుంచి ఎత్తుకు రావడానికి ఏసిపి, ఎస్ఐలు ఎందుకు అని వారికి అందుకే జీతాలు ఇస్తున్నారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని అన్నారు. నా మీద కేసు పెట్టడం కాదు నేనే పోలీసులపై లా అండ్ ఆర్డర్ బ్రేక్ చేస్తారా అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్, ఎంఐఎం ఒకటేనని తాము ముందు నుంచి ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో అదే జరిగిందన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కోర్టులను క్షమించేది లేదని అరవింద్ హెచ్చరించారు. సాంకేతికంగా తాము ఓడినా బీజేపీ



పెరిగిందన్నారు. మున్సిపల్ కాలపరిమితి ముగిసే లోగా ఇందూర్ పేరు మారడం ఖాయమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి తదితరులున్నారు.

# వైజ్ఞానిక దృక్పథంతోనే మానవ ప్రగతి సాధ్యం

## విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్ పెంపుదలకు విజ్ఞాన దర్శిని ప్రకృతి వైజ్ఞానిక యాత్ర

**భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి, (సింగిడి):** వైజ్ఞానిక దృక్పథంతోనే మానవ సమాజం ప్రగతి సాధించగలదని విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు టి. రమేష్, ప్రముఖ ప్రజా కవి, కాళోజీ అవార్డు గ్రహీత జయరాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక అబ్దుల్ కలాం ఇంజ నీరింగ్ కళాశాల ఆవరణలో విద్యార్థుల్లో "ప్రకృతి – రాజ్యాంగం–సైంటిఫిక్ టెంపర్" పట్ల అవగా హన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సదస్సులో వారు మాట్లాడారు. వారు మాట్లాడుతూ, "ప్రకృ తిని కాపాడుకుందాం–వైజ్ఞానిక దృక్ప థాన్ని అల వర్చుకుందాం–రాజ్యాంగాన్ని రక్షించు కుందాం" అనే నినాదంతో జనవరి 27 నుండి ఫిబ్రవరి 28వరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రకృతివైజ్ఞా నిక యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజ్ఞాన దర్శిని, ది నెహ్రూ సెంటర్, నేచర్ ఫౌండేషన్ సంస్థల ఆధ్వర్యంలో ఈయాత్ర సోమశిలలో ప్రారంభమై వివిధ విద్యాసంస్థలను సందర్శిస్తూ ముందుకు సాగుతోందన్నారు. అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాల, ఇల్లందు సాహితీ కళా శాల, తెలంగాణ గిరిజన గురుకుల కళాశాలలకు యాత్ర చేరుకోవడం సంతోషకం మని తెలిపారు. ప్రస్తుత కాలంలో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం





లోపిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. "మనిషి విశ్వాంతరాల్లోకి ప్రయాణిస్తున్న ఈకాలంలో కూడా మూఢనమ్మకాలు వెంటనే ప్రయాణిస్తున్నా యి. వాటిని విడిచిపెట్టి శాస్త్రీయ ఆలోచనను అలవర్చుకోవాలి" అని సూచించారు. ప్రశ్నిం చడం, ఆలోచించడం ద్వారా మా త్రమే నిజమైన జ్ఞానం లభిస్తుందని, ఆ జ్ఞానం ఆధారంగా సరైన నిర్ణయాలు తీసుకుంటూ జీవితంలో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో కన్ను, శరీర మరియు అవయవ దాన ప్రోత్సాహక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంజి ఈశ్వర లింగం, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ, విజ్ఞాన దర్శిని రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ అలీ, ప్రకృతి ఆశ్రమం కన్వీనర్ సుగుణ రావు, మొక్కల రాజశేఖర్, సింగరేణి రిటైర్డ్ జీఎం రమేష్, బిక్కులాల్, యోగా టీచర్ కొచ్చర్ల కమలారాణి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు బి. వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు

### కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి , సింగిడి:** జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ఈనెల 16న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఛైర్పర్సన్ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు, పిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## పిసిసి అధ్యక్షుడు సొంత మండలంలో

# మున్సిపాలిటీ కైవసం చేసుకున్న కాంగ్రెస్

**ఆర్మూర్, సింగిడి:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మున్సి పల్‌లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి జయ కేతనం ఎగరవేసిందని రాష్ట్ర పీసీసీ అధ్య క్షులు, ఎమ్మెల్సీ మ హేష్ కుమార్ గౌడ్ అన్నా రు. భీంగల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులకు మెజార్టీ వార్డుల్లో విజయం



అందించడం పట్ల మున్సిపల్ పట్టణ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. పార్టీ కోసం, అభ్యర్థుల గెలుపు కోసం గత నెలారోజులుగా నిరంతరం కృషి చేసిన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు, పిసిసి అధ్య క్షులు అభినందనలు తెలియజేశారు. మెజార్టీ వార్డుల్లో కాంగ్రెస్ విజయం సాధించడం పట్ల పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని, మున్సిపాలిటీ ప్రజల అభివృద్ధికి పార దర్శక పాలన, సంక్షేమ పథకాలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన తీర్పును భీంగల్ మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ప్రజలు తీర్పు ఇచ్చారని పిసిసి అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ విజయం ప్రజల ఆశయాల గెలుపు అని ఆయన పేర్కొన్నారు. భీంగల్ పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, భీంగల్ మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు,కాలువలు, విద్యు త్‌దీపాలు, ప్రజలకు అవసరమయ్యే మౌలిక పరిస్థితులపై అధిక ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. భీంగల్ ప్రజలు తనపై ఉంచి నమ్మకాన్ని నిలబెట్టినందుకు, నిరంతరం అభివృద్ధికి కృషిచేస్తానని రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మ హేష్‌కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. భీంగల్ మున్సిపాలిటీ, పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానన్నారు .

## మహాశివరాత్రికి శివాలయ ముస్తాబు

**జమ్మికుంట,సింగిడి:** మహాశివరాత్రి పండగను పురస్కరిం చుకొని పట్టణంలోని శివాలయం (బొమ్మల గుడి)లో భక్తుల సౌకర్యార్థం అధికారులు సర్వం సిద్ధం చేశారు. శివరాత్రి పండుగను పురస్కరించుకొని ఆదివారం



ఉదయం నుండి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి వస్తారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూ లైన్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో ఆ పరమేశ్వరుడిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకునేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు క్యూ లైన్ ను ఉపయోగిస్తూ స్వామివారి దర్శనం చేసుకోవాలని వారు తెలిపారు.

## చిన్న పత్రికలకు న్యాయం చేయాలి

### టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య 17న సమాచార భవన్‌కు పిలుపు



**ఖమ్మం ప్రతినిధి, (సింగిడి):** చిన్న, మధ్య తరహా పత్రికలపై ప్రభుత్వం చూపుతున్న వివక్షను వెంటనే నిలిపివేసి, ఆర్ఎన్ఐ ,పీఆర్‌జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన అన్ని పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న "ఛలో సమాచార భవన్" కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ప్రకటిం చారు. అదే రోజుఉదయం 11 గంటలకు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార,పౌరసంబంధాల కమిషనర్ కార్యాల యం (సమాచార భవన్) ఎదుట జర్నలిస్టుల నిరసన కార్య క్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. వివిధ చిన్న, మధ్య తరహా పత్రికల నిర్వాహకులు, జర్నలిస్టులు భారీగా పాల్గొని సంఘీభావం తెలియజే యాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్‌జీఐ గుర్తింపు ఉన్న పత్రికలకు ఎంప్యానల్‌మెంట్‌తో సంబంధం లేకుండా అక్రెడి టేషన్ ఇవ్వాల్సి ఉండగా, ప్రస్తుతం కొన్ని ఎంప్యానల్ పత్రికలకే పరిమితం చేస్తున్నారని విమర్శిం చారు. రాష్ట్ర ప్రభుత్వం 44 వేలకు పైగా అక్రెడి టేషన్ కార్డులు ఇస్తామని ప్రకటిం చినప్పటికీ, అనేక చిన్న పత్రికలు ఇంకా వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో సర్క్యులేషన్ ఆధారంగా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసేవారని, తెలంగాణ ఏర్పాటైన తరువాత ఆ విధానాన్ని మార్చి చిన్న పత్రికలను ఇబ్బందు లకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఎంప్యానల్ జాబితాలో ఉన్న కొన్ని పత్రికలను కూడా తొలగించడం జర్నలిస్టుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి అన్ని అర్హతలున్న పత్రికలకు అక్రెడి టేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు, ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా కనీసం నెలకు ఒక ప్రభుత్వ ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ఉచిత బస్‌పాస్, హెల్త్‌కార్డులు, భీమా సదుపాయాలు కల్పించాలని కోరారు.

## ముంబైలో సిద్ధి వినాయకుని దర్శించుకున్న

### ట్రస్ట్ సభ్యులు ఏక్ నాథ్, టీజీఎండిసి చైర్మన్



**ఆర్మూర్, సింగిడి:** ముంబైలోని అతి ప్రసిద్ధిగాంచిన శ్రీ సిద్ధి వినాయక ఆలయంలోకి వెళ్లి శ్రీ సిద్ధి వినాయక స్వామి వారికి నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత రాష్ట్ర టి జీఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్, బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామానికి చెందిన ఏక్ నాథ్ ముంబైలో స్థిర నివాసకీ ఏర్పాటు చేసుకొని, సిద్ధి వినాయక ఆలయ మాజీ ట్రస్ట్ సభ్యులు ఏక్నాథ్ లు కలిసి సిద్ధి వినా యక స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి, వేద పండి తులచే ప్రత్యేక పూజలు జరిపించారు. సిద్ధి వినాయక ఆలయ పూజారి వీరి ఇరువురికి ఆహ్వానించి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి హారతి ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# నైపుణ్యమే ఆత్మవిశ్వాసానికి బలం

## తుమ్మల యుగంధర్..

### యువత, మహిళలకు నైపుణ్యాభివృద్ధి సర్టిఫికెట్లు అందజేత

**ఖమ్మం ప్రతినిధి, సింగిడి:** ఖమ్మం నియోజకవర్గంలోని 22వ డివిజన్ సంభాని నగర్ ప్రాంతంలో జన శిక్షణ్ సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు మిషన్ (టైలరింగ్, బ్యూటీషన్) శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా శిక్షణ పొందిన వారికీ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ హాజరై అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి ద్వారా యువత, మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా ఎదగవ చ్చని పేర్కొన్నారు. "నైపు ణ్యమే ఆత్మవిశ్వాసానికి బలం" అని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చామకూరి వెంకన్న, జిల్లా నాయకులు కమర్తపు మురళీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంత రావు, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి తదితర నాయకులు పాల్గొని శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులను అభినందించారు. శిక్షణ పొందిన వారు తమకు ఈ అవకాశం కల్పించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు



**ఆర్మూర్,సింగిడి:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ గత శుక్రవారం మున్సిపాలిటీలోని 12వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి మల్లెల అనుపమ ప్రసాద్ తన సమీప ప్రత్యర్థి పై 89 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. బీఆర్ఎస్ 407, కాంగ్రెస్ 318, బిజెపి 09 ఓట్లు రావడం జరిగింది. ఈ గెలుపుతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా లెక్కింపు పోలింగ్ కేంద్రం వద్ద గులాబీ కార్యకర్తలు సంబరాలు సంబరాలు చేసుకున్నారు. తను నమ్మి ఓటు వేసిన 12వ వార్డు ఓటరు, ప్రజలకు, తమ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు , ధన్యవాదాలు తెలియజేశారు.

# శంభో శివ శంకర పాట ఆడియో, పోస్టర్ ఆవిష్కరణ



**ఆర్మూర్, (సింగిడి) :** మహాశివరాత్రి సందర్భంగా తుకారం జావాద్ రాసిన పాటను గాయకులు అలిశెట్టి అరవింద్, ఎం.శ్రీ వర్షిక అలపించారు. ఈ పాటను శనివారం రోజున నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలం లోని ఉప్లూర్ గ్రామం లో గల బాలరాజ రాజేశ్వర స్వామి దేవాలయంలో గ్రామ సర్పంచ్ ఎనుగందుల శైలేందర్ చేతుల మీదుగా ఆడియో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అరవింద్ మ్యూజిక్06 యూట్యూబ్ ఛానల్ లో అప్లోడ్ చేశారు. ఈ కార్యక్రమంలో అలిశెట్టి అజయ్, పోతు అనిల్ కుమార్, మారుపాక భూచ్చన్న, అలిశెట్టి సత్యం, చింతకుంట శ్రీనివాస్, అవారి సురేష్, సోమ నరేష్, తదితరులు, పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ కుటుంబానికి పరామర్శ



**ఆర్మూర్, (సింగిడి) :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలం లోని ఉప్లూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ పిప్పెర అనిల్ కుటుంబ సభ్యులను, రాష్ట్రసహకార సంఘంయూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి శనివారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల అనిల్ సతీమణి మరణించడంతో విషయాన్ని తెలుసుకున్న మోహన్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట సర్పంచ్ ఏనుగందుల శైలెందర్,తిప్పిరెడ్డి శ్రీనివాస్,బొనగిరి భాస్కర్,కొమ్ముల రవీందర్, సుంకరి విజయ్ కుమార్, అవారి సత్యం,ఏలేటి మోహన్ రెడ్డి,బద్దం రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు. తదీతరులు,పాల్గొన్నారు.

## ప్రజలకు ఆరోగ్యంపై

# అవగాహన కల్పించాలి



**పాలేరు, సింగిడి:** ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని తిరుమలాపురం పంచాయతీ సర్పంచ్ కమదన ప్రవీణ్ సూచించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ స్థాయిలో అన్ని శాఖల అధికారులు– సమన్వయంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని సూచించారు. పారిశుద్ధ్యం పట్ల అప్రమతంగా ఉండాలని పేర్కొన్నారు. తాగునీరు కలుషితం కాకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం ను సహించేది లేదన్నారు. గ్రామాభివృ ద్ధిలో ఇటు పాలకులు, అటు ప్రజలు, అధికారులు ఐక్యంతో ముందుకు సాగాల్సిన. అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఆరోగ్య శాఖ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయి లో ఇంటింటా సర్వే చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరబాబు, ఏఎన్యం వై.రాణి, అంగన్వాడీ టీచర్ ధనలక్ష్మి, ఆశా వర్కర్ కె.రమణ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ ఫలితాల్లో మెరిసిన మదర్ థెరిసా కాలేజ్

## 9.04 జీపీఏతో శ్రేష్ట అగ్రస్థానం


**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, (సింగిడి):** కాకతీయ విశ్వవిద్యాలయం ప్రకటిం చిన 1, 3, 5 సెమిస్టర్ పరీక్షల ఫలితాల్లో భద్రా చలం పట్టణానికి చెందిన మదర్ తెరిసా డిగ్రీ & పీజీ కాలేజ్ విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారు. 10 గ్రేడ్ పాయింట్ల ప్రమాణంలో పలువురు విద్యార్థులు విశిష్ట జీపీఏలు సాధించి కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచారు. బీకాం కంప్యూటర్స్ విభాగానికి చెందిన నేరెళ్ల శ్రేష్ట (హాల్ టికెట్ నెం: 292262011) 9.04 జీపీఏ సాధించి కళాశాలలోనే కాకుండా విశ్వవిద్యా లయ స్థాయిలోనూ అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. బీఎస్సీ (ఎంపీసీఎస్) విభాగానికి చెందిన కూరం మానస (292264008) 8.84 జీపీఏతో ద్వితీయస్థానం సాధించారు. 8.80 జీపీఏతో ఎస్కే సనా (292261115) – బీఏ, కాల్వ నమ్రత (292263202) – బీఎస్సీ బీజెడ్‌సీ, ఎస్కే దిలీషా (292263210) – బీఎస్సీ బీజెడ్‌సీ సంయుక్తంగా తృతీయ స్థానాన్ని పొందారు. ఇతర ప్రతిభావం తులలో ఈ తేజస్విని (292264004) – 8.72 (బీఎస్సీ ఎంపీసీఎస్), ఎస్.డి. నేహ



(292243218) – 8.70 (బీఎస్సీ బీజెడ్‌సీ), జి. మాధురి (292242208) – 8.46 (బీకాం కంప్యూటర్స్), జి. శ్రీలేఖ (292251002) – 8.26 (బీఏ), ఎస్. శ్రావణి (292241110) – 8.15 (బీఏ) తదితరులు విశిష్ట మార్కులు సాధించి ప్రతిభ చాటారు. గ్రామీణ నేపథ్యం కలిగిన విద్యార్థులు కృషి, పట్టుదలతో ఉన్నత ఫలితాలు సాధించడం అభినందనీయం అని కళాశాల డైరెక్టర్ వెంకటరమణ, కరస్పాండెంట్ ప్రభాకర్, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తెలిపారు.


విద్యార్థుల విజయానికి అధ్యాపకుల మార్గదర్శకత, క్రమశిక్షణ, నిరంతర సాధన కారణమని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. భవిష్యత్తులో కూడా ఇదే జోష్‌తో ఉన్నత చదువులు కొనసాగించి మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని అధ్యాపక బృందం ఆకాంక్షించింది.

## సీఎం కప్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన సద్దాం



**కల్వకుర్తి, (సింగిడి) :** ఇటీవల జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ పోటీల్లో ఊరుకొండ మండల కేంద్రంలోని వెంకట బలరామయ్య పాఠశాల విద్యార్థి సద్దాం వాలీబాల్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ సామల తిరుపతయ్య తెలిపారు. ఆనంతరం పాఠశాల చైర్మన్,ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు సద్దాంను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక సహాయం



**మల్లాపూర్, సింగిడి:** ఇటీవల జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మొగిలిపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆరవతరగతి చదువుతున్న రొడ్డ వైష్ణవి మరణించడం గ్రామం శోక సముద్రంలో ముంచేసింది. విద్యార్థి మృతితో పాఠశాల వాతావరణమే కమ్మేసింది. విద్యార్థి మృతితో మొగిలిపేట జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయ బృందం 13100 ఆర్థిక సహా యం శనివారం వైష్ణవి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మొగిలిపేట గ్రామ సర్పంచ్ గోల్కొండ కళా రమేష్, ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మన్న, ఉపాధ్యాయులు లింగన్న, రాధ, విజయ, ఇమ్రాన్ , కన్నయ్య, జ్యోతి రాణి, సుమలత, సంతోష, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి మున్సిపల్ పీఠం

# కాంగ్రెస్ దే

## మారుతి బాపూజీ

**మెట్‌పల్లి, సింగిడి:** మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి బాపూజీ ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లా అధ్యక్షుడు గాజంగి నందయ్య ఆధ్వర్యంలో ఈ నెల 16న జరగనున్న చైర్మన్ ఎన్నికల్లో ఇతర పార్టీలకు చెందిన గెలుపొందిన సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని తెలిపారు. గెలుపు––ఓటములు రాజకీయాల్లో సహజమని పేర్కొంటూ, అన్ని పార్టీలు సమన్వయంతో ప్రజాహిత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. గెలిచిన వారు అహంకారం ప్రదర్శించకూడదని, ఓడిన వారు నిరుత్సాహపడకుండా ప్రజాసేవలో కొనసాగాలని పిలుపునిచ్చారు.





రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, నాయకత్వంలో ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలుపుతున్నారని, ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీపై ప్రజల విశ్వాసం మరోసారి రుజువైందని చెప్పారు. మెట్‌పల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు.

# సత్యం కోసం కలం.. సమాజం కోసం ప్రెస్‌క్లబ్

## ఘనంగా భక్త రామదాసు ప్రెస్ క్లబ్ ఆవిర్భావం..

**పాలేరు ( సింగిడి):** ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా నిలిచే మీడియా రంగంలో నూతన అధ్యాయానికి పునాదిపడింది. నేలకొండపల్లి పట్టణంలో శని వారం ఘనంగా ఏర్పాటు చేసిన భక్త రామదాసు ప్రెస్ క్లబ్ ఆవిర్భావ వేడుకలు పాత్రికేయ లోకానికి కొత్త ఉత్సాహాన్ని నింపాయి. కలం శక్తిని సమాజ శక్తిగా మలిచే వేదికగా ఈ భక్త రామదాసు ప్రెస్ క్లబ్ రూపుదిద్దుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతరాములు, నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, స్థానిక తహసీల్దార్ వెంకటేశ్వర్లు హాజరై ప్రెస్ క్లబ్ ను ఘనంగా ఆవిర్భవించారు.

### ప్రెస్ క్లబ్ ప్రజా సమస్యలకు ప్రతిధ్వని కావాలి: బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.

రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై భక్తరామదాసు ప్రెస్ క్లబ్ ను ఆవిష్కరించవల్సియుండగా.. బిజీ షెడ్యూల్ చేత వారి ప్రతినిధిగా మీ అందరి అభిష్టం మేరకు నన్ను హాజరవ్వాలని ఆదేశించారని తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవాన్ని ఉద్దేశించి బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ప్రెస్ క్లబ్ అనేది కేవలం భవనం కాదు... అది ఆలోచనల ఆవాసమని, ప్రజా సమస్యలకు ప్రతిధ్వని" అని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్





ఆవిర్భావంతో స్థానిక సమస్యలు మరింత స్పష్టంగా వెలుగులోకి వస్తాయని, ప్రజా ప్రతినిధులు, అధికారులు బాధ్యతగా స్పందించే వాతావరణం ఏర్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

### సత్యం కోసం కలం పని చేయాలి: తహసీల్దార్ వెంకటేశ్వర్లు.

పాత్రికేయులకు కచ్చితమైన మార్గనిర్దేశంతో పాటు నైతిక విలువలతో కూడిన జర్నలిజాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. "సత్యం కోసం కలం... సమాజం కోసం ప్రెస్ క్లబ్" అనే నినాదంతో ప్రారంభమైన ఈ వేదిక, భవిష్యత్తులో ప్రజాస్వామ్య రక్షణకు కీలకంగా మారాలని ఆకాంక్షించారు. వెన్నెపూసల సీతరాములు మాట్లాడుతూ..ప్రెస్ క్లబ్ ఆవిర్భావం కేవలం ఒక సంఘటన కాదు... అది జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీక, ప్రజా ప్రయోజనాల కోసం పోరాటానికి నూతన అధ్యాయమని నైతిక విలువలతో కూడిన జర్నలిజం అభివృద్ధికి ఈ క్లబ్ కృషి చేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, ఉప సర్పంచ్ మద్దినేని మహేష్, కొత్త కొత్తూరు ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, బిజెపి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మధు, ఫారెస్ట్ ఆఫీసర్ దానియేలు, అపర మేధావి గుగ్గిళ్ల దివ్యమూర్తి, కాంగ్రెస్ యువజన నాయకులు కొమ్మూరి నరేష్, దోసపాటి రామదాసు, పసుపులేటి ఉపేందర్, మాల మహానాడు నాయకులు బట్టపోతుల ప్రకాశం, ఉత్తమ సామాజిక అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, రాజకీయ పుర ప్రముఖులు, కుల సంఘనాయకులు, మేధావులు,పాల్గొన్నారు.

# ఆది దంపతుల కళ్యాణ మహోత్సవంలో పుణ్య దంపతులు





**మునుగోడు,సింగిడి :** మునుగోడు పట్టణంలోని చారిత్రక శ్రీ శ్రీ శ్రీ శివరామ క్షేత్ర ఆలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆ ఆదిదంపతుల కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు...శివరామ క్షేత్ర ఆలయ కళ్యాణ మండపంలో నిర్వహించిన కళ్యాణ క్రతువులో పుణ్య దంపతులు కోమటిరెడ్డి రెడ్డి లక్ష్మి, రాజ్ గోపాల్ రెడ్డి గార్లు పీటల పై కూర్చుని క్రతువులో పాల్గొన్నారు...స్వామివారికి పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమ గాజులతో పాటు తలంబ్రాలు సమర్పించారు..వేద మంత్రోచ్చారానతో అత్యంత నిష్ఠతో జరిగిన పరమశివుడి పార్వతి దేవతల కళ్యాణ ముగిసేంత వరకు ఆ క్రతువులో పాల్గొని భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు.. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఆదిదంపతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తు న్నానని, మునుగోడు నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని శివయ్యకు ప్రత్యేక ప్రార్థనలు జరిపిం చారు. కళ్యాణ క్రతువు అనంతరం వేద ఆశీర్వచనం అందిస్తూ రాజకీయాలకు అతీతంగా ప్రజల మనసుల్లో స్థానం సంపాదిం చారని,ప్రజానాయకుడు ఆపద్బాం ధవుడని దీవించారు అర్చకులు.



## పరమశివుని కృపతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో జీవించాలి

మనకు ఎంత శక్తియుక్తులు ఉన్నప్పటికీ దేవుడి కృప లేనిది ఏది చేయలేం..

పుల్లెంల గ్రామ శివాలయ అభివృద్ధికి సహకరిస్తా ..

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు (సింగిడి):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మునుగోడు నియోజకవర్గం, చండూరు మండలం. పుల్లెంల గ్రామంలోని శివాలయంలో, సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. తన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి తో కలిసి పుల్లెంల గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికారు ఆలయకమిటీ సభ్యులు, గ్రామస్థులు .. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారి కళ్యాణ ప్రక్రియను ప్రారంభించారు.. పురాతన ఆలయ అభివృద్ధికి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద 10 లక్షల ఆర్థిక సహాయం చేస్తానని ప్రకటించారు... ప్రభుత్వం తరఫున ఆలయానికి రావడానికి సిసి రోడ్డు పనులు ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులు చెప్పడతామన్నారు... మనకు ఎన్ని శక్తియుక్తులు వున్నా దేవుడి దయ లేనిది ఏమీ చేయలేమన్నారు.. ఆ పరమశివుని కృపతో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.

## రాచకొండను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా

### కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు, సింగిడి:** మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. సంస్థాన్ నారాయణపూర్ మండలం రాచకొండ గ్రామంలో, రాచకొండ పర్యాటక ఉత్సవాలు, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో తన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి తో కలిసి పాల్గొన్నారు మునుగోడు శాసనసభ్యులు, కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చారిత్రక శివాలయంలో పంచామృతాలతో అభిషేకాలు జరిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు... రాచకొండ ప్రాంతం ఎన్నో దశాబ్దాల క్రితమే ఒక రాజ్యానికి రాజధాని కేంద్రంగా వెలసిల్లిందని ఈ ప్రాంతమంతా నాటి నుండే శైవ క్షేత్రాలతో ఆధ్యాత్మికతను సంతరించుకుందని గుర్తు చేశారు. శైవం విరాజిల్లిన ఈ ప్రాంతంలో నాటి చారిత్రక ఆధ్యాత్మిక శోభను మళ్లీ తిరిగి తీసుకురావడానికి నా సాయశక్తులా కృషి చేస్తానన్నారు.. రాబోయే కాలంలో రాచకొండ ప్రాంతాన్ని చారిత్రక ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు.

## 17న సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో కెసిఆర్ క్రికెట్ కప్ ప్రారంభం

విన్నర్స్‌కి రూ.లక్ష, రన్నర్స్ రూ. 50వేల ప్రైజ్‌మనీ..

కెసిఆర్ క్రికెట్‌ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, సింగిడి:** గత ఐదేళ్లుగా సిద్దిపేట లో కెసిఆర్ బర్త్ డే సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆధ్వర్యంలో కెసిఆర్ క్రికెట్ కప్ నిర్వహించడం జరుగుతుంది ఈ సంవత్సరం కూడా నిర్వహించాలని నిర్వాహకులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సూచించారు.. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో క్రికెట్ అసోసియేషన్ వారి సహకారం తో ఈ ట్రోఫి నిర్వహిస్తున్నట్లు పట్టణ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి, క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కలకుంట్ల మల్లిఖార్జున్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. గత సంవత్సరం రూరల్ మండలాల పరిధిలో నిర్వహించగా ఈ సంవత్సరం పట్టణ పరిదిలో ఉండే క్రీడాకారుల కు ఈ కెసిఆర్ కప్ నిర్వహించనున్నామని అన్నారు.. ఈ నెల 17 న కెసిఆర్ బర్త్ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణం 43వార్డ్ పరిదిలో ఉండే క్రీడాకారుల ఈ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన వచ్చాన్నారు.. ఈ టోర్నమెంట్ లో పాల్గొనే వారు నేటి నుండి దరఖాస్తులు సిద్దిపేట క్రికెట్ స్టేడియం లో, లేదా మీ వార్డ్ బి ఆర్ ఏస్ కౌన్సిలర్ లకు ఇవ్వగలరని వారు తెలిపారు.. విన్నర్స్ కి లక్షరుపాయల ప్రైజ్ మని విన్నర్ కప్, రన్నర్ గా నిలిచిన వారికి 50వెల ప్రైజ్ మని రన్నర్ కప్ ఉంటుంది, మ్యాన్ అఫ్ ది మ్యాచ్ ఉంటుందన్నారు. 10ఓవర్ల్ అ టెన్ మ్యాచ్ లని చెప్పారు..

# చైర్మన్-వైస్ చైర్మన్ ఎన్నికకు పోలీస్ భద్రత

## జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి, శ్రీనివాసరావు

**గద్వాల ప్రతినిధి ,సింగిడి:** జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ శాఖ ప్రజా స్వామ్య ప్రక్రియను ప్రశాంతంగా, నిర్భయంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉందని ఆదివారం లిజిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు, తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తుందని తెలిపారు. జిల్లాలోని గద్వాల్ పట్టణం, అయిజ, శాంతినగర్, అలంపూర్ మున్సిపాలిటీలలో 11న మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించబ డగా, 13న ఓట్ల లెక్కింపు ప్రక్రియ విజయవం తంగా పూర్తి కావడం జరిగింది. గెలుపొందిన అభ్యర్థులు తమ తమ మున్సిపా లిటీలలో చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నుకునే ప్రక్రియ తేదీ: 16న జరగనున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తమై ప్రత్యేక భద్రతా చర్యలు అమలు చేస్తోంది అని జిల్లా ఎస్పీ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా మూడు అంచెల భద్రత ఏర్పాటు చేయడం





జరిగింది. చైర్మన్-వైస్ చైర్మన్ ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో పరిసర ప్రాంతాల్లో 163 బి.ఎన్.ఎస్.ఎస్ (పూర్వం 144 సి.ఆర్.పి.సి) అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నిబంధనల ప్రకారం నలుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా గుమికూడడం పూర్తిగా నిషేధం. అదేవిధంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కూడా అమలులో కొనసాగుతుందని, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు అన్ని ఆంక్షలను ఖచ్చితంగా పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్పీ హెచ్చరించారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల పక్రియ అనంతరం అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, భారీ సభలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు, డీజే కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రతి పౌరుడు చట్టాలను గౌరవించి ఇట్టి ప్రజాస్వామ్య బద్ధమైన ఎన్నికకు ప్రజాస్వామ్య బద్ధంగా సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# మహాశివరాత్రి ఉత్సవాలపై ఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణ

## అలంపూర్ భక్తుల భద్రతకు ఎలాంటి లోటులేకుండా చర్యలు: ఎస్పీ శ్రీనివాసరావు







**గద్వాల ప్రతినిధి సింగిడి** అలంపూర్ శ్రీ శ్రీ శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆదివారం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఆలయ పరిసరాలు, పార్కింగ్ ప్రాంతాలు, ప్రధాన రహదారులు మరియు తుంగభద్ర నది తీరం వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేప థ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకో కుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగుతోందని, కీలక ప్రాంతలలో పోలీస్ సిబ్బందిని మోహరించినట్లు పేర్కొన్నారు. పార్కింగ్ ప్రాంతాల నుంచి ఆలయానికి భక్తుల రాకపోకలు సులభంగా



సాగేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత ఆటో సర్వీసులను పరిశీలించి, భక్తులకు ఇబ్బం దులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ చర్యలను సమీక్షించి, ఎక్కడా రద్దీ పెరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా భక్తుల భద్రతకు ప్రత్యేక మహిళా పోలీస్ సిబ్బందిని నియమించినట్లు, తుంగభద్ర నది వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం అగ్నిమాపక శాఖ, వైద్య బృందాలు, అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. రథోత్సవం మరియు ప్రధాన పూజా కార్యక్రమాల సమయంలో జనరద్దీ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పని చేస్తూ ఉత్సవాలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న అధికారులకు, సిబ్బందికి అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని, భక్తులకు మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని ఆదేశించారు. అనంతం జిల్లా ఎస్పీ కుటుంబ సమేతంగా శ్రీశ్రీశ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామివారిని, శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకొన్నారు.

## సింగరేణి ఉద్యోగి ఇంట్లో అగ్ని ప్రమాదం రూ.20 లక్షల ఆస్తి నష్టం

**మందమర్రి, సింగిడి :** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ ఇంట్లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని శ్రీపతి నగర్‌లో సదానందం అనే సింగరేణి ఉద్యోగి ఇంట్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. నిమిషాల్లోనే మంటలు వ్యాపించి ఇంట్లో ఉన్న వస్తువులన్నీ పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఇంట్లోని వస్తువులు, ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. సుమారు రూ. 20 లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# మొగిలిచర్ల లచ్చవ్వ ఇంటి బాట దక్కేవరకు పోరాటం ఆగదు

**కమలాపూర్, సింగిడి:** మొగిలిచర్ల లచ్చవ్వ ఇంటి బాట దక్కేవరకుపోరాటం ఆగదని కుల అసమానతల నిర్ములన పోరాట సమితి నాయకులు హెచ్చరించారు. చలోకమలాపూర్ అనే పిలుపులో భాగంగా ఆదివారం కమలపూర్ న్యాయ పోరాట కమిటీ లోనిదళిత ప్రజాసంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లా డుతూ మొగిలిచర్ల లచ్చవ్వ ఇంటి బాట కబ్జా చేసిన, మొగిలిచర్లబిక్షపతి ప్రభుత్వ టీచర్ ను సస్పెండ్ చేయాలని 75 రోజుల రిలే దీక్షల సందర్భంగా డిమాండ్ చేశారు. సమావేశానికి ముందు పోరాట కమిటి నాయకులంతాడాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు నివాళులు అర్పించారు. మొగిలిచర్ల లచ్చవ్వపోరాడుతూ 45 రోజుల దీక్షల సందర్భంగా ఆకస్మాత్తుగా చనిపోయిందన్నారు. తనప్రాణాన్ని త్యాగం చేసిందని, ఆమె త్యాగం వృధా కాదని ఇంటి బాట తప్పకుండాదక్కుతుందని తెలిపారు. లచ్చవ్వ ఆశయ సాధన కోసం దళిత ప్రజాసంఘాలు పోరాటంచేస్తాయని తెలిపారు. మొగిలిచర్ల బిక్షపతి ప్రభుత్వ టీచరుగా ఉండి ఇంటిబాటలు కబ్జా చేయడం అన్యాయమని, అక్రమమని ఇటువంటి టీచర్ ను సస్పెండ్‌చేయాలని డిమాండ్ చేశారు. మొగిలిచర్ల లచ్చవ్వ బిక్షపతి పై ఒక మచ్చ పెట్టిందని, ఈ సమాజం మీద ఒక ప్రశ్నను వేసిందని ఆ ప్రశ్నలకు సమాధానంవెతకాల్సిన బాధ్యత అందరిపై ఉందని తప్పకుండా ఇంటి బాట దక్కే వరకు మరోరూపంలో పోరాటం జరుగుతుందని తెలిపారు. ఇంటి బాటను కబ్జా చేసినా ఒక్కరు కూడాస్పందించకపోవడం అన్యాయమని, గ్రామ సర్పంచ్ మండల




తాసిల్దారు, ఎంపీడీవోవెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు. 75 రోజుల రిలే నిరాహారదీక్ష నునిమ్మ రసం ఇచ్చి విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో కుల అసమానతల నిర్మూలనపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షురాలు గన్నారపు సరోజన,ట్రైబల్ డెమోక్రటిక్‌ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు పొరిక ఉదయ్ సింగ్, గిరిజన మహిళా సంఘం నాయకురాలుసునీత, ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య, మోహనకృష్ణ, బండారిమల్లేష్, గుండె ప్రమోద్, బండారి రాజు, జె. చక్రవర్తి, విలాస్, మొగిలిచర్లశిరీష, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్లో ఎన్నికల డబ్బుల పంపిణీ వ్యవహారంపై ఉద్రిక్తత...

ఓడిన అభ్యర్థులు తిరిగి తాము ఎన్నికల్లో ఇచ్చిన డబ్బులు

## తిరిగి ఇవ్వాలంటూ ఓటర్లపై వసూళ్లకు పాల్పడ్డ వైనం

ఎన్నికల్లో ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసిన అభ్యర్థులను కఠినంగా శిక్షించాలి...

**ఆర్మూర్, (సింగిడి):** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం లోని ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో గల18వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మోహినుద్దీన్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన ఇలియాస్లు ఓటమిపాలయ్యారు. ఓటమిపాలైన అనంతరం వారు తమకు ఓటర్లు ఓటు వేయలేని ఆరోపిస్తూ, తాము ఇచ్చిన డబ్బులను తిరిగి ఇవ్వాలని అదే వాడుకు చెందిన దూదేకుల సంఘం ఓటర్లలో శనివారం రాత్రి వాదనకు దిగినట్లు సమా చారం. డబ్బులు తీసుకుని మోసం చేశారని, అందుకే తాము ఓడిపోయామని అభ్య ర్థులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దీంతో సంఘ పెద్దలు, అభ్యర్థులను నిలదీశారు. మేమే మీకు డబ్బులు ఇవ్వమని అడిగామా? మీరే స్వయంగా వచ్చి మాతో మాట్లాడి ఓట్లు కోరారు. అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదు,, అంటూ వారు తీవ్రంగా స్పందించారు. అవసరమైతే బ్యాలెట్ బాక్స్ తెప్పించి పరిశీలించాలని కూడా సవాల్ విసిరినట్లు తెలుస్తోంది. వాగ్వివాదం తీవ్రస్థాయికి చేరడంతో 100 కు కాల్ చేయడం జరిగింది. దీంతో పోలీసులు సమాచారం అందుకుని చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం దూదేకుల సంఘం ప్రతినిధులు ఆర్మూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆదివారం ఉదయం ఇండిపెండెంట్ అభ్యర్థి ఇలియాస్ మళ్లీ అక్కడికి వచ్చి తాను డబ్బులు అడిగానని ఆరోపణ చేయడం సరికాదు అని, దూదేకుల సంఘ సభ్యులతో చెప్పినట్లు విశ్వాస నియ సమాచారం. ఈ డబ్బుల వ్యవహారంలో మధ్యవర్తిత్వం చేసిన వ్యక్తి వల్ల అపోహలు ఏర్పడ్డాయని ప్రచారం కూడా వినిపిస్తుంది.

### సమీప వార్డులో డబ్బుల పంపిణీ ఆరోపణలు...

ఇది ఇలా ఉండగా సమీప వార్డులో ఓ అభ్యర్థి ఓటర్లకు నగదు పంచుతూ దేవుళ్ళ ఫోటోలపై ఒట్టు వేయాలని కోరినట్లు సమాచారం. అయితే దీనిని పలువురు ఓటర్లు తీరస్కరించి,



డబ్బులు స్వీకరించ లేదని తెలిసింది. హోటల్ ఈ విషయాన్ని బహిరంగంగా చర్చించి, తమకు నచ్చిన అభ్యర్థిని గెలిపించినట్లు సమాచారం. ఏది ఏమైనా ఎన్నికల్లో పంపిణీ చేసిన డబ్బులపై తిరిగి ఇవ్వాలని అభ్యర్థులు, ఓటర్లతో తీవ్ర వాగివాదం చేయడం, ఉద్రిక్తత కారణం కావడం, ఈ విషయం పోలీసుల కు సైతం వెళ్లడం జరిగింది. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల్లో డబ్బులు పంపిణీ చేసిన నేరం కింద పరిగణించి, డబ్బులు పంపిణీ చేసినట్లు, వాటిని తిరిగి ఇవ్వమని ఒక సంఘ సభ్యులను ఓడిపోయిన అభ్యర్థులు ఓటర్ల ను డబ్బులు తిరిగి ఇవ్వాలని అడగడం ఇది సాక్ష్యంగా పరిగణించి, ఓడిపోయిన ఇరువురు డబ్బులు అడిగిన అభ్యర్థులను, ఇరువురి మధ్య వర్తిత్వం కునసాగించి ఉద్రిక్తతకు దారి తీసిన వ్యక్తిని సైతం, పూర్తిస్థాయిలో విచారించి పోలీసులు నీతి నిజాయితీగా వ్యవహరించి, మళ్లీ ఇలాంటి సంఘటనలు తలెత్తకుండా, తీవ్రం కాకుండా ముందు జాగ్రత్త చర్యగా కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం పోలీసులపై ఎంతైనా ఉంది అని పలువురు పేర్కొంటున్నారు.

## తనకు తానే తగలబడ్తాండు

మనిషి అంతరిక్షంలో
అడుగుపెట్టినా
కడలి లోతులను కని పెట్టినా
అవనిపై అద్భుతాలను ఆరబోసినా
మనిషి మాత్రం ఒంటిమామిడి
చెట్టైతాండు
ఎండిపోయిన ఏటి గట్టైతాండు

పెదవులపై ప్లాస్టిక్ నవ్వులు
అంతరంగంలో ఆరని మంటలు
మనిషి పైకి గంభీరంగా కనిపించినా
లోపల తనకు తానే తగలబడ్తాండు
బతుకు కడలిలో చెలరేగిన అలలకు

శిరస్సు తెగిన కోడిపిల్ల లా
కొట్టుకుంటాండు.

గుండె చుట్టూ ముసిరిన సమస్యలను
పది మంది ముందర
పారబోయకుండా
కడుపులో పెట్టి కాల్చుకుంటాండు
పక్కోల్లు , పాలోల్లతోటి పలుకులను
పంచుకోకుండా పెదవులకు తాళం
వేస్తుండు
మనిషి ఇప్పుడు “ఇగో “ బంధంలో
ఇరుక్కొని బతుకు నావను ఈదుతున్నాడు

**-తాటిపాముల రమేశ్ (తార)**
**7981566031**



# శొంఠిని ప్రతిరోజూ నీటిలో కలిపి తాగడం..!

**మన వంటగదిలో తరచుగా కనిపించే అల్లం, ఆరోగ్యానికి ఎంతో మంచిది. అయితే, తాజా అల్లం కంటే ఎండిన అల్లం ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందని పోషకాహార నిపుణులు వెల్లడిస్తున్నారు. ఈ శొంఠిని ప్రతిరోజూ నీటిలో కలిపి తాగడం వల్ల లెక్కలేనన్ని ఆరోగ్య లాభాలు కలుగుతాయని వారు సూచిస్తున్నారు.**

ఎండిన అల్లం ముఖ్యంగా బరువు తగ్గాలనుకునేవారికి అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుంది. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీర కొవ్వును కరిగించే సామర్థ్యం దాదాపు 10 శాతం పెరుగుతుంది. ఎండిన అల్లంతో తయారు చేసిన హెర్బల్ టీ తాగడం వల్ల శరీరం దాదాపు 90 నుండి 110 కేలరీలు ఎక్కువగా బర్న్ చేస్తుందని అనేక అధ్యయనాల ఫలితాలు చూపించాయి. తద్వారా కొన్ని వారాల్లోనే 1 నుంచి 1.5 కిలోల బరువు తగ్గవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది కేలరీలను అధికంగా బర్న్ చేయడానికి కూడా తోడ్పడుతుంది.

బరువు తగ్గడమే కాకుండా, ఎండిన అల్లం నొప్పి, వికారం లాంటి సమస్యల నుంచి గణనీయమైన ఉపశమనం కలిగిస్తుంది. మైగ్రేన్ తలనొప్పిపై జరిపిన అధ్యయనాల్లో, అల్లం నొప్పి తీవ్రతను, వికారం వచ్చే ఫీలింగ్‌ను తగ్గిస్తుందని చెబుతున్నారు. మైగ్రేన్ తలనొప్పి, గర్భధారణ సంబంధిత వికారం, మోషన్ సిక్‌నెస్ లాంటివి తగ్గిస్తుంది. అల్లం ఎండినప్పుడు, అందులోని జింజరాల్స్ షోగోల్స్‌గా మారి, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను పెంచుతాయి. ఇవి శరీరంలో వేడిని ఉత్పత్తి చేసి, బ్రౌన్ ఫ్యాట్‌ను యాక్టివేట్ చేయడం ద్వారా కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. ఒక కప్పు వేడి నీటిలో అర టీస్పూన్ నుండి ఒక టీస్పూన్ ఎండు అల్లం పొడిని కలిపి ఉదయాన్నే తాగడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. అయితే ఉద యాన్నే ఎండిన అల్లం నీరు తాగడం అత్యంత ప్రయోజనకరంగా ఉంటుంది. ఉదయం దీనిని తీసుకోవడం వల్ల మెటబాలిజం పెరుగుతుంది. మైగ్రేన్లు లేదా వికారం వంటి సమస్యల కోసం అయితే, భోజనం తర్వాత కూడా ఈ నీటిని తాగవచ్చు. క్రమం తప్పకుండా శొంఠిని మీ డైలీ రొటీన్‌లో భాగం చేసుకోవడం మంచిదని చెబుతున్నారు వైద్య నిపుణులు.

ప్రభాతవన సింగిడి ప్రతి రంగుా ఓ నిజం
Singidi
మంగళవారం 23-6-2026

# ఎడిటోరియల్

Editorial

## ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ఆందోళన!

ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ఆందోళన నెలకొంది. చినుకు పడడమే కష్టంగా మారింది. నైరుత ప్రవేశించినా చుక్కనీరు చిక్కలేదు. భూములు తడవలేదు. వ్యవసాయం పూర్తిగా పడకేసింది. నదులు నోరెళ్లబెట్టాయి. భూగర్భజలాలు అడుగంటాయి. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే సాగు ఎలా ఉన్నా తాగునీటికి తీవ్ర కటకట ఏర్పడేలా ఉంది. కృష్ణా,గోదావరి నదులు వట్టిపోయాయా అన్నట్లుగా మారాయి. ఈ పాటికి గోదావరిలో ఎగువ నుంచి నీరు వచ్చేది. దీంతో సాగు సాగేదెలా అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే రైతుల కోణంలో చూస్తే పరిస్థితి అంత సులభంగా కనిపించడం లేదు. గతంలో కొన్ని ప్రత్యామ్నాయ పంటలకు మార్కెట్ అనిశ్చితి, ధరల హెచ్చుతగ్గులు, కనీస మద్దతు ధర అమలులో ఎదురైన సమస్యలు రైతుల్లో సందేహాలను పెంచుతున్నాయి. వరికి ఉన్న మార్కెట్ భరోసా ఇతర పంటలకు లేదనే భావన రైతుల్లో కనిపిస్తోంది. వ్యవసాయం కేవలం రైతు కుటుంబానికే పరిమితం కాకుండా వ్యవసాయ కూలీలు, యంత్రాల యజమానులు, రవాణా రంగం, గ్రామీణ ఉపాధితో ముడిపడి ఉండటంతో పంటల ఎంపికపై తీసుకునే నిర్ణయాలు విస్తృత ప్రభావం చూపే అవకాశం ఉంది. ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపుతున్నదని వాతావరణ శాఖ తెలియచేస్తోంది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాగే ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే ఈ పరిస్థితులు కనిపించడం వల్ల వ్యవసాయ రంగం, నీటి వనరుల నిర్వహణ, గ్రామీణ జీవనోపాధులపై ప్రభావం ఎంత మేరకు ఉంటుందన్న చర్చ సాగుతోంది. అయితే వాతావరణ పరిస్థితులు నిరంతరం మారుతుంటాయని, రాబోయే రోజుల్లో వర్షాల పరిస్థితిలో మెరుగుదల సంభవించే అవకాశాన్ని కూడా కొట్టిపారేయలేమని నిపుణులు చెబుతున్నారు. తెలంగాణ రైతాంగం ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా మృగశిర కార్తెతో పాటు ఖరీఫ్ సీజన్‌పై ఆశలు పెట్టుకుంది. జూన్ తొలి వారం నుంచే నాగలి పట్టి, నారుమళ్లు పోసి, విత్తనాలు సిద్ధం చేసుకున్న రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు. అయితే సాధారణంగా కనిపించే నైరుతి వర్షపాత చురుకుదనం ఈసారి అనేక ప్రాంతాల్లో కనిపించకపోవడంతో వ్యవసాయ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవు తోంది. వాతావరణ నిపుణులు, అంతర్జాతీయ పరిశోధనా సంస్థలు, భారత వాతావరణ శాఖ విడుదల చేస్తున్న విశ్లేషణల ప్రకారం, పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతున్నది. వాతావరణ మార్పుల కారణంగా నైరుతి రుతుపవనాల పురోగతిపై ప్రభావం చూపుతున్నాయి. భారత వాతావరణ శాఖకు సంబంధించిన గణాంకాలను ఉటంకిస్తూ ప్రచురితమైన నివేదికల ప్రకారం, వ్యాప్తంగా సుమారు 64 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి. దేశంలోని పలు రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణలోనూ వర్షాల పురోగతిపై రైతులు, వ్యవసాయ నిపుణులు, నీటివనరుల ప్రణాళికాధికారులు దృష్టి సారిస్తున్నారు. జిల్లాల వారీగా, మండలాల వారీగా పరిస్థితులు భిన్నంగా ఉండే అవకాశం ఉన్నందున స్థానిక గణాంకాలను నిరంతరం సమీక్షించాల్సిన అవసరం ఉంది. వర్షపాతం ఆలస్య మవడం వల్ల సాగు పనుల షెడ్యూల్, విత్తనాల వినియోగం, నీటి అవసరాలు, వ్యవసాయ పెట్టుబడులపై ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రకృతి ప్రభావంతో పాటు జల నిర్వహణ సామర్థ్యం, నీటి నిల్వల వినియోగం, సాగునీటి ప్రణాళికలు కూడా ప్రస్తుత పరిస్థితుల్లో చర్చకు వస్తున్నాయి. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ,



భూగర్భ జలాల పరిరక్షణ వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని మౌలిక వసతుల సమర్థ వినియోగం, రిజర్వాయర్ల నిర్వహణ, నీటి పంపిణీ వ్యవస్థల మెరుగుదల వంటి అంశాలు కూడా చర్చలో ఉన్నాయి. అయితే ఈ అంశాలపై సాంకేతిక, ఆర్థిక, పరిపాలనా కోణాలను సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత పరిస్థితి ఒకవైపు వాతావరణ ప్రభావాన్ని గుర్తు చేస్తే, మరోవైపు నీటి వనరుల దీర్ఘకాలిక నిర్వహణ ఎంత కీలకమో కూడా స్పష్టం చేస్తోంది. వర్షాలు ఆలస్యమవడం, సాధారణ స్థాయిలో లేకపోవడం వంటి పరిస్థితులు కొత్తవి కావు. అయితే వాతావరణ మార్పుల ప్రభావం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ముందస్తు ప్రణాళిక, శాస్త్రీయ వ్యవసాయం, సమర్థవంతమైన జల నిర్వహణ మరింత కీలకంగా మారాయి. ప్రభుత్వం, వాతావరణ నిపుణులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతు సంఘాలు, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తే ప్రస్తుత సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. రైతులకు సమయానుకూల సమాచారం, పంటలపై శాస్త్రీయ మార్గదర్శకాలు, నీటి వనరుల సమర్థ వినియోగం వంటి అంశాలు రాబోయే రోజుల్లో కీలకపాత్ర పోషించనున్నాయి. ప్రకృతి సవాళ్లను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాకపోయినా, వాటి ప్రభావాన్ని తగ్గించే ముందస్తు చర్యలు మాత్రం మన చేతుల్లోనే ఉన్నాయి. అందుకే ఆందోళన కంటే అప్రమత్తతకు, విమర్శల కంటే కార్యాచరణకు, నిరాశ కంటే ముందుచూపుకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది. నీటి లభ్యతపై అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరం ఉండే పొద్దుతిరుగుడు, పత్తి, మొక్కజొన్న, ఉల్లి వంటి ప్రత్యామ్నాయ పంటలను పరిశీలించాలని ప్రభుత్వం సూచిస్తోంది. పరిమిత నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ సూచనలు చేస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.



## ఖతార్ గ్యాస్ క్షేత్రంలో భారీ పేలుడు

### 54మందికి తీవ్ర గాయాలు..18మంది ఆచూకీ గల్లంతు

**ఖతార్,జూన్22(సింగిడి):** ప్రపంచ గ్యాస్ వాణిజ్యానికి ఆయువుపట్టు వంటి ఖతార్ రస్ లఫాన్ క్షేత్రంలో బర్జాన్ ప్లాంట్‌లో ఆదివారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 54 మంది గాయపడగా.. 18మంది జాడ గల్లంతైంది. ఈ పేలుడుతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అయితే పేలుడుకు గల కారణాలు తెలియాల్సి ఉంది. అలాగే ప్రాణనష్టంపై వివరాలు అందాల్సి ఉంది. వాస్తవానికి ఇరాన్–అమెరికా యుద్ధం వేళ ఐఆర్‌జీసీ దళాలు ఈ గ్యాస్ క్షేత్రాన్ని లక్ష్యంగా చేసుకొని భారీగా దాడులు చేశాయి. దీంతో గ్యాస్ ప్లాంట్ దెబ్బతిని భారీగా ఉత్పత్తి సామర్థ్యం పడిపోయింది. కొన్నాళ్ల క్రితమే ఇరాన్–అమెరికా మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో గ్యాస్ ఉత్పత్తి తిరిగి ప్రారంభించేందుకు ఖతార్ చర్యలు చేపట్టింది. ఖతార్ రాజధాని దోహాకు ఈశాన్యంగా 80 కిలోమీటర్ల దూరంలో పర్షియన్ గల్ఫ్ తీరంలో



రస్ లఫాన్ నగరం ఉంది. భౌగోళికంగా వ్యూహాత్మక ప్రదేశంలో ఉండటంతో ఇది ఆసియా, ఐరోపా ఎగుమతులకు అత్యంత అనువైన ప్రదేశం. ఇక్కడి నుంచి గ్యాస్ దాదాపు 30 దేశాలకు పైగా ఎగుమతి అవుతోంది. వీటిల్లో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన జపాన్, దక్షిణ కొరియా, భారత్, ఐరోపా సమాఖ్య, చైనా వంటి దేశాలు ఉన్నాయి.
భారత ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో ఖతార్ నుంచి 40–47శాతం వరకు హర్మూజ్ జలసంధి దాటుకొని వస్తున్నాయి. ఈ గ్యాస్ క్షేత్రాన్ని ఖతార్ ఎనర్జీనే నిర్వహిస్తుంది. భారత్–ఖతార్ మధ్య 2024లో 78 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందం జరిగింది. దీని ప్రకారం 2028 నుంచి 20 ఏళ్లపాటు ఏటా 7.5 మిలియన్ టన్నుల ఎల్ఎన్‌జీ సరఫరా చేయాల్సి ఉంటుంది. ఖతార్ ఎల్ఎన్‌జీ భారత్‌లో విద్యుత్తు, ఎరువుల ఉత్పత్తి, పరిశ్రమలు, గృహోపయోగానికి చాలా కీలకం. అమెరికా, ఆఫ్రికాతో పోల్చుకొంటే ఇక్కడి నుంచి భారత్‌కు గ్యాస్ తరలించడం చాలా చౌక.

## క్షణికావేశమే మరణశాసనం కాకూడదు

పత్రిక తెరిచినా, టీవీ పెట్టినా ఒకటే వార్తలు -- అప్పుల బాధతో తండ్రి పిల్లలను చంపి తానూ ఆత్మహత్య చేసుకున్నాడు, చిన్న గొడవకు భర్త భార్యను హత్య చేశాడు, మనస్పర్థలకు తల్లి ఉరేసుకుంది. ఇవి కేవలం నేర వార్తలు కావు. ఇవి సమాజం లోపల కురుస్తున్న నిశ్శబ్ద విషాదం. క్షణికావేశం, మానసిక ఒత్తిడి, మానవతా విలువల పతనం కలిసి కుటుంబాలను కూల్చేస్తున్నాయి. దీనికి అడ్డుకట్ట వేయాలంటే ప్రభుత్వం, సమాజం, వ్యక్తి -- ముగ్గురూ కలిసి పని చేయాలి.

**సమస్య మూలం ఎక్కడ?**

మొదటిది మానసిక ఒత్తిడి. ఉద్యోగ భద్రత లేకపోవడం, అప్పులు, సోషల్ మీడియాలో ఇతరుల జీవితంతో పోల్చుకోవడం వల్ల అసంతృప్తి పెరుగుతోంది. మనిషి మాట్లాడే మనిషి లేక ఒంటరవుతున్నాడు.
రెండోది సహనం లోపం. చిన్న మాటకే కోపం, కోపానికి హింస. మాట్లాడుకుని పరిష్కరించుకోవడం కంటే, తీర్పు చెప్పేయడం అలవాటైంది. మూడోది కుటుంబ వ్యవస్థ బలహీనపడడం. ఉమ్మడి కుటుంబాలు విడిపోయి న్యూక్లియర్ కుటుంబాలు అయ్యాయి. సమస్య వచ్చినప్పుడు అనుభవజ్ఞుల సలహా తీసుకునే వ్యవస్థ లేదు.
నాలుగోది మీడియా ప్రభావం. ప్రతీకారం, హింసను హీరోయిజంగా చూపడం, ఆత్మహత్యను మార్గంగా చూపడం వల్ల యువతలో తప్పుడు అభిప్రాయాలు ఏర్పడుతున్నాయి.

ప్రభుత్వం ఏం చేయాలి?

పోలీస్, చట్టం ఒక్కటే సరిపోదు. నివారణకు మానసిక ఆరోగ్యం మీద పెట్టుబడి పెట్టాలి. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కౌన్సెలర్‌ను నియమించాలి. స్కూళ్లు, కాలేజీల్లో "మానసిక ఆరోగ్య మూలలు" ఏర్పాటు చేయాలి. 14416 -- ఎవశ్రీవ హీూచీూూ, 181 -- మహిళా హెల్ప్‌లైన్ లాంటి ఉచిత నంబర్లను ప్రతి పంచాయతీ, బస్టాండ్, ప్రభుత్వ కార్యాలయంలో రాయాలి.
ఆత్మహత్య వార్తలను మీడియా సంచలనంగా చూపకూడదు. పద్ధతి, ప్రదేశం వివరించకుండా, సహాయం తీసుకోవాల్సిన మార్గాలు చూపాలి. అప్పుల బాధతో ఆత్మహత్యలు ఎక్కువ కాబట్టి, బ్యాంకులు రుణగ్రహీతలకు కౌన్సెలింగ్ ఇవ్వాలి. వసూళ్ల కోసం బెదిరింపులు నిషేధించాలి.

సమాజంలో పెద్దలు, సంఘ సంస్కర్తలు ఏం చేయాలి?

చట్టం కంటే ముందు మనిషి మారాలి. ఊళ్లో పెద్దలు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, డాక్టర్లు నెలకోసారి "కుటుంబ సంబంధాలు" మీద చర్చా వేదికలు పెట్టాలి. సమస్యలు బయటపెట్టుకునే వేదిక ఇవ్వాలి. మహిళా సంఘాలు, యువజన సంఘాలు కుటుంబ గొడవలు పెద్దవి కాకముందే జోక్యం చేసుకోవాలి. మతం పేరుతో కాదు, మానవత్వం పేరుతో నైతిక విలువలను చెప్పాలి. "కోపం క్షణికం, పశ్చాత్తాపం జీవితాంతం" అనే సందేశం పిల్లల నుంచే మొదలవ్వాలి. ఆత్మహత్య చేసుకోకుండా బతికి బట్టకట్టిన వారిని, కుటుంబ కలహాలను పరిష్కరించుకున్న వారిని సమాజం ముందు ఆదర్శంగా నిలబెట్టాలి. నెగిటివ్ వార్తలకు బదులు పాజిటివ్ కథలు ప్రచారం చేయాలి.


వ్యక్తిగతంగా మనం ఏం చేయగలం?

పెద్ద మార్పు చిన్న చిన్న అడుగులతోనే మొదలవుతుంది.
ఎవరైనా మనసు విప్పి మాట్లాడాలనుకుంటే 10 నిమిషాలు కేటాయించండి. తీర్పు చెప్పకండి, వినండి. మానసికంగా కుంగిపోతున్నప్పుడు స్నేహితుడికి, కుటుంబ సభ్యుడికి, కౌన్సెలర్‌కు చెప్పండి. 14416కి కాల్ చేయండి. సాయం అడగడం బలహీనత కాదు, ధైర్యం.
సోషల్ మీడియాను తెలివిగా వాడండి. ఇతరుల జీవితంతో మీ జీవితాన్ని పోల్చుకోవడం మానేయండి. స్క్రీన్ టైం తగ్గించండి. భార్యాభర్తలు, తల్లిదండ్రులు, పిల్లలు -- అందరూ తప్పులు చేస్తారు. క్షమించడం నేర్చుకోండి. క్షమించడం బలహీనత కాదు, బలం.

క్షణికావేశంలో తీసుకునే నిర్ణయం జీవితాన్ని, ఇతరుల జీవితాలను శాశ్వతంగా మారుస్తుంది. చచ్చిపోయిన తర్వాత పశ్చాత్తాపపడేది ఎవరూ ఉండరు. ప్రభుత్వం వ్యవస్థను సరిచేయాలి. పెద్దలు మార్గం చూపాలి. సంఘం చైతన్యం తేవాలి. కానీ మొదటి అడుగు మన నుంచే మొదలవ్వాలి.
ఒక కుటుంబం కాపాడబడితే, ఒక సమాజం నిలబడుతుంది. ఒక సమాజం నిలబడితే, దేశం నిలబడుతుంది. జీవితం విలువైనది. మాట్లాడండి, వినండి, సహాయం అడగండి. ఒంటరిగా కాదు, కలిసి బతుకుదాం.

**సహాయం కోసం:**

14416 -- Tele MANAS,
181 -- మహిళా హెల్ప్‌లైన్,
1098 -- పిల్లల హెల్ప్‌లైన్
వాడుకోవాలి.



**ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్**
**ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9440287170.**

## వితంతువులకు గౌరవం, న్యాయం, ఆర్ధిక స్వావలంబన కల్పించలేని !

(23 జూన్ "అంతర్జాతీయ వితంతువుల దినం" సందర్భంగా)

అత్యాధునిక ఏఐ యుగంలో కూడా వితంతువుల పట్ల అమానవీయ వివక్ష కొనసాగుతోంది. వితంతువులు కూడా సాధారణ మానవులే అని, విధి విధించిన శాపంగా వారు తమ భర్తను కోల్పోయి, దుఃఖసాగరం మునిగినప్పటికీ, వారు చేసిన తప్పు ఏమీ లేదని తెలిసినా, ఈ పౌర సమాజం వితంతువును రెండవ శ్రేణి మహిళగా చూడడం, అడుగడుగునా ఆమెను అవమానపరచడం చూస్తున్నాం, నిశ్శబ్దంగా మన పని మనం చేస్తూ పోతున్నాం. మన ఇంట్లో వితంతువు ఉన్నట్లయితే, దురదృష్టవశాత్తు మన అమ్మే అయినా, మనం తనకు తగు ప్రాధాన్యం ఇవ్వకుండా, సంఘ బహిష్కరణ చేసినట్లుగా, పలు శుభకార్యాల్లో తెర వెనుక ఉండమని అవమానపరుస్తూ, నిత్యం తమను సాంప్రదాయాలు లేదా మూఢ విశ్వాసాల పేరున వేధిస్తూనే ఉన్నాం. తన అర్ధ భాగమైన జీవిత భాగస్వామిని కోల్పోయి అనంత దుఃఖంలో ఉన్న మహిళను మన ఆచార సాంప్రదాయాలు మరింత వేధించడం, అమానవీయంగా చూడడం జరుగుతుంది.

**అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం–2026:**

వితంతువుల సమస్యలను గుర్తించడం, పరిష్కారాలు చూపడం, ఆ అభాగ్యుల మానవ హక్కులను పరిరక్షించడం వంటి కార్యక్రమాల నిర్వహణకు ప్రతి ఏటా 23 జూన్ రోజున "అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం (ఇంటర్నేషనల్ విడో డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. 2026 అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం ఇతివృత్తాలుగా పౌర వ్యవస్థను బలోపేతం చేస్తూ వితంతువుల మానవ హక్కులను సంరక్షించడం నిరంతరం కొనసాగాలి. వితంతువుల సామాజిక గౌరవం, న్యాయం, విద్య, ఆర్థిక భద్రత కల్పించడం మన కనీస కర్తవ్యం అని భావించాలి. దాతృత్వ పరిధులను దాటి వితంతువులకు సహకార సంఘాల ద్వారా ఆర్థిక చేయూత ఇవ్వడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. జనన మరణాలు ప్రకృతి నియమాలని కళ్లు తెరిచి భర్తలను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో మునిగిపోయిన వితంతువులను ప్రత్యేకంగా గౌరవించకపోయినా వారితో కూడిన సమ్మిళిత జీవన విధానాన్ని మనం పాటించాలి.

**రాజారామ్ మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం వారసులం కాలేమా !**

వితంతువులకు తమ పిల్లల్ని పెంచే గురుతర బాధ్యతలు ఉంటాయని, కుటుంబానికి పెద్దగా నిలబడి తన సత్తాను చాటుకోవాలని ప్రోత్సహించడం మన కనీస కర్తవ్యం. సామాజిక అవగాహన, ఆర్థిక స్వావలంభన, సామాజిక మద్దత్తులను కల్పిస్తూ వితంతువులను దేశాభివృద్ధిలో భాగం చేద్దాం, ఆమె నుదుట ధైర్యమనే బొట్టుపెట్టి ముందుకు సాగే విధంగా చర్యలు తీసుకుందాం. మనందరం రాజారామ్ మోహన్‌రాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, కందుకూరి వీరేశలింగం పంతులు లాంటి వారసులమని రుజువు చేసుకోవడానికి వితంతువు పక్షపాతులుగా వారి జీవితాల్లో వెలుగుల్ని నింపుదాం, ఓ మహాద్భుత మహిళలుగా తీర్చిదిద్దుదాం.

వైధవ్యం ఓ శాపమని, వితంతువుల జీవితాలు నరక ద్వారాలనే నాటి భావనలను చెరిపేసి, విధవలను కూడా సాటి మహిళలుగా చూసుకుందాం, వారి ముఖాల్లో చిరునవ్వుల సింధూరాన్ని అలంకరిద్దాం. వైవిధ్యం పొందిన మహిళకు మేమున్నామనే భరోసా కల్పించడం మన కర్తవ్యం. వితంతువులు ధైర్యాన్ని కూడగట్టుకొని చాదస్తపు దురాచారాలను దూగడపడుతూ, పురుషాధిక్య సమాజంపై ధిక్కార స్వరం వినిపించాలి, అవసరమైతే అపర భద్రకాళులు కావాలి.

డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## ప్రజల కోసం పనిచేసిన ప్రజా శాస్త్రవేత్త నాయుడమ్మ



*సైన్స్ ఫలాలు సామాన్యులకు అందినప్పుడే సైన్స్ పరిశోధనలకు విలువ ఉంటుందని నాయుడమ్మ ఎప్పుడూ అంటూ ఉండేవారు. ఆయన పుట్టింది ఒక వ్యవసాయ కుటుంబము. ప్రాథమిక విద్య గ్రామ పాఠశాలలో, ఉన్నత విద్య గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో ఇంటర్మీడియట్ వరకు . కాశీ హిందూ విశ్వవిద్యాలయములో రసాయన టెక్నాలజీలో ఉన్నత విద్య మద్రాసు చర్మ టెక్నాలజీ సంస్థలో ప్రత్యేక విద్య అభ్యసించారు. అమెరికా లోని లీ హై యూనివర్సిటీలో అంతర్జాతీయ చర్మ శుద్ధి అంశం మీద డాక్టరేట్ (పి. హె. డి) డిగ్రీ పొందారు. మద్రాసు చర్మ టెక్నాలజీ సంస్థలో సామాన్య ఉద్యోగిగాచేరిఅంచెలం చెలుగా ఎదిగి డైరెక్టరు అయి 1958 నుండి 1971 వరకు సుదీర్ఘకాలము డైరెక్టరుగా చర్మపరిశోధనా సంస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్ళాడు.*

అమెరికా లోని చర్మ పరిశుభ్రం చేసే పరిశ్రమలో అఖండ పరిశోధనలు చేసి, అద్భుత విజయాలను సాధించారు. 1943–45 నడుమ కాలంలో 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెదర్ టెక్నాలజీ' (మద్రాసు) లో శాస్త్రవేత్తగా చేసిన పరిశోధనలు మేళవించగా, అమెరికా లో చేసిన పరిశోధనా కృషి ఫలవంతమైనది. తిరిగి మాతృదేశానికి వచ్చి, 1951 లో సెంట్రల్ లెదర్ రీసెర్చ్ యూనివర్సిటీలో శాస్త్రవేత్తగా చేరారు. ఎన్నో నూతన లాభదాయక ప్రణాళికలను రూపొందించి చర్మకార పరిశ్రమను అభివృద్ధి చేశారు. కేంద్ర చర్మ పరిశోధనా సంస్థనూ సాటిలేని పరిశోధనా సంస్థగా రూపొందించారు. ఈ సంస్థ జాతీయ స్థాయికి ఎదిగి పారిశ్రామిక అభివృద్ధి లోనూ, గ్రామీణ అభివృద్ధిలోనూ గణనీయమైన పాత్ర పోషించింది. అ తర్వాత ఆయన అదే సంస్థకు డైరక్టర్ గా పదోన్నతి పొందారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి పెరిగి శాస్త్ర సాంకేతిక రంగంలో ఉన్నత శిఖరాలను చేరుకొని మన దేశానికి ఖ్యాతిని ఆర్జించి పెట్టిన ప్రొఫెసర్ నాయుడమ్మలిపలు ప్రతిష్ఠాత్మక హోదాలను అందుకున్నారు. బికౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (న్యూఢిల్లీ) సంస్థకు డైరక్టరు జనరల్ గా ఉన్నారు. జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ (న్యూఢిల్లీ) కి వైస్ ఛాన్సలర్ గా ఉన్నారు. మద్రాసుయూనివర్సిటీకి గౌరవాచార్యు లుగా సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (మద్రాసు) కు డిస్టింగ్విష్ శాస్త్రవేత్తగా పలు సంస్థలలో వివిధ బాధ్యతాయుతమైన పదవులు నిర్వహించారునాయుడమ్మ ఖనిజాలు, మొక్కలు, ఆల్డిహైడ్స్ మొదలైన వాటి కలయిక నిర్మాణ శైలి రంగాలలో కూడా విశేష పరిశోధనలు చేశారు. ఇవన్నీ తోళ్ళు పదును చేసే వినూత్న ఏజంట్స్ గా వివరించి, అంతర్జాతీయ గుర్తింపును పొందారు. జన్మచేత రైతును, వృత్తిచేత అస్పృశ్యుడినిఅనిలి తమ చర్మ శాస్త్ర సాంకేతిక పరిశోధనా వృత్తిని గురించి అప్పుడప్పుడు చమత్కరించేవారు. ఈయన పరిశోధనా కృషి ఫలితంగా మన దేశపు చర్మ తయారీ వస్తువులు అనేక వాటికి విదేశాలలో విశేషమైన ఆదరణ, గిరాకీ ఏర్పడ్డాయి.



అంతేకాదు విజ్ఞాన వినిమయ కృషిలో అలీన దేశాలకు, ఇతర దేశాలకూ మధ్య రమణీయ సేతువుగా రూపొందారు. ప్రారంభం నుంచి మద్రాసు సి. ఆర్ ఆర్. ఐ లో సన్నిహిత సంబంధాలు పెంచుకున్నారు. దాని అభివృద్ధికి అహ రహం శ్రమించారు. సంస్థ లోని వివిధ ప్రయోగ శాలలకు నూతన రూపు రేఖలు దిద్దారు. నూతన లాబరేటరీలను ప్రణాళికలను వేసి, డిజైన్ రూపకల్పన చేసి, స్థాపించజేశారు. అత్యాధునిక శైలిలో తోళ్ళ పదునుకు, శుద్ధికి పైలట్ ప్లాంట్ లను దేశ స్థాయిలో తొలిసాగిగా నెలకొల్పడానికి దోహదపడ్డారు. లెదర్ సైన్స్ మాసపత్రికకు చాలాకాలం సంపాద కులుగా ఉన్నారు. ఈయన 1975 లో ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ, ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, ఇండియన్ స్టాండర్డ్ ఇన్‌స్టిట్యూట్ సంస్థల ఫెలోషిప్ లను అందుకుని పరిశోధనలలో అగ్రగామిగా భాసిల్లారు. దేశ, విదేశ ప్రఖ్యాత సంస్థలలో గౌరవ సభ్యత్వాన్ని అందుకు న్నారు. అమెరికన్ లెదర్ కెమిస్ట్స్ అసోషియేషన్, ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ లెదర్ ట్రేడ్ కెమిస్ట్స్, సొసైటీ ఆఫ్ లెదర్ ట్రేడ్ కెమిస్ట్స్ (బ్రిటన్) మొ.. సంస్థలలో గౌరవ సభ్యులుగా ఉన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమిస్ట్సు, అసోషి యేషన్ ఆఫ్ లెదర్ కెమిస్ట్స్ మొదలగు ప్రసిద్ధి చెందిన సంస్థలకు అధ్యక్షులుగా వ్యవహరించారు. ఇంటువంటి ఘనతరమైన హోదాలను నిర్వహించి నప్పటికీ, సమావేశాలలో ఇతర సభలలో అపరిచి తులతో సందర్భవశాత్తు "నా పేరు నాయుడమ్మ అంటారండీ" అని అతి సాధారణంగా తనను తాను పరిచయం చేసుకునేవారు. ఈయన లోని నిశిత మేధా శక్తిని, నిరాడంబరతను గుర్తించిన నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఈయనను రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారుగా నియమించి గౌరవించారు. ఆ తర్వాత గద్దెనెక్కిన రాష్ట్ర ముఖ్యమంత్రులు కూడా ఈయనను గౌరవ పదవిలో కొనసాగిస్తూ ఈయన పరిణతను, సుదీర్ఘ అనుభవ సారాన్నివినియోగించు కున్నారు. తమిళనాడు ప్రభుత్వానికి కూడా గౌరవ సలహాదారుగా ఉన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా, లిసైన్స్, టెక్నాలజీలను ఉపయోగించి, వెనుకబాటుతనాన్ని రూపుమాపేందుకు వెనుకబడిన జిల్లాల దత్తత కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అనూహ్యంగా సత్ఫలితాలను సాధించిన ఈ కార్యశీలి పలు విశిష్ట గౌరవాలు అందుకున్నారు. చదువులు ముగించుకొని ఉద్యోగాలలో ప్రవేశించిన తర్వాత కాస్త మంచి జీతమే వస్తుందను కోగానే సంవత్సరములో ఒక నెలజీతం అందుబాటులో ఉన్న పేద విద్యార్థులకు కేటాయించారు. ఈ సహాయమును దానంగా పరిగణించనూలేదు. తాను సహకరిస్తున్నట్లుగా అన్యులెవరికీ తెలియకుండా గుప్తంగా అందిస్తూ వచ్చారు. ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయానికి వైస్–ఛాన్సలరుగా, భారత శాస్త్ర సాంకేతిక పరిశోధనా సంస్థకు డైరెక్టరు జనరల్ గా పనిచేసి పేరుప్రఖ్యాతులు పొందారు . 1965 లో ఎం.ఎస్. యూనివర్సిటీ (వడోదర) వారు డాక్టర్ కె.జి.నాయక్ గోల్డ్ మెడల్ ప్రదానం చేశారు. 1971 లో భారత ప్రభుత్వము నుండి పద్మశ్రీ పురస్కారము, రాజలక్ష్మీ సంస్థనుండి శ్రీ రాజా లక్ష్మీ పురస్కారం పొందాడు. ఎన్నో జాతీయ, అంతర్జాతీయ శాస్త్ర సంస్థలలో సభ్యులుగా ఉన్నాడు. 1985 జూన్ 23 న మాంట్రియల్లో జరిగిన ఒక సదస్సులో పాల్గొని స్వదేశం తిరిగి వస్తుండగా విమానం ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు . ప్రజల కోసం పని చేసిన శాస్త్రవేత్తగా ఆయన పేరు పొందారు. వారి సేవలను స్మరించుకుందాం.

–కామిడి సతీష్ రెడ్డి
భూపాల్‌పల్లి జిల్లా
9848445134

**జూన్ 23 న యలపర్తి నాయుడమ్మ వర్ధంతి సందర్భంగా**

## 20 ఏళ్ల సమస్యకు పరిష్కార దిశగా అడుగు

### చింతకుంటలో విద్యుత్ సౌకర్యం కోసం వినతి



**అశ్వాపురం, సింగిడి:** మల్లెల మడుగు సర్పంచ్ మచ్చా నరసింహారావు ఆధ్వర్యంలో చింతకుంట ఆవాస ప్రాంతానికి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఐటీడీఏ ఏపీవోను కలిసి వినతిపత్రం సమర్పించారు. గత 20 ఏళ్లుగా వలస ఆదివాసీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కుటుంబాలు ఈ ప్రాంతంలో నివసిస్తున్నప్పటికీ కనీస వసతులు అందలేదని తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో రాత్రివేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. చీకటి కారణంగా పాములు, తేళ్లు వంటి విష కీటకాల భయం పెరిగి, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల ముప్పు ఉందని వివరించారు. ఈ సమస్యకు శాశ్వతపరిష్కారం కోసం విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ప్రతి ఇంటికీ కనెక్షన్ కల్పించాలని కోరారు. ఒక నెలలోగా అవసరమైన చర్యలు తీసుకుని విద్యుత్ సౌకర్యం అందించేలా కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. ప్రజలు సురక్షితంగా, సౌకర్యాలతో జీవించాలనే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుము పెద వీర రాఘవులు, మాజీ ఎంపీటీసీ బేతం రామకృష్ణ, బచు రమణ, మనది వెంకన్న, బరాజ్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురం వైద్యశాల సేవలు

### గ్రామాలకు తుర్రంవారి గూడెంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం



**అశ్వాపురం, సింగిడి:** మండల పరిధిలోని తుర్రంవారి గూడెం గ్రామ పంచాయతీలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని అశ్వాపురం ప్రాథమిక వైద్యశాల వైద్యులు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో రక్తపరీక్షలు, బీపీ, షుగర్ తనిఖీలు తదితర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ముఖ్యంగా 40 ఏళ్లకు పైబడిన వారు ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. వేసవికాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, తాగునీరు ఎక్కువగా తీసుకోవాలని, వైద్యుల సూచనలు అనుసరించాలని అవగాహన కల్పించారు. శిబిరాన్ని సర్పంచ్ కుంజ జానకి, ఉపసర్పంచ్ ధరావత్ హార్య నాయక్, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ సందర్శించి పరిశీలించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. ఉపసర్పంచ్ గ్రామంలో పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగుతున్నాయని, ఇళ్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ (ఎంఎల్ హెచ్ పి) షారోన్, (ఏఎన్ఎం) శాంతమ్మ, ఆశా లలిత, వార్డు సభ్యులు భూక్యా కాళిదాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభించిన గోలి శ్రీనివాసరెడ్డి



**కల్వకుర్తి, సింగిడి:** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని మంగళవారం రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కొత్త కార్యాలయం ప్రారంభం, బీఆర్ఎస్ పార్టీకి ప్రాంతీయ స్థాయిలో మరింత బలం చేకూర్చడంలో దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా స్థానిక ప్రజలకు మరింత సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. పార్టీ నాయకత్వం యొక్క సంకల్పం, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు తోడ్పడుతుందన్నారు. పార్టీ కార్యాలయం ప్రారంభం ద్వారా స్థానిక ప్రజల్లో పార్టీ పట్ల ఉత్సాహం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, కల్వకుర్తి మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగం విజయ్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగులు నాయక్, శేఖర్ ముదిరాజ్, చంద్రమౌహన్ రెడ్డి, జోగయ్య, నిరంజన్, లింగం ముదిరాజ్, అంజి మాస్టర్, నర్సింహా, శ్రీనివాసులు, సాయిబాబు, శేఖర్, ప్రవీణ్, ఆనంద్, హన్మంత్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, రాములు, అశోక్, ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు ప్రచార రథం ప్రారంభం

### చట్టరీత్యా బాల్యవివాహాలు నేరం.. సమాచారం అందించాలి: సర్పంచ్ మంద సుజాత



**నల్లబెల్లి, సింగిడి:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో రుద్రగూడెం గ్రామంలో మంగళవారం బాల్యవివాహాల నిర్మూలనపై అవగా హన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ప్రచార రథాన్ని ఘనంగా ప్రారంభించారు. మహిళా శిశు సంక్షేమ శాఖతో పాటు(జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్) షేర్ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబ డింది. గ్రామ సర్పంచ్ మంద సుజాత రాజిరెడ్డి, పెసరు రాణి గోవర్ధన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంద సుజాత మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. బాలికల భవిష్యత్తును దెబ్బతీసే ఈ సామాజిక కుశీలను పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి గ్రామస్థుడిపై ఉందన్నారు. బాలికల పుట్టిన తేదీలను మార్చిడి చేసి వివాహాలు జరిపించే ప్రయత్నాలు జరిగితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా సంఘాలు, యువత సంఘాలు కలిసి కట్టుగా పని చేస్తే బాల్యవివాహాలను అరికట్టడం, సాధ్యమవు తుందని పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన అవగాహన సమావేశంలో బాల్యవివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భద్రతపై కలిగే ప్రతికూల ప్రభావాలను వివరించారు. బాల్యవివాహాలు కారణంగా బాలికలు విద్యాభ్యాసాన్ని మధ్యలోనే నిలిపివేయాల్సి వస్తుందని, తల్లితన బాధ్యతలను చిన్న వయసులోనే మోసే పరిస్థితి వస్తుందని తెలిపారు. అందుకే ప్రతి కుటుంబం తమ కుమార్తెల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షేర్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ టీ. శిరీష, ప్రశాంతి, కల్పన, గాయత్రి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఈ ప్రచార రథం పర్యటిస్తూ బాల్యవివాహాల నిషేధ చట్టంపై విస్తృత అవగాహన కల్పించనుంది. బాలల హక్కుల పరిరక్షణలో సమాజం మొత్తం భాగస్వాములు కావాలని, బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## వేసవిలో శరీర ద్రవాల లోపం నివారణకు జాగ్రత్తలు అవసరం

### మెడికవర్ ఆసుపత్రి వైద్యులు డా. అంజలి రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో వేసవి కాలంలో డీహైడ్రేషన్ కేసులు అధికమవుతాయని డా. అంజలి రెడ్డి తెలిపారు. ఎండ తీవ్రత, అధిక చెమటలు, తగినంత ద్రవాలు తీసుకోకపోవడం వల్ల శరీరంలో నీరు, ముఖ్యమైన ఎలక్ట్రోలైట్స్ తగ్గిపోతాయని, డయేరియా వంటి వ్యాధుల సమయంలో ఇది స్పష్టంగా కనిపిస్తుందన్నారు. అయితే హిట్ స్ట్రోక్, మసిల్ క్రాంప్స్,రోజువారి పనులు, తీవ్రమైన శారీరక శ్రమ క్రీడల సమయంలో కూడా డిహైడ్రేషన్ ఏర్పడుతుందన్నారు. వేసవిలో దాహం ఎక్కువగా ఉండటం, బలహీనత, తలనిరుత్తరం, నోరు ఎండిపోవడం, మూత్రం తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే అది డీహైడ్రేషన్ సంకేతం కావచ్చన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, బయట పని చేసే వారు ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ వో) సూచించిన ఓ ఆర్ ఎస్ (ఓరల్ రిహైడ్రేషన్ సాల్ట్స్) ద్రావణం వేసవిలో శరీరానికి అవసరమైన ద్రవాలు, లవణాలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుందన్నారు. కేవలం నీరు తాగడం కాకుండా కొబ్బరి నీళ్లు, అవసరమైనప్పుడు ఓఆర్ఎస్ లేదా ఎలక్ట్రోలైట్ ద్రావణాలు తీసుకోవడం మంచిదని తెలిపారు. వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వేసవిలో రోజుకు తగినంత నీరు,ద్రవాలు తీసుకోవాలి. బయటకు వెళ్లేటప్పుడు తల కవర్ చేసుకోవాలి, ఎక్కువ ఎండలో పనులు చేయకుండా మధ్యాహ్న సమయంలో విశ్రాంతి తీసుకోవాలన్నారు. విరేచనాలు, వాంతులు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని, చిన్నపిల్లలు, వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ ఇవ్వాలన్నారు. వేసవి కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే సమయానికి సరైన జాగ్రత్తలు తీసుకోవాలని డా. అంజలి రెడ్డి సూచించారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

### రసాయన వ్యవసాయం భూమి సారాన్ని తగ్గిస్తుంది: జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ





**నల్లబెల్లి, (సింగిడి:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో కొండాపూర్, క్రమంలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకం నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్ (జాతీయ ప్రకృతి వ్యవసాయం మిషన్)లో భాగంగా గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి కె. అనురాధ హాజరై రైతులకు మార్గనిర్దేశనం చేశారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుమందులు అధికంగా వినియోగించడం వల్ల భూమిలోని పోషకాలు తగ్గిపోతున్నాయని, నేల సారం క్రమంగా క్షీణిస్తోందని పేర్కొన్నారు. దీని ఫలితంగా భవిష్యత్తులో దిగుబడులు తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సహజ వనరులను సంరక్షిస్తూ, తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందేందుకు ప్రకృతి వ్యవసాయం ఉత్తమ మార్గమని వివరించారు. ప్రకృతి వ్యవసాయం పద్ధతులు, జీవామృతం, ఘనజీవామృతం, బీజా మృతం వంటి సేంద్రియ ద్రావణాల తయారీ విధానం, వాటి ప్రయోజనాలు, పంటల ఆరోగ్య సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను క్షేత్రస్థా యిలో ప్రదర్శన ద్వారా వివరించారు. రైతులు రసాయన వ్యవసాయం నుండి క్రమంగా ప్రకృతి వ్యవసాయం వైపు మారాలని సూచించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కొండాపూర్, గోవిందపూర్ గ్రామాలను ఎంపిక చేసి ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. అనంతరం నల్లబెల్లి ప్రాథమిక సహకార సంఘాన్ని సందర్శించి యూరియా నిల్వలు, స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ యాప్ వినియోగంపై డీలర్‌ను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడి ఎరువుల లభ్యత, యాప్ వినియోగంలో ఎదురవుతున్న సమస్యలపై అభిప్రాయాలు సేకరించారు. ఎరువుల సరఫరా పారదర్శకంగా ఉండేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి రజిత బన్న, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు), సహకార సంఘ ప్రతినిధులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో జ్ఞానోదయ విద్యార్థుల సత్తా...



**మెట్‌పల్లి, (సింగిడి):** శాతవాహన విశ్వవిద్యాలయం విడుదల చేసిన డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో జ్ఞానోదయ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. వివిధ విభాగాల్లో ఉన్నత జీపీఏలు సాధించి యూనివర్సిటీ స్థాయిలో విశిష్ట స్థానం సంపాదించారు. బి.ఏ విభాగంలో అస్ర మహీన్ 9.80 జీపీఏ.సాధించి యూనివర్సిటీ స్థాయిలో మొదటి ర్యాంక్‌ను దక్కించుకుంది. ఏంపిసిఎస్. విభాగంలో అబ్బాడి రజిత 9.60 జీపిఏ సాధించగా, బీకాం. విభాగంలో ముత్యాల భూమిక 9.48 జిపిఏ, మాలేపు రాఘవి 9.24 జిపిఏ, జుఫిసా మహెక్ 9.24 జిపిఏ, ఆర్మూరి ధరణి 9.08 జిపిఏ, జక్కని మనోజ్ఞ 9.08 జిపిఏ, సాధించి ఉత్తమ ఫలితాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ శ్రీ ఇల్లెందుల శ్రీనివాస్ విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ వెంకట కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనంతగిరిలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**కోదాడ, (సింగిడి):** మాజీ ముఖ్యమంత్రి, టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట చంద్రశేఖర రావు (కేసీఆర్) జన్మదినాన్ని పురస్క రించుకుని అనంతగిరి మండలంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ శ్రీనివాస్ నాయక్, ఎండీ ఉపాధ్యక్షులు అఫ్జల్, మట్టపల్లి పుల్లయ్య గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు పందిరి వీరయ్య, ఐతన పోయిన వెంకటేశ్వర్లు, బానోతు ప్రసాద్, ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్యాబోస్, తీపురవరం సర్పంచ్ మాదాసు జ్యోతి, ధరావతు హుస్సేన్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్య రవి నాయక్, రామినేని పూర్ణచంద్రరావు, ధనవంత్ రెడ్డి, గరిడేపల్లి సైదులు, మోజెస్, అక్బర్, లక్ష్మణ్, హరి ప్రసాద్, అజ్మీరా శీను నాయక్, రామారావు, కస్సు యాకూబ్, ఉప సర్పంచ్ దాసి నాగరాజ్, కంటూ శ్రీకాంత్, భూక్యా రామ్చంద్ నాయక్, గురవయ్య, వార్డ్ మెంబర్ ప్రవీణ్, అనిల్ గొంద్రియల తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్ర సాధనలో కేసీఆర్ కీలక పాత్ర



**భీమదేవరపల్లి, సింగిడి:** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవ రపల్లి మండలం ముల్కనూర్ గ్రామ అంబేద్కర్ కూడలి వద్ద మంగళవారం తెలం గాణ తొలి ముఖ్యమంత్రి, స్వరాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను పార్టీ మండల అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హనుమకొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్స రాలు గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రానున్న రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కుల అనిత రమేష్, మార్పాటి మహేందర్ రెడ్డి, గట్ల నర్సింగాపూర్ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

### ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు ద్రోహం చేసిన

## రాజకీయ పార్టీలు

### ఆర్యవైశ్యులపై అక్రమ కేసులు పెట్టడం తగదు



**కల్వకుర్తి, (సింగిడి):** మున్సిపాలిటీ ఎన్నికలలో, ఎన్నికల అనంతరం కల్వకుర్తి నియోజకవర్గంలో వివిధ రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యులకు తీరని ద్రోహం చేయడంతో పాటు అక్రమంగా కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మని ఆర్యవైశ్య మహాసభ మండల శాఖ అధ్యక్షుడు గంధం ప్రసాద్, మాజీ అధ్యక్షుడు శివాల యం శ్రీనివాస్‌లు అన్నారు. మంగళవారం కల్వకుర్తిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికలలో ఏ ఒక్క రాజకీయ పార్టీ ఆర్యవైశ్యులకు అవకాశం ఇవ్వలే దని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమనగల్లు మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆర్ఎస్ 8 స్థానాలలో విజయకేతనం ఎగురవేసింది. ఆపార్టీకి చెందిన పాపిశెట్టి రాముకు చైర్మన్ పదవి ఖరారు చేశారు. దీంతో క్షుద్ర రాజకీయాలకు తెరలేపి కుట్రపూరితంగా వ్యవహరిస్తూ కాం గ్రెస్, బిజెపి పార్టీలు చేతులు కలిపి చైర్మన్ పదవి ఆర్యవైశ్యునికి రాకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ఇదంతా ఒక ఎత్తైతే ఆగ్రహంతో కొంతమంది కార్యకర్తలు చేసిన పనిని ఉప్పల వెంకటేష్, పాపిశెట్టి రాముకు అంటగట్టి వారిపై అక్రమంగా కేసులు నమోదు చేయడాని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. వెంటనే అక్రమ కేసు లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులను నిరసిస్తూ బుధవారం కల్వకుర్తి పట్టణంలోని వ్యాపార వాణిజ్య సము దాయాల బంద్ కు పిలుపునిస్తున్నట్లు వారు తెలిపారు. ఆర్యవైశ్యులను ఇబ్బందులు గురి చేస్తే రాబోయే రోజుల్లో మరిన్ని ఆందోళ నలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు దొంతు శ్రీనివాసులు, నర్సింహులు గుప్తా, పూరి రమేష్ ,దాచేపల్లి మనోహర్, సామల నరసింహ, దాచేపల్లి తిరుపతయ్య, గణేష్, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

### తిమ్మాపూర్‌ను మోడల్ గ్రామంలో

## ఎన్నుకున్న డిగ్రీ విద్యార్థులు

### జాతీయ సేవా పథకంలో అన్ని విధాలుగా సహకరిస్తాం...



**ఆర్మూర్, సింగిడి:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామపం చాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ పుప్పల నరేష్ అధ్యక్షతన, ఉప సర్పంచ్ తుపాకుల సదానంద్ గౌడ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో, మంగళవారం రోజున మోర్తాడ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. పెద్దన్న, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డాక్టర్ మర్రిపల్లి భూపతి, ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం విద్యా ర్థులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పుప్పల నరేష్, ఉప సర్పంచ్ తుపాకుల సదానంద్ గౌడ్ , మాట్లాడుతూ, డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపల్, ప్రోగ్రాం అధికారి తో పాటు, డిగ్రీ కళాశాల మోర్తాడ్ విద్యార్థులు ప్రత్యేక శీతాకాల శిబిరంలో భాగంగా తమ తిమ్మాపూర్ గ్రామాన్ని, మోడల్ గ్రామంగా జాతీయ సేవా పథకం కింద అమలు చేసేందుకు ముందుకు రావడం పట్ల స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కార్యదర్శి, కారోబార్ సైతం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడమే కాకుండా, డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం తో పాటు, జాతీయ సేవా పథకంలో భాగంగా డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల, ప్రతిరోజు తమ వంతు అన్ని విధాలుగా, జాతీయ సేవా పథకంలో తాము సైతం పాల్గొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని విధాలుగా సహకరిస్తామని తెలియజేశారు. జాతీయ సేవా పథకంలో క్లీన్ అండ్ గ్రీన్, ఉచిత వైద్య శిబిరాలు, ప్లాస్టిక్ ఏరిడి కేషన్, ప్లాంటేషన్, రోడ్లు, మురుగు కాల్వల శుభ్రత, పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదల తొలగింపు జాతీయ సేవా పథకంలో చేపట్టనున్నట్లు తెలి పారు. వైస్ ప్రిన్సిపాల్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ మర్రిపల్లి భూపతి మాట్లాడుతూ, గ్రామంలో మూఢనమ్మకాల పట్ల, డ్రగ్స్ వినియోగం పట్ల యువతకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు తుపాకుల దీపలక్ష్మి, గుపాని సత్య గంగు, చాట్ల సరిత, మేదరి లక్ష్మి, ఎం.డి. అజర్, గ్రామ పుర ప్రముఖులు, కార్యదర్శి మహిపాల్, కారోబార్ సుదర్శన్, గ్రామ ప్రజలు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం సభ్యులు, జాతీయ సేవా పథకం విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.


## శభాష్ యాదన్న: సీఎం రేవంత్‌రెడ్డి



**చేవెళ్ల,సింగిడి:** శభాష్ యాదన్న అంటూ చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్యను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చేవెళ్ల, శంకర్ పల్లి, మొయినాబాద్ మునిసిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చైర్ పర్సన్లు గా ఎన్నుకోవడం పట్ల ప్రత్యేకంగా ఎమ్మెల్యే యాదయ్య ను ప్రత్యేకంగా అభినందించి మూడు మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కాల యాదయ్య తెలిపారు.

## పోరాట పుంజం బాపు కేసీఆర్

### ఘనంగా కొత్తగూడెం తెలంగాణ భవన్‌లో కాపు సీతాలక్ష్మి నేతృత్వంలో జన్మదిన వేడుకలు







**కొత్తగూడెం, సింగిడి:** తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన జాతిపిత బాపు కేసీఆర్ జన్మదినోత్సవాన్ని కొత్తగూడెం తెలంగాణ భవన్‌లో అత్యంత ఉత్సాహభరి తంగా, భావోద్వేగ వాతావరణంలో నిర్వహించారు. కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి కేసీఆర్ ఉద్యమ గాథలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన నిరాహార దీక్షలు, ప్రజల్లో నింపిన ఆత్మవిశ్వాసం, "జై తెలంగాణ" నినాదంతో రగిలించిన ఉద్యమ జ్వాలలు, రాష్ట్రాన్ని సాధించిన దృఢ సంకల్పం.
ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ.. తెలంగాణకు రాష్ట్ర హోదా మాత్రమే కాదు, స్వాభిమానం, గౌరవం, తెగించి కొట్లాడే ధైర్యాన్ని ఇచ్చిన నాయకుడు బాపు కేసీఆర్ మాత్రమేనని భావోద్వేగంగా అన్నారు. తెలంగాణ భవన్ ఆవరణంలో మొక్క నాటి "కేసీఆర్ లాంగ్ లివ్" అంటూ నినాదాలు చేయడంతో ప్రాంగణం ఉద్యమ దశను తలపించింది. బంగారు తెలంగాణ అనే కలను నిజం చేసిన మహానేతకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆమె ఆకాంక్షించారు.
కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర నాయకులు, ఉద్యమ నేత వనమా రాఘవేందర్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ బాధవత్ శాంతి, రుక్మంగాధర్, ప్రసాద్, వేణు, బి. శ్రీను, అహ్మద్, శ్రీధర్, పూర్ణ, శ్రీకాంత్, రామాకాంత్, వైల్డ్ ఫైర్ కన్ని, పలువురు సర్పంచ్‌లు, కార్పొరేటర్లు, మహిళా నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరై బాపు కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## 23 వారాలకు జన్మించిన శిశువులను సైతం కాపాడవచ్చు

### శిశువు తల్లి గర్భంలో ఉండగానే సమస్యల గుర్తింపుతో ప్రాణ రక్షణ
### గర్భదారణ తల్లుల్లో ప్రతి నిమిషం విలువైనదే
### అవగాహన సదస్సులో హైటెక్‌సిటీ మెడికవర్ వైద్యుల వెల్లడి



**కరీంనగర్, సింగిడి:** 23వారాల్లో జన్మించిన శిశువులను కూడా కాపాడే అత్యాధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందని హైటెక్‌సిటీ మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ పిల్లల వైద్య నిపుణులు నియోనాటలిస్టు డాక్టర్ రవీందర్‌రెడ్డి, పీడియాట్రిక్ సర్జన్‌డాక్టర్ మధుమోహన్, గైనకాలజిస్టు డాక్టర్ భార్గవి వెల్లడించారు. మంగళవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. హైరిస్క్ గర్భధారణల్లో నెలలు నిండ కుండా జన్మించిన శిశువులకు ఆధునికి పరికరా లతో చేపడుతున్న నియోనాటల్ చికిత్స విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు.వైద్యుల మాట్లాడుతూ, హైరిస్క్ గర్భదారణ తల్లుల్లో ప్రతి నిమిషం విలువైనదేనని, 'గోల్డెన్ అవర్' కీలకమన్నారు. కరీంనగర్ వంటి ప్రాంతాల్లో హైరిస్క్ గర్భధారణలు, నెలలు నిండ కుండా జరిగే ప్రసవాల సందర్భాల్లో సమయాను కూలంగా ప్రత్యేక వైద్యం అందకపోవడం తల్లి, శిశువుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని తెలిపారు. ప్రతి పది మంది శిశువుల్లో ఒకరు నెలలు నిండకుండా జన్మిస్తుండగా, వీరిలో చాలామందికి జన్మించిన తొలి గంటలోనే "గోల్డెన్ అవర్" ప్రత్యేక నియోనేటల్ చికిత్స అవసరం అవుతోందన్నారు. 23-24 వారాల్లో జన్మించిన శిశువులకు ఆధునిక శ్వాస సహాయం, ఇన్ఫెక్షన్ నియంత్రణ, పోషకాహార నిర్వహణ, నిరంతర పర్యవేక్షణ అత్యంత అవసమని పేర్కొన్నారు. హైరిస్క్ గర్భధారణలను తొలిదశలోనే గుర్తించడం అత్యంత అవసరమని తెలిపారు. తీవ్రమైన రక్తహీనత, రక్తపోటు, మధుమేహం, శిశువు ఎదుగుదల లోపం వంటి సమస్యలు ప్రసవానికి ముందే సంకేతాలు చూపుతాయని చెప్పారు. గర్భధారణ సమయంలో లేదా జన్మించిన వెంటనే గుర్తించి, పుట్టుకతో శస్త్రచికిత్స అవసరమైన సమస్యలను ప్రసూతి , నియోనేటాలజిస్టు, పీడియాట్రిక్ సర్జన్ల సమన్వయంతో సురక్షితంగా చికిత్స చేయవచ్చని చెప్పారు. హైటెక్‌సిటీ మెడికవర్ ఉమెన్, చైల్డ్ హాస్పిటల్‌లో అత్యాధునిక ఎన్ఐసీయూ సదుపాయాలు, 24 గంటల నియోనేటాలజీ సేవలు, పీడియాట్రిక్ సర్జరీ, ప్రత్యేకంగా శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హై రిస్క్ గర్భధారణలు, నవజాత శిశువుల సమస్యలను తొలిదశలోనే గుర్తించి సరైన కేంద్రాలకు రిఫర్ చేస్తే చికిత్స ఫలితాలు మెరుగ్గా ఉంటాయని అన్నారు. హైరిస్క్ గర్భధారణలను తొలిదశలోనే గుర్తించడం అత్యంత అవసరమని తెలిపారు. హైటెక్‌సిటీ మెడికవర్‌లో అత్యాధునిక వైద్య సదుపాయం అందుబాటులో ఉందని తెలిపారు. కరీంనగర్ మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన సదస్సులో మార్కెటింగ్ హెడ్ కోట కర్నాకర్, హెచ్ ఆర్ మేనేజర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతనవ
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
మంగళవారం
23-6-2026

# చేవెళ్లలో భక్తిశ్రద్ధల మధ్య అన్నప్రసాద వితరణ

## మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు సేవా కార్యక్రమం

## మహాశివరాత్రి రోజున భక్తులకు సేవ చేయడం ఆనందంగా ఉంది : అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి

**చేవెళ్ల, సింగిడి:** అన్నదానం అత్యున్నత సేవ, ఆకలితో ఉన్నవారికి ఆహా రం అందించడం మానవతను నిలబెడుతుం దని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం పుష్కరిణి ప్రాంగణంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన మున్సిపల్ చైర్మన్ దేవర సమతావెంకట్ రెడ్డి, డీసీసీబీ ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, మంగలి కళ్యాణి యాదగిరి, ముడవత్ కృష్ణ నాయక్, దావల్గారి గోపాల్ రెడ్డి, దేవర (అత్తెల్లి) మనిషా అనంత్ రెడ్డి, ముడిమ్యాల్ పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి తదితరనాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భారతీయ సంస్కృతిలో అన్నాన్ని పరబ్రహ్మ స్వరూపంగా భావిస్తారని, ఇలాంటి సేవా





కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన సామాజిక సేవకుడు అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి సేవలను ప్రజాప్రతినిధులు అభినందించారు. జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ... భక్తులకు సేవ చేయడం దైవ అనుగ్రహంగా భావిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కొనసాగిస్తున్నామని చెప్పారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో ప్రసాదాన్ని స్వీకరించారు.

నాయకులు, గ్రామస్తులు సామూహికంగా పాల్గొన్న ఈ కార్యక్రమం భక్తి, సేవాభావాన్ని ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో జగన్నాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు శ్రీనాథ్ రెడ్డి, శ్రీమాన్ రెడ్డి, శ్రీనికేత్ రెడ్డి, వీహా లతో పాటు సీఐ భూపాల్ శ్రీధర్, స్థానిక నాయకులు అత్తెల్లి అనంత్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మహమ్మద్ యాసిన్, మద్దెల జంగయ్య, మహమ్మద్ జాహెద్, గుండన్నగారి వెంకట్ రెడ్డి, కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, మున్నూరు శ్రీకాంత్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# యాప్ బుకింగ్‌తో తొలిగిన ఇబ్బందులు

## డివిజన్‌కు 13.74 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ : కూసుమంచి సహాయ సంచాలకులు సతీష్..

**పాలేరు ,సింగిడి :** యూరియా పంపిణీలో ప్రభుత్వం చేపట్టిన యాప్ బుకింగ్ తో రైతులకు ఇబ్బందులు తొలిగాయని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం.సతీష్ పేర్కొన్నారు. మంగళవారం మండలం లోని నాచేపల్లి, బోదులబండ, రాజేశ్వరపురం, మోటాపురం గ్రామాలలోని ప్రాధమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘాలు, పెర్టిలైజర్స్ దుకాణాలకు ఆకస్మికంగా తనీఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. యూరియా స్టాక్ ను తనీఖీ చేశారు. స్థానికంగా ఉన్న రైతులతో మాట్లాడారు. యాప్ బుకింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పాలేరు డివిజన్ లో 68 వేల ఎకరాల వరి. 18 వేల ఎకరాలు మొక్కజోన్న,సాగులో ఉన్నట్లు తెలిపారు. ఈ రైతాంగం కు రబీ సీజన్ లో 14,685 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా. ఇప్పటి వరకు 13.74 వేల మెట్రిక్




టన్నుల యూరియా ను రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. యూరియా పంపిణీ నిరంతరం ప్రక్రియ అన్నారు. రైతులు ఆందోళన చెందనవసరం లేదన్నారు. మరో 1600 మెట్రిక్ టన్నుల యూరియా డివిజన్ వస్తే ఈ సీజన్ కు సరిపోతుందని అన్నారు. ప్రతీ సోసైటీ కి 440 బ్యాగులు అందిస్తున్నట్లు తెలిపారు. యాప్ బుకింగ్ లో ఇబ్బందులు లేకుండా ఏఈవో లు క్లస్టర్ వద్ద సిద్ధంగా ఉంటారని తెలిపారు. అదే,విధంగా దుకాణాల వద్ద వాలంటీర్ల ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యూరియా కోసం దుకాణాల వద్ద క్యూలో నిలబడకుండా. ఇంటి వద్దనే ఉండి ఫోన్లో బుక్ చేసుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవోలు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# భస్మాభిషేకంతో శ్రీవీరభద్ర స్వామికి ప్రత్యేక సేవలు

**భీమదేవరపల్లి, సింగిడి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీవీరభద్ర స్వామి దేవాలయంలో ప్రతి నెల అమావాస్య రోజున నిర్వహించే భస్మాభిషేకము మంగళవారం రోజున విశేషంగా నిర్వహించారు. స్వామివా రికి భస్మాభిషేకం, అమ్మవారికి నిత్యాహ్నిక పూజలు నిర్వహించి, రుద్ర సహిత చండీహోమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ నెల అమావాస్య మంగళవారం రావడంతో అమ్మవారిని మంగళ చండికగా కొలిచి ప్రత్యేక పూజలు చేశారు. హోమంలో పాల్గొనే భక్తులు శత్రు బాధలు, రోగాలు, రుణాల నుండి విముక్తి పొందుతారని మార్కండేయ పురాణంలోని సప్తశతి ప్రకారం సప్తశతి హవనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



దేవాలయ కార్యనిర్వహణాధికారి పి. కిషన్ రావు, అర్చకులు, సిబ్బంది మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు స్వామివారి దర్శనంతో ఆధ్యాత్మిక శాంతిని పొందారు.

# డ్రైవర్ల ఐక్యతకు నాంది బాబురావు అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక

## ఉపాధ్యక్షుడు హర్షం యాకయ్య

**నల్లబెల్లి, సింగిడి:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో మంగళవారం నిర్వహించిన డ్రైవర్ల సంఘ సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సమావేశంలో నాగంపల్లి బాబురావు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా హర్షం యాకయ్య బాధ్యతలు స్వీకరించారు. సంఘ సభ్యులు చప్పట్లతో, అభినందనలతో కొత్త కమిటీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నాగంపల్లి బాబురావు మాట్లాడుతూ డ్రైవర్ వృత్తి సమాజానికి అతి



ముఖ్యమైన సేవలలో ఒకటని పేర్కొన్నారు. ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ప్రయాణికులను సురక్షితంగా చేర్చడం డ్రైవర్ ప్రధాన బాధ్యత అని తెలిపారు. అత్యవసర



పరిస్థితుల్లో, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను ఆసుపత్రులకు తరలించ డంలో డ్రైవర్ల పాత్ర అమూల్యమని ఆయన అన్నారు. ఉపాధ్యక్షుడు హర్షం యాకయ్య మాట్లాడుతూ డ్రైవర్ల సంక్షేమం, భద్రత, గౌరవం కోసం సంఘం కృషి చేస్తుందని తెలిపారు. డ్రైవర్ల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం చర్యలు చేపడతామని చెప్పారు. డ్రైవర్ వృత్తి పట్లగౌరవభావం, పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. సమావేశంలో కార్యదర్శి అశోక్, కోశాధికారి మెరుగు రమేష్, సభ్యులు సట్ల నాగరాజు, గణేష్, తోరూర్ రాజు తదితరులు పాల్గొన్నారు. సంఘ ఐక్యతతో ముందుకు సాగి డ్రైవర్ల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశం డ్రైవర్ల ఐక్యతకు, సంక్షేమ కార్యక్రమాలకు నూతన దిశగా నిలిచింది.

## ఘనంగా బీజేవైఎం నాయకులు తాళ్ల సందీప్ గౌడ్ జన్మదిన వేడుకలు.



**చేవెళ్ల సింగిడి::** చేవెళ్ల మండల పరిధిలోని అల్లవాడ గ్రామానికి చెందిన బీజేవైఎం నాయకులు సందీప్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని, చేవెళ్ల బిజెపి జిల్లా కార్యదర్శి గూడన్న గారి వెంకట్ రెడ్డి. వెంకట్ రాం రెడ్డి . మండల అధ్యక్షుడు శ్రీకాంత్. ఉమా శంకర్ రెడ్డి. స్థానిక నాయకులతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం వారికి సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవా లని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలోరిషికేష్. జయశంకర్. భీమ్ రెడ్డి. బర్ల కృష్ణ. తిరుపతిరెడ్డి. నాగరాజు కృష్ణ. బల్ రెడ్డి. ధనుష్ రెడ్డి. శ్రీకాంత్. అమరేందర్ రెడ్డి. అఖిలేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి..

## స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్..

**పాలేరు ,సింగిడి:** ప్లాస్టిక్ రహిత గ్రామాలు గా తీర్చిదిద్దాలని స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశే ఖర్ సూచించారు. నేలకొండపల్లి మండలం లోని ఆరెగూడెం ఉన్నత పాఠశాల లో మంగళవారం వేస్ట్ టూ హెల్త్ ఎగ్జిబిషన్ కార్యక్రమం ను నిర్వహించారు. పలు పాఠశాలకు చెందిన విద్యార్థులు వ్యర్థాలతో తయారు చేసిన వస్తువులను ప్రదర్శించారు. ప్లాస్టిక్ డబ్బాలను అనేక డెకరేట్ వస్తువులు గాను అలంకరణ వస్తువులుగా డస్ట్ బిన్లు. పెన్ స్టాండ్ లు గా తయారు చేసి ప్రదర్శిం చారు. గాజు సీసాలను తిరిగి అలంకరణ వస్తువులుగా ప్రదర్శించారు. ఎలక్ట్రానిక్ వస్తువులు ఉపయోగించి ఉపయోగపడే విధంగా పరికరాలు గా తయారు చేసి అబ్బురపరిచారు. ఈ సందర్భంగా – ఆయన మాట్లాడారు. ప్లాస్టిక్ వస్తువులను



ఎలా తిరిగి ఉపయోగించవచ్చో విద్యార్థులు చేసి చూపించారని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తయారు చేయటంతో మీ వంతు పాత్ర ను పోషించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ. చలపతిరావు, ఎన్టీసీ జిల్లా కో–ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవేశ్వరావు, వెంకన్న, నాగుల్మీరా, తారా బేగం అన్నమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు

## విద్యార్థులకు స్వీట్లు పంపిణీ



**కల్వకుర్తి, సింగిడి::** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలను మంగళవారం కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊర్కొండ మండలం కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ద్యాప వీరారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఊర్కొండ మండలం ఊర్కొండపేటలోని శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో కెసిఆర్ పేరు మీద అర్చనా, అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో జాతీయ రహదారి పై కేకు కట్ చేసి టపాకాయలు కాల్చి సంబురాలు చేసుకున్నారు. తదుపరి పాఠశాల విద్యార్థులకు స్వీట్స్,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని కొనియాడారు. కేసీఆర్ తన పాలనలో రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ రైతు బంధు, రైతు భీమా వంటి పథకాల ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పించారన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ సరఫరా చేసి రైతుల అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఊర్కొండ మండల ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## కార్యకర్తలకు కేక్ తినిపించిన రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి

**కల్వకుర్తి, సింగిడి::** బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం లు హాజరై బీఆర్ఎస్ నాయకులతో కలసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతాన్ని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ఉద్యమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. కెసిఆర్ ఆలోచనలు ప్రజల కోసం చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్,



పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, బావండ్ల మధు, కల్వకుర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కౌన్సిలర్ షాహెద్, వెల్దండ మాజీ ఎంపిపీ పుట్ట రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,మాజీ వైస్ ఎంపీపీ గోవర్దన్,యంగంపల్లి సర్పంచ్ యాదగిరి రెడ్డి,పట్టణ, మండల సంబంధించిన వివిధ మాజీ కౌన్సిలర్లు,సర్పంచ్లు,మాజీ సర్పంచ్లు,వార్డు సభ్యులు, కార్యకర్తల అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బట్టాపూర్ ఊర గుట్ట కబ్జాను తిరిగి గ్రామానికి అందించాలి

## తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన గ్రామ కుల సంఘాలు

**ఆర్మూర్, సింగిడి:** బాల్కొండ నియోజకవర్గం ఏరుగట్ల మండలంలోని బట్టాపూర్ గ్రామానికి చెందిన ఊరగుట్ట వద్దగల గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమిని కొందరు అక్రమార్కులు కబ్జాకు పాల్పడి, కబ్జాదారులు అట్టి ప్రభుత్వ భూమిని, గ్రామానికి చెందిన భూమిని తమ ఆధీనంలో ఉంచుకున్నారని, అట్టి భూమికి ఎలాంటి ప్రభుత్వ పట్టాలు గాని, ఆధారాలు గాని లేవని భట్టాపూర్ గ్రామానికి చెందిన 11 కుల సంఘాల పెద్దలు సంఘ సభ్యులు, మంగళవారం రోజున గ్రామంలో బైఠాయించి, సమావేశం నిర్వహించి, గ్రామానికి చెందిన భూమిని కబ్జాదా రుల నుండి తమ గ్రామానికి చెందిన రక్షించుకో వాలని, తీర్మానం చేసి మండల కేంద్రమైన ఏర్గట్ల తాసిల్దార్ కార్యాలయానికి భట్టాపూర్ గ్రామానికి చెందిన 11 కుల సంఘాల పెద్దలు, సంఘ సభ్యులు, ఆయా కుల సంఘాల మహిళలు విచ్చేసి ఏర్గట్ల మండల తాసిల్దార్ కు 11 కుల సంఘాల వారు వినతి పత్రం అందజేశారు. అనంతరం భట్టాపూర్ గ్రామానికి చెందిన 11 కుల సంఘాల సభ్యులు మాట్లాడుతూ, గత రెండు నెలల క్రితం భట్టాపూర్ గ్రామానికి చెం దిన ఊర గుట్ట భూమి కబ్జాపై 11 కుల సం ఘాల సభ్యులు వెళ్లి పరిశీలించడం జరిగిందని, అట్టి భూమి గ్రామానికి చెందినది అని, మళ్లీ ఈరోజు సమావేశం కబ్జాకు గురైన భట్టాపూర్ గ్రామానికి



చెందిన ప్రభుత్వ భూమిలోనే 11 కుల సంఘాల సభ్యులు సమావేశం ఏర్పాటు చేసుకొని, మళ్లీ పరిశీలించి, అట్టి కబ్జాకు గురవు తున్న భూమిని, కబ్జాదారుల నుండి తొలగిం పజేసి తమ భట్టాపూర్ గ్రామానికి అందించాలని వారు ఏర్గట్ల మండల తాసిల్దార్ కు విన్నవిం చారు. కబ్జాకు గురైన భట్టాపూర్ ఊరగుట్ట భూమి స్థలంలో తమ గ్రామానికి చెందిన బర్రెలు, పశు వులు, మేకలు, గొర్రెలు, ఇతరత్రా పలు పశువులకు పక్షులకు ఉపయోగపడేందుకు, తాగునీటి సౌకర్యం అందించేందుకు ఏర్పాటుచేసిన తమ భట్టాపూర్ గ్రామ భూమి అని వారు పేర్కొంటూ తాసిల్దార్ కు విన్నవించారు. గ్రామానికి చెందిన ఊర గుట్ట భూమి స్థలం గత 30 సంవత్సరాలు క్రితం ఎలా ఉందో, ఇప్పటికీ అలాగే ఉంచామని, అక్రమార్కులు కబ్జాలకు పాల్పడుతూ ఉండడంతో భూమిని కాపాడుకునేందుకు తమ గ్రామస్తులు కలిసి నిర్ణయం మేరకు, అట్టి భట్టాపూర్ గ్రామానికి చెందిన ఊరగుట్ట ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ణయించి, కబ్జాకు గురికాకుండా కాపాడి, తమ గ్రామానికి చెందిన తమ భూమిని తమ గ్రామానికి స్వాధీనం చేయాలని గ్రామస్తులు తాసిల్దార్ కు విన్నవిస్తూ కోరారు.

## నల్లబెల్లిలో కోతుల దాడి,

# మహిళకు తీవ్ర గాయం


## ఇంట్లోకి చొరబడ్డ కోతులు, భయాందోళనలో గ్రామస్తులు

**నల్లబెల్లి, సింగిడి:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో కోతుల బెడద రోజు రోజుకు పెరుగుతూ ప్రజల్లో భయాందోళన కలిగిస్తోంది. తాజాగా జరిగిన ఘటనలో స్థానికురాలు పులి మల్లికాంబ (భర్త,సమ్మయ్య) కోతుల దాడిలో తీవ్రంగా ాయపడ్డారు. మంగళవారం ఉదయం ఆమె ఇంట్లో పనుల్లో నిమగ్నమై ఉండగా, కోతుల గుంపు అకస్మాత్తుగా ఇంట్లోకి చొరబడ్డాయి. ఒక్కసారిగా కోతులు లోపలికి రావడంతో భయపడిన మల్లికాంబ తడబడుతూ కింద పడిపోయారు. ఈ ఘటనలో ఆమె చేతికి తీవ్ర గాయం అయ్యింది. కుటుంబ సభ్యులు, పొరుగువారు వెంటనే స్పందించి ఆమెను సమీప ప్రైవేట్ వైద్యుని వద్దకు తరలించారు. ప్రస్తుతం ఆమెకు చికిత్స కొనసాగుతోంది. స్థానికుల ప్రకారం, మండల కేంద్రంలో కోతుల సంచారం గత కొంతకాలంగా అధిక మైంది. ఇళ్లపైకి ఎక్కి పైకప్పులు పాడుచేయడం, వంటగదుల్లోకి చొరబడి ఆహార పదార్థాలు చెడగొట్టడం, చిన్నారులను భయ పెట్టడం వంటి సంఘట నలు తరచూ జరుగుతున్నాయని తెలిపారు. కొన్నిసార్లు కోతులు దాడులకు కూడా



దిగడంతో పలువురు గాయపడినట్లు సమాచారం. గ్రామ స్థులు మాట్లాడుతూ, కోతుల బెడదపై ఇప్పటికే పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి కోతులను పట్టుకొని ఇతర ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు చేపట్టకపోతే పరిస్థితి మరింత విషమించే అవకాశముందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. కోతుల బెడద నుండి తమను రక్షించాలని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజలకు సేవ చేసే శక్తిని, ఆయురారోగ్యాలను మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రసాదించాలి..



**ఆర్మూర్, (సింగిడి):** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, వచ్చిన తెలం గాణను బంగారు తెలంగాణగా అభివృద్ధి పరిచేందుకు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా చేయాలనే దృఢ సంకల్పంతో బి ఆర్ ఎస్ పార్టీని ఏర్పాటు చేసి, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన మాజీ సీఎం కేసీఆర్ కు ఆ భగవంతుడు మరింత ప్రజ లకు సేవ చేసే శక్తిని, ఆయురా రోగ్యాలను ప్రసాదించాలని మోర్తాడ్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్లెడ ఏలియా, ఏరుగట్ల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఏ,రాజా పూర్ణనందం, మోర్తాడ్, ఏరుగట్ల మండలాల తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పేర్కొ న్నారు. మంగళవారం రోజున మోర్తాడ్, ఏరుగట్ల మండల కేంద్రాల్లో గల టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయాలలో మాజీ సీఎం కెసిఆర్ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని కేకును కట్ చేసి, స్వీట్లు పంచి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ,ఆనందోత్సవా ల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ జన్మ దినోత్సవ వేడుకల్లో ఆయా మండలాల్లోని టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపీ టీసీలు, జడ్పిటిసిలు, సహకార సంఘం మాజీ చైర్మన్లు, తాజా మాజీ ప్రజాప్రతిని ధులు,నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యూష కేసులో సిద్దార్థరెడ్డికి చుక్కెదురు

## నాలుగు వారాల్లో లొంగిపోవాలని సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ, సింగిడి:** సినీ నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్దార్థ రెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదు రైంది. నాలుగువారాల్లో పోలీసుల ఎదుట లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు విధించిన రెండేళ్ల శిక్షను సుప్రీం ధర్మాసనం సమర్థించింది. పోస్టుమార్టంను అన్‌ప్రొఫెషనల్‌గా నిర్వ హించారని ఉన్నతన్యాయస్థానం వ్యాఖ్యా నించింది. కాగా, 2002 ఫిబ్రవరి 23న నటి ప్రత్యూష, ఆమె ప్రియుడు సిద్దార్థ రెడ్డి కలిసి పురుగుల మందు కలిపిన కూల్ డ్రింక్ తాగడం తీవ్ర కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘట నలో ప్రత్యూష మరుసటి రోజు మర ణించగా.. సిద్దార్థ రెడ్డి చికిత్స తర్వాత కోలుకున్నాడు. ఇది ఆత్మహత్యాయత్నమా లేక ఆత్మహత్యకు ప్రేరేపించడమా అనే దానిపై వివాదం చెలరేగింది. ఇది హత్యే అని ప్రత్యూష తల్లి సరోజినీ దేవి ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు తర్వాత సిద్దార్థ రెడ్డిపై సెక్షన్ 306 కింద కేసు నమోదుఅయ్యింది. ఈక్రమంలో 2004లో సిద్దార్థ రెడ్డికి సెషన్స్ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. 2011లో హైకోర్టు.. ఈ శిక్షను రెండేళ్లకు తగ్గించి, రూ. 50,000 జరిమానా విధించింది. ఈ తీర్పుపై సిద్దార్థ రెడ్డి, ప్రత్యూష తల్లి ఇద్దరూ 2012లో సుప్రీం కోర్టులో అప్పీల్ చేశారు. హైకోర్టు విధించిన జైలుశిక్షను సవాలు చేస్తూ నిందితుడు సిద్దార్థరెడ్డి, అతడికి శిక్ష పెంచాలంటూ నటి ప్రత్యూష తల్లి సరోజిని సుప్రీం కోర్టును




ఆశ్రయించారు. 2025 నవంబర్‌లో వాదనలు విన్న సుప్రీం కోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు తుది తీర్పు ఇచ్చింది. సిద్దార్థ రెడ్డి పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మా సనం.. హైకోర్టు శిక్షను సమర్థించింది.

ప్రభాతనవ
సింగిడి
తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
మంగళవారం
23-6-2026

# వన్యప్రాణులను కాపాడుకుందాం !

ఇటీవల పెద్దపులుల జనావాసాల్లోకి వచ్చి హడలెత్తించాయి. అడపాదడపా చిరుతలు వస్తూనే ఉన్నాయి. అక్కడక్కడా ఎలుగుబంట్లు దాడి చేస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో అడవిపందులు, జింకలు పంటలపై దాడులు చేస్తున్నాయి. ఏనుగులు కూడా పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఇకపోతే కోతుల దాడికి హద్దే లేకుండా పోయింది. ఇలా ఇవన్నీ జనావాసాల్లో ఎందుకు వస్తు న్నాయో జనాలు ఆలోచించడంలేదు. ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇవన్నీ ఇలా జనావాసాల మీద పడడానికి కారణం మనమే. అడవులను, కొండలను ధ్వంసం చేసిన పాపానికి భయాన్ని అనుభవిస్తున్నాం. ఇప్పటికీ ఈ విధ్వంసం ఆగడం లేదు. ఆపాలన్న ఆలోచన రావడం లేదు. మనమే ప్రకృతిని ఇలా విధ్వంసం చేస్తూ పోతే ఇకముందు తరా లు ఇంతకు మించి దారుణాలు ఎదుర్కోక తప్పదు. వానరాలు ఊళ్లమీద పడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా సంచరించే పులులు, చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి వన్యమృగాలు ఇవాళ మన గడప వరకూ వచ్చేస్తున్నాయి. వన్య ప్రాణులు అడవి దాటి, జనారణ్యంలోకి రావడానికి ప్రధాన కారణం? మనం అడవిగా భావిస్తున్న ప్రాంతంలో అవి జీవించలేకపోవడం. వాటికి కావాల్సిన ఆహారం, నీరు సమృద్ధిగా వుంటే, అవి బిక్కుబిక్కుమంటూ రోడ్ల మీదకు రావు. మనిషిలోని నాగరిక లాభాపేక్ష వృక్ష, జంతు, పక్షి జాతుల క్షీణతకు దారితీస్తోంది. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర కీలకం. కానీ, భారతదేశంలో జనాభా విస్ఫో టనం వల్ల వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మా ణం, రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి వంటి కార్యకలా పాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా పర్యావరణ సమతుల్యత లోపిస్తోంది. వన్య మృగాలను చూసి నప్పుడు, వాటిని హింసించకుండా అధికారులకు తెలియజేసే ప్రయ త్నాలు రావాలి. గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నడపాలి. సం బంధిత ప్రభుత్వ శాఖలు సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడం, ప్రజలు ఆత్మరక్షణ చేసుకుంటూనే, హింసకు దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించడం అత్యవసరం. కేరళలో 'వన్యమృగ బీటర్లు' వంటి స్వచ్ఛంద సంఘాలు వన్య మృగాలను పట్టి, అడవుల్లో



విడిచిపెడతారు. అలాగే, సోలార్ ఫెన్సింగ్, బయోఫెన్సింగ్ వాడుతారు. వన్యప్రాణులను మన 'అతిథులు'గా చూడాలి. వాటిని తిరిగి అడవిలోకి పంపేందుకు అవ సరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అడవుల పునరుద్ధరణకు పూనుకోవాలి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పర్యావరణం పట్ల అవగాహన కలిగించాలి. మనిషిని, వన్యమృగాన్ని రక్షించే ఏకైక మార్గం?అడవులను, పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న సంగతి గుర్తించాలి. అడవులను నరికివేయడం,ఖనిజాల వెలికితీత పేరుతో కొండలను ధ్వంసం చేయడం వల్ల జరుగుతున్న దుష్పరిణామం ఇది. సహజవనరులను దోచుకోవడానికి అటవీ భూములను కట్టబెట్టడం, అభివృద్ధి పేరుతో ప్రకృతి సిద్ధమైన సహజ ఆవాసాలను, టూరిజం పేరుతో కొండలు, గుట్టలను ఛిద్రం చేయడం వంటి దుశ్చర్యల ఫలితమే ఈ ఫలితం అని గుర్తించాలి. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని అటవీ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇది కేవలం వన్యమృగాల దూకుడు మాత్రమే కాదు, మనిషి దుందుడుకు చర్యలకు ప్రతిస్పందన కూడా! అ వన్యప్రాణుల వలసకు మూల కారణం మానవాభివృద్ధి తెచ్చిన దురాశ. దేశంలో 1951లో 40.4 శాతం అటవీప్రాంతం ఉండగా, ఇప్పుడది 21.7 శాతానికి తగ్గినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులు, మైనింగ్, రోడ్లు, రియల్ ఎస్టేట్‌లు సహజ అడవులను మింగేస్తున్నాయి. దాదాపు 70 శాతం మంది భారతీయులు అడవులకు సమీపంలోనే నివసిస్తున్నారు. మనిషి- వన్యప్రాణుల సంఘర్షణ వల్ల ప్రతి సంవత్సరం 500 మందికి పైగా మరణిస్తున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతు న్నాయి.ఇది వందలాది వన్యమగాల మరణాలకూ కారణమౌతోంది. 'భూమి మనందరి ఆస్తి కాదు'. కానీ మనం అడవులను సొంత 'ఆస్తి'గా భావిస్తూ విధ్వంసానికి పాల్పడుతుండటం వల్లే ప్రకృతి తిరుగుబాటు చేస్తోంది. ఇటీవల తెలంగాణ,తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు కొన్ని రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసిందో పెద్దపులి. ఎట్టకేలకు అటవీశాఖ సిబ్బంది దానికి మత్తు ఇంక్షన్ ఇచ్చి పట్టుకున్నారు. తెలంగాణలోని జన గామ, సిద్ధిపేట జిల్లాల పరిధిలోనూ పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఇళ్లలోకి, పంట పొలాల్లోకి పులి తదితర జంతుజాలం వచ్చేస్తున్నాయి. ఏనుగులు సైతం పంట పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. నెమళ్లు వంటి అరుదైన పక్షులకూ భద్రత లేకుండాపోయింది. ఇది సహజ పర్యావరణ వ్యవస్థలను భంగపరచడంతో పాటు, జీవవైవిధ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది. ఒక చెట్టు పడిపోతే పది చెట్లను నాటడం అలవాటు చేయాలి. ఇప్పుడు దేశానికి కావాల్సింది అటవీ సంరక్షణ, ప్రకృతి విధ్వంసం ఆపడం. అడవుల నరికివేతను అరికట్టాలన్న దృఢనిర్ణయం, మానవుల నుంచి రక్షణ కల్పించడం అన్నది ఉద్యమంగా సాగాలి. ప్రకృతి మనకు ఇచ్చిన బహుమతి అడవి. మనం దాన్ని కాపాడుకోవడం ద్వారా మనలను మనం రక్షించుకోవాలి. ప్రకృతిపై మనిషికి అధికారం లేదు. బాధ్యత మాత్రమే వుంది అన్న విషయాన్ని గుర్తించాలి. అప్పుడే వన్యప్రాణులకు రక్షణ ఉంటుంది.

# దేశవ్యతిరేకశక్తులతోరాహుల్ మిలాఖత్

### విదేశీ పర్యటనల్లో ఇదే జరుగుతోంది
### కేంద్రమంత్రి కిరణ్ రిజుజు సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,సింగిడి** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత , లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్‌గాంధీకి భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. విదేశీ పర్యటనల సమయంలో విపక్షనేత వేర్పాటువాదులు, మావోయిస్టులు, అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడిదారుడు జార్జిసోరస్ లాంటి వ్యక్తులతో సమావేశమవు తున్నారని అన్నారు. దేశ వ్యతి రేక శక్తులతో చేతులు కలిపే ఆయన జాతీయ భద్రతకు చాలా ప్రమాదక రమని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. ఓజాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజిజు ఈవ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షాలు సిద్ధమ వడంపై కూడారిజిజు మాట్లాడారు. ప్రతిపక్షాలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్‌గాంధీ వారి వ్యాఖ్యలతో చర్చలకు అంతరాయం కలిగిస్తారని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూ ఆయన లాంటి ప్రతిపక్ష నేతను చూడలేదని రిజిజు విమర్శిం చారు. పార్లమెంట్ సమావేశాలు జరగనీయకూ డదనే ఉద్దేశంతో కాగితాలు విసిరేయడం, నినాదాలు చేస్తూ వాకౌట్ చేయడం వంటి చిన్న పిల్లల చర్యలు చేస్తుం టారని అసహనం వ్యక్తంచేశారు. రాహుల్‌గాంధీ ఇలా సభకు అంతరాయం కలిగించడంవల్ల ప్రజల సమస్యల గురించి మాట్లాడాలనుకునే వారికి అవకాశం దక్కట్లేదని చెప్పారు. అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని, జాతీయ ప్రయోజనాలతో రాజీ పడుతోందని ఇటీవల లోక్‌సభలో రాహుల్ ఆరోపించారు. అయితే రాహుల్ తన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని బీజేపీ పార్లమెంట్ సభ్యుడు నిషికాంత్ దూబే విమర్శించారు. ఫిబ్రవరి 12న లోక్‌సభలో రాహుల్‌కు వ్యతిరేకంగా తీర్మా



నాన్ని ప్రవేశపెట్టారు. రాహుల్ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరారు. ఈ నేపథ్యంలో రాహుల్‌పై కిరణ్ రిజిజు తాజా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నిక

### తెలంగాణలో కేఆర్ సురేశ్‌రెడ్డి, అభిషేక్ సింఘ్వీల స్థానాలు ఖాళీ
### మార్చి 16న ఎన్నికల నిర్వహణకు ఇసి రంగం సిద్ధం

**న్యూఢిల్లీ, (సింగిడి):** దేశవ్యా ప్తంగా 37 రాజ్యసభస్థానాలు ఖాళీ కాబో తున్నాయి. ఖాళీ కాబోతున్న రాజ్యసభ సీట్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం పది రాష్ట్రాల్లో సుమారు 37 రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నది. ఈ మేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్ వివరాలను విడుదల చేసింది. తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్ రెడ్డి, డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఏప్రిల్ 9న ఆ ఇద్దరి పదవీకాలం ముగియనున్నది. ఇక మహారాష్ట్ర నుంచి అత్యధికంగా ఏడు మంది రాజ్యసభ ఎంపీలు తమ పదవీకాలాన్ని ఏప్రిల్ 2వ తేదీన పూర్తి చేసుకోనున్నారు. దీంతో ఆ రాష్ట్రానికి చెందిన ఆ ఏడు స్థానాలకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. ఒడిశాలో నలుగురు , తమిళనాడులో ఆరుగురు, బెంగాల్‌లో అయిదుగురు, అస్సాంలో ముగ్గురు , బీహార్‌లో అయిదుగురు, చత్తీస్‌ఘడ్, హర్యానాల్లో ఇద్దరేసి, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకరి సీటు కోసం ఎన్నికలు నిర్వహించను న్నారు. 37 మంది రాజ్యసభ సభ్యులు ఏప్రిల్‌లో రిటైర్ కానున్నారని, వారి స్థానాలకు ఎన్నికలు నిర్వహించను న్నట్లు ఎన్నికల సంఘం బుధవారం ఓ ప్రక టనలో పేర్కొన్నది.
ఎన్నికల షెడ్యూల్‌కు చెందిన నోటిఫికేషన్ ఫిబ్రవరి 26వ తేదీన రిలీజ్ చేయనున్నారు. మార్చి 5 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు.
మార్చి 9వ వరకు దరఖాస్తులు విత్‌డ్రా చేసుకోవచ్చు.
16వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు ఓటింగ్ జరుగుతుంది. ఆ రోజే సాయంత్రం 6 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుంది.

# తెలుగు చిత్రసీమ బామ్మ నిర్మలమ్మ

## నేడు..నిర్మలమ్మ వర్ధంతి

వృద్ధ పాత్రలలో జీవం పోసిన నిర్మ లమ్మ తెలియని తెలుగు సినీ ప్రేక్ష కులు ఉండరంటే అతిశయోక్తి కాదే మో.. సినిమాల్లో ఆమెను చూడ గానే మమతానురాగాలకు ప్రతిరూ పమైన తల్లిగా,అమ్మమ్మగా,బామ్మగా, ఇంటికి పెద్ద దిక్కుగా, అందరికీ ఆత్మీయు రాలిగా అనిపిస్తుంది. నిర్మ లమైన, కరుణతో నిండిన స్త్రీమూర్తి ఆమెలో కనిపిస్తుంది. అలాంటి అరుదైన విశిష్టతను చేకూర్చుకున్న నటీమణి నిర్మలమ్మ.

నిర్మల నటించిన తొలి నాటకం ప్రేమ లీల', పద హారేళ్ల వయసులో నిర్మల అభిరుచికి తగ్గట్టుగా సక్కుబాయి' నాటకంలో నటించే అవకాశం వచ్చింది. తర్వాత పలు నాటకాల్లో తన ప్రతిభా పాటవాలను ప్రదర్శించి పలువురి ప్రశంసలు పొంద గలి గింది. రంగస్థలం మీద కేవలం నటిం చడమే కాకుండా శాస్త్రీయ సంగీ తాన్నిసైతం రాగయుక్తంగా ఆలపించే వారు. 'ఆకలి' నాటకంలో బిచ్చగత్తె పాత్రను సహజశైలిలో ధరించినం దుకు తన కళ్లు చెమ్మగిల్లాయని ప్రముఖ హిందీ నటుడు పృథ్వీ, రాజ్ కపూర్ సభాముఖంగా ఆశీర్వదిం చడం మరిచి పోలేని మధురాను భూ తిగా నిర్మల జ్ఞప్తికి తెచ్చుకునే వారు. అలాగే విశ్వనాథ సత్యనారా యణ 'వేయిపడగ' నాటకంలో గిరిజ పాత్ర అపూర్వంగా ధరించావని అభినందిం చారాయన. రంగస్థలం నుంచి ఆకాశ వాణి విజయ వాడ కేంద్రంలోను, అనేక నాటక సంస్థల్లోను, సొంతంగా ఏర్పాటు చేసిన ఉదయిని అండ్ రాఘవ కేంద్రందర్వారా నిర్మలపలు నాటకా లను ప్రదర్శించారు.
వాటిలో 'ఆకలి', 'ఆత్మవంచన', 'కరువు రోజులు 'చింతామణి', 'కన్యాశుల్కం',



'ఏకవీర', 'వేయిపడగలు' ఎన్నో ఉన్నా యి. రంగస్థలం మీద ఆకాశవాణి లోను ఆమెతో నటించిన వారిలో రామచంద్ర కాశ్యప్, కె.వి.ఎస్.కర్మ, రామన్న పంతులు, కె.విశ్వనాథ్, కె.వెంకటేశ్వరరావు తదితర ప్రముఖు లందరు ఉన్నారు. ఇక 1948లో జరిగింది. ప్రతిభ సంస్థ ఘంటసాల బల రామయ్య స్వీయ దర్శకత్వంలో 'నిర్మించిన 'గరుడ గర్వభంగం' చిత్రంతో ఆమె తొలి సారి కెమెరా ముందు నిల్చున్నారు. అప్పుడు ఆ చిత్రానికి లభించిన పారితోషికం 500రూపాయలు. ఆమె తొలి చిత్రం నుంచి వెనుతిరిగింది లేనే లేదు. సినీ నటి నిర్మలమ్మ తెలుగు చిత్రసీమలో బామ్మ పాత్రలకు ప్రాణం పోసిన సహజనటి. నిర్మలమ్మ వందలాది తెలుగు చిత్రాలలో నటించారు. క్యారె క్టర్ ఆర్టిస్టగా అనేక పాత్రలలో నటిం చిన ఆమె సహజ నటిగా గుర్తింపు పొందారు. నిర్మలమ్మ అసలు పేరు రాజమణి. స్వస్థలం కృష్ణా జిల్లా బం దరు. చిన్ననాటి నుంచి నాటకాలంటే ఆమెకు ప్రాణం. ఆదే ఆమె సినీరంగ ప్రవేశానికి ద్వారాలు తెరిచింది.

1943లో తన పదహారేళ్ల వయసులో గరుడ గర్వభంగం సినిమాలో చెలి కత్తె పాత్రలో తొలిసారి నటించారు. ఆ తరువాత సుమారు వెయ్యి సినిమాల్లో నటించారు. 3తరాలకు చెందిన నటులతో ఆమె నటించిన రికార్డు ఉంది. తన కన్నా పెద్దవారైన నాటి నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వ రరావు, యస్వీ రంగారావు ల నుంచి నేటి చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్ వరకు ఎందరో హీరోలకు బామ్మగా, అమ్మగా నటిం చారు. నిర్మలమ్మకు పందొమ్మిదేళ్ళ వయసులో జీవీ కృష్ణా రావుతో వివాహం జరిగింది. కాకినాడలో కరువు రోజులు అనే నాట కం చూసిన అలనాటి బాలీవుడ్ నటు డు పృధ్వీరాజ్ కపూర్ నిర్మలమ్మను గొప్ప నటివవుతావని చెప్పాడు. ఈ సంఘటనను నిర్మలమ్మ చాలా సందర్భాల్లో గుర్తు చేసుకునేది.
నిర్మలమ్మ ఆడపెత్తనంలో హీరోయిన్ గా చేయాల్సింది. కానీ అది కుదర్లేదు. తర్వాత ఆమె గరుడ గర్వభంగంలో హీరోయిన్ గా చేసింది కానీ అంతగా ప్రాచుర్యం పొందలేదు. కానీ ఆమెకు నటిగా పేరు తెచ్చింది మాత్రం మను షులు మారాలి అనే చిత్రం. ఆ సినిమా శతదినోత్సవాలకు వెళ్ళిన హిందీ నటుడు ప్రాణ్. నువ్వు శోభన్ బాబుకే అమ్మ కాదు. భారత్ కి మా! అని అన్నాడు. అప్పట్లో ఆయనతో నాలుగు ముక్కలు హిందీలో మాట్లా డలేక పోయానని ఆమె విచారిస్తుం డేది. ఏక వీర నాటకంలో గిరిక పాత్రను వేసిన నిర్మలమ్మను చూసిన కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారా యణ... "పిచ్చిమొద్దూ! నీలో ఇంత నటన ఉందని అనుకోలేదు" అంటే అమాయకంగా నవ్విందట నిర్మలమ్మ.
శంకరాభరణం, యమగోల, పదహారేళ్ల వయసు,మావిచిగురు, గ్యాంగ్ లీడర్, శుభసంకల్పం, ఆపద్బాంధవుడు, స్వాతిముత్యం తదితర చిత్రాల్లో వయసు మీద పడినా ఓపికతో నటించిన ఆమె అనంతరం ఆరోగ్య కారణాలతో నటన విరమించు కున్నా రు. స్నేహం కోసం చిత్రం తరువాత ఆమె దాదాపు నటించటం మానే శారు. ఎస్వీ కృష్ణారెడ్డి బలవంతం మీద ఆమెను చివరి చిత్రం ప్రేమకు ఆహ్వానంలో నటించడానికి ఒప్పిం చాడు. మయూరి, సీతారామరాజు సినిమాలకు నంది అవార్డులను అందుకున్నారు. "షూటింగ్ విరామ సమయంలో మమ్మ ల్ని తల్లిలా ఆదరించేది. అందకూ మేమందరం ఆమెను ఆప్యాయంగా నిర్మలమ్మ (నిర్మలంఅమ్మ) అని పిలుచుకునే వాళ్ళం". అని అక్కినేని నాగేశ్వరరావు తరుచుగా చెప్పేవారు. ఆరోగ్యం విషమించి హైదరాబాదులో 19 ఫిబ్రవరి, 2009 రోజున మృతిచెందారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# యాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### స్వస్తివాచనంతో ఉత్సవాలకు శ్రీకారం



**యాదగిరిగుట్ట,సింగిడి:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహా స్వామి ప్రధాన ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మూలవర్యుల అనుమతితో నిజాభిషేకం, విశ్వక్సేనారాధన, జలపూజ, పుట్టమట్టిలో నవధాన్యాలు నాటడంతోపాటు స్వస్తివా చనం వంటి వైదృశ్య కార్యక్రమాలతో బుధవారం బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు, అధికారులు శ్రీకారం చుట్టారు. ఉదయం 10 గంటలకు స్వస్తివాచన ఘట్టాన్ని ప్రారంభించారు. సకల దేవకోటిని ఉత్సవాలకు విచ్చేసి సర్వలోకాలకు క్షేమాన్ని కలిగించమని వేడుకునే కార్యక్రమం పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం జరిపారు. తొలి పూజల్లో కలెక్టర్ హనుమంతరావు, ఆలయ ఆనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధాన అర్చకులు కాందూరి వెంకటాచార్యులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్స వాలు బుధవారం నుంచి ఈ నెల 28 వ తేదీ వరకు జరుగనున్నాయి. 24న స్వామి వారి ఎదుర్కోలు, 25న తిరుకల్యాణం, 28న అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకనున్నారు. ఉత్సవాల సందర్భంగా నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమం, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధికారు రద్దు చేశారు. బ్రహ్మోత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం 18 న స్వస్తి వాచనం, విష్వక్సేన ఆరాధన, సాయంత్రం మత్స్యగ్రహణం, అంకురార్పణ ఉంటుంది. 19న ఉదయం 11 గంటలకు ధ్వజా రోహణం, సాయంత్రం భేరి పూజ చేపడ తారు. ఫిబ్రవరి 20 న ఉదయం మత్సావ తార అలంకారం, సాయంత్రం శేష వాహన సేవ వేదపారాయణములు. రాత్రి 7 గంట లకు శేష వాహన సేవ, 21 న ఉదయం వటపత్రశాయి అలంకార సేవ, రాత్రి హంసవాహన సేవ,22 న శ్రీ కృష్ణాలంకార సేవ, రాత్రి పొన్న వాహనసేవ చేపడతారు. 23 న ఉదయం గోవర్ధన గిరి ధారి, సాయంత్రం సింహ వాహన సేవ ఉంటుంది. ఫిబ్రవరి 28 న గర్భాలయంలోని మూలవరులకు నిర్వ హించే సహస్ర ఘటాభిషేకంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి అవుతాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకున్నారు.

### యూట్యూబ్ వీడియో ప్లాట్‌ఫామ్‌లో


# సాంకేతిక సమస్య

### పలుదేశాల్లో వీడియో ప్లేకు అంతరాయం




**న్యూఢిల్లీ,సింగిడి:**ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ సేవల్లో అంతరాయం నెలకొంది. మంగళవారం రాత్రి నుంచి ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్ సేవలు నిలిచిపోయాయి. మొబైల్, కంప్యూ టర్లలో యూట్యూబ్ ఓ పెన్ చేస్తుంటే ఎర్రర్ అని చూపిస్తోంది. కొంత మందికి యూట్యూబ్ వీడియోలులోడ్ కావడం లేదు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది యూ జర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అమెరికాలోనే మూడు లక్షలకు పైగా యూజర్లు డౌన్ డిటెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అవుట్‌టేజ్ ట్రాకింగ్ సైట్ డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. ఈసమస్య మంగళవారం రాత్రి 8 గంటలకు అమెరికాలో మొదలైంది. తమ వెబ్‌సైట్‌కు అమెరికాలో 3,20,000 కంటే ఎక్కువ మంది ఫిర్యాదు చేశారు. ఇండియా నుంచి కూడా 18వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయి. వీడియోలు ప్లే కావడం లేదని, సెర్చ్ రిజల్ట్ కనిపించడం లేదని తమ ఫిర్యా దులో పేర్కొన్నారు. యూట్యూబ్ సాంకేతిక సమస్యలపై ఆ సంస్థ యాజమాన్యం స్పందించింది. స్ట్రీమింగ్‌లో సమస్యలు ఎదురవుతు న్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని తెలిపింది. సమస్కయ పరిష్కారం కోసం పనిచేస్తున్నామని పేర్కొంది.

# ఉపవాసాలు, ప్రార్థనలు, దానధర్మాలతో ముస్లింల ఆధ్యాత్మిక సాధన



ఇస్లాం మతంలో అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దాన ధర్మాలకు సిద్ధమవుతున్నారు. దివ్య ఖురాన్ అవతరించిన పుణ్యకాలంగా విశేష ప్రాధాన్యత పొందిన ఈ మాసంలో ముస్లింలు నియమనిష్టలతో రోజా ఉపవాసాలు పాటిస్తూ ఆధ్యాత్మిక సాధనలో నిమగ్నమవుతారు. పట్టణాలు, గ్రామాల్లోని మసీదులు ప్రత్యేక ప్రార్థనలకు ముస్తాబై భక్తి వాతావరణాన్ని సంతరించుకున్నాయి.
హిజ్రీ క్యాలెండర్‌లో తొమ్మిదో నెలగా ఉండే రంజాన్ కాలంలో ముస్లింలు తెల్లవారు జామున సహరీ తీసుకుని సూర్యాస్తమయం వరకు ఆహారం, నీరు తీసుకోకుండా ఉపవాసం పాటిస్తారు. అనంతరం ఇఫ్తార్‌తో ఉపవాసాన్ని విరమిస్తారు. రోజువారీ ఐదు పూటల నమాజ్‌తో పాటు రాత్రి వేళల్లో తరావీహ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ ప్రార్థనల్లో ఖురాన్ పఠనం ద్వారా భక్తి, నియంత్రణ, ఆత్మపరిశీలనకు ప్రాధాన్యత ఇస్తారు.
రంజాన్ మాసంలో దానధర్మాలకు విశేష స్థానం ఉంది. జకాత్, ఫిత్రా రూపంలో తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు అందించడం ప్రతి ముస్లింకు విధిగా భావిస్తారు. సాధారణంగా సంపదలో 2.5 శాతం వరకు నిరుపేదలకు అందించడం ద్వారా సమాజంలో సమానత్వం, సానుభూతి, పరస్పర సహకారం వంటి విలువలను పెంపొందిస్తారు. పేదలు కూడా పండుగ ఆనందాన్ని పంచుకునేలా చేయడం ఈ సంప్రదాయం ప్రధాన ఉద్దేశం. రంజాన్ మాసంలో ఉపవాసం కేవలం ఆహార నియమం మాత్రమే కాకుండా, ఆత్మ నియంత్రణ, నైతిక విలువల పెంపుకు మార్గంగా భావిస్తారు. ఈ కాలంలో అబద్ధాలు, చెడు అలవాట్లు, దుర్వ్యసనాలకు దూరంగా ఉండి, దైవచింతనలో గడపడం ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని మత పెద్దలు పేర్కొంటున్నారు. ఉపవాసం ద్వారా శారీరక, మానసిక శుద్ధి కలిగి, నియం త్రణ, సహనం, దైవభక్తి పెరుగుతాయని విశ్వసిస్తారు.
రంజాన్ మాసంలోని చివరి పది రోజులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ముఖ్యంగా 27వ రోజు జరిగే షబ్-ఏ-ఖదర్ సందర్భంగా ముస్లింలు రాత్రంతా ప్రార్థనలు చేస్తారు. ఈ కాలంలో కొందరు మసీదుల్లోనే ఉండి 'ఏతేకాఫ్' అనే ప్రత్యేక ప్రార్థనాచరణను పాటిస్తారు. ఇది ఆధ్యాత్మిక ఏకాగ్రత, దైవభక్తికి ప్రతీకగా భావించబడుతుంది.
రంజాన్ మాసం ముస్లింలకు ఆధ్యాత్మిక శుద్ధి, మానవతా విలువల పెంపు, సమాజంలో సోదరభావం, మతసామరస్యాన్ని బలపరిచే పవిత్ర కాలంగా నిలుస్తోంది. ఉపవాసాలు, ప్రార్థనలు, దానధర్మాల ద్వారా వ్యక్తిగతంగా, సామాజికంగా శ్రేయస్సు సాధించాలనే సంకల్పంతో ముస్లింలు ఈ మాసాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరిస్తున్నారు.

**- మహమ్మద్ వసీం, నినాదం, మెట్‌పల్లి**

# అధికార సమీకరణాలు.. సిద్ధాంతాల పరీక్ష!

భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో వైవిధ్యం ఎంత సహజమో, వైరుధ్యం కూడా అంతే అనివార్యమనే సంకేతాలు స్థానిక సంస్థల పరిణామాల ద్వారా వ్యక్తమవుతున్నాయి. జాతీయ స్థాయిలో పర స్పర విమర్శలు, తీవ్ర రాజకీయ పోటీ సర్వసా ధారణం. అయితే అదే పార్టీలు స్థానిక సంస్థల స్థాయిలో పరస్పర అవగాహనకు రావడం రాజకీయ వేదికపై కొత్త చర్చకు దారితీస్తోంది. ఇటీవల తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల అనంతరం చోటు చేసుకున్న సమీకర ణాలు ఈవాస్తవాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఢిల్లీ వేదికగా దేశప్రయోజనాల కోసం పోరాడుతున్నామని ప్రక టించే అగ్ర నాయకత్వాలు ఒకవైపు... గల్లీ స్థాయిలో అధికార పీఠం కోసం ప్రత్యర్థులతో వేదికలు పంచుకుంటున్న స్థానిక నేత లు మరోవైపు కనిపిస్తున్నారు. భిన్న సిద్ధాంతాలు కలిగిన పార్టీలు సంఖ్యాబలం కోసం ఏకమవ్వడంపై ఓటరులో విస్మయం వ్యక్తమవుతోంది.

**సిద్ధాంతాల ముసుగులో వ్యూహాలు:**
రాజకీయ క్షేత్రంలో నేడు ఒక వింత ధోరణి గోచరిస్తోంది. బహిరంగ చర్చల్లో పరస్పరం విమర్శించుకునే ప్రధాన పార్టీలు, మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సమయానికి ఒక అంగీకారానికి వస్తు న్నట్లు కనిపిస్తోంది. కొన్ని ప్రాంతాలు ఒక పార్టీకి బలమైన ఆధా రంగా భావించబడుతున్నప్పటికీ, అక్కడ కూడా ప్రత్యర్థి అభ్య ర్థులకు మద్దతు లభించడం వెనుక వ్యూహాత్మక లెక్కలు ప్రధాన కారణమన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే జాతీయ స్థాయి విభేదాల కంటే స్థానిక రాజకీయ వాస్తవాలే నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నట్లు కనిపిస్తోంది. మున్సిపాలిటీల్లో చోటుచేసు కున్న పరిణామాలు చట్టపరమైన వెసులుబాట్ల పరిధిలోనే ఉన్న ప్పటికీ, ఒక పార్టీ గుర్తుపై గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రత్యర్థి మద్దతుతో పదవులు దక్కించుకోవడం నైతిక చర్చకు దారితీ స్తోం ది. ప్రజా ప్రాతినిధ్య స్ఫూర్తికి అనుగుణంగా వ్యవహరిం చడం ప్రజాప్రతినిధుల బాధ్యతగా భావించబడుతోంది. చట్టబ ద్ధతతో పాటు ప్రజావిశ్వాసం కూడా సమానంగా పరిరక్షించబడాలి.

**శ్రేణుల్లో నమ్మకం పెరగాల్సిన అవసరం:**
రాష్ట్రంలో కీలక పదవుల్లో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పార్టీ లకు ఆశించిన ఫలితాలు రాకపోవడంపై చర్చ కొనసాగుతోంది. కార్యకర్తలకు దిశానిర్దేశం, భరోసా కల్పించడం, వ్యూహాత్మక బలోపేతం చేయడం అత్యవసరం. కేవలం పదవుల ప్రాతిపదికన కాకుండా సిద్ధాంతాలను బలంగా తీసుకెళ్లడం ద్వారానే పార్టీ వ్యవస్థ స్థిరపడుతుంది. ఇది రాజకీయ పార్టీల భవిష్యత్తుకు, ప్రజాస్వామ్య క్రమశిక్షణకు కీలకం. పొత్తుల వెనుక స్థానిక ప్రయోజనాలు ప్రభావం చూపుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అభివృద్ధి ప్రాజెక్టులు, వనరుల వినియోగం, పరిపాలనా సౌలభ్యం వంటి అంశాలు నాయకుల నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నట్లు కనిపిస్తోంది. నిర్ణయాలు చట్టబద్ధమైనవే అయినప్పటికీ, అవి ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా. పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం ప్రజాస్వామ్యానికి మూలాధారం.

**ప్రజా విశ్వాసమే అసలైన బలం:**
జాతీయా స్థాయిలో పోటీ, స్థానిక స్థాయిలో సమన్వయం అనే రాజకీయ వాస్తవాలు భారత రాజకీయ వ్యవస్థలో సహజంగా కనిపిస్తున్నప్పటికీ, ప్రతి నిర్ణయం ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని ఉండాలి. సిద్ధాంతాల కంటే అధికారం ప్రాధాన్యం పొందే ధోరణి ప్రజాస్వామ్యానికి మేలు చేయదు. ప్రజాప్రతినిధులపై మరింత ప్రజా బాధ్యతను నిర్ధారించే చట్టపరమైన వ్యవస్థలు అవసరమనే సంకేతాలను ఈ పరిణామాలు ఇస్తున్నాయి. రాజకీయ సమీకరణాలు మారవచ్చు, కానీ ప్రజాస్వామ్య స్ఫూర్తి నిలకడగా ఉండాలి. ప్రజల విశ్వాసమే రాజకీయ వ్యవస్థకు అసలు బలం. ఆ విశ్వాసం దెబ్బతింటే అధికారపు గద్దె ఎంత బలమైనదైనా స్థిరంగా నిలవదు. పారదర్శకత, బాధ్యత, నైతికతలే ప్రజాస్వామ్యానికి నిజమైన ఆధార స్తంభాలని గుర్తించే సమయం ఇది.



**లు-ఫిరోజ్ ఖాన్**
**సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9640466464**

### ఆత్మహత్యకు యత్నించిన రైతు
## చికిత్స పొందుతూ మృతి

కోహెడ, సింగిడి: :కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన గునిగంటి కుమారస్వామి (వ్యవసాయదారు) వ్యవసాయం ద్వారా జీవనం సాగిస్తు న్నాడు. గత కొన్ని సంవత్సరాలుగా పంటలకు సరైన దిగుబడి రాకపోవడంతో పాటు అప్పులు పెరిగిపోవడంతో మనస్తాపానికి గురై క్రిమిసంహారక మందు సేవించాడు. అనంతరం అతన్ని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. తన భర్త మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని భార్య అంజలి తెలిపారు.

## అనుమానస్పదంగా వ్యక్తి మృతి.

**చేవెళ్ల సింగిడి:** అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చేవెళ్ళ సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం శంకర్పల్లి మండలం పర్వేద గ్రామానికి చెందిన నారే గూడెం అంజమ్మ, కుమారుడు నారే గూడెం కృష్ణ, వయస్సు 35 సంవత్సరాలు,గత కొంతకాలంగా చేవెళ్ల పట్టణంలోని చంద్రారెడ్డి కాలనీలో కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. శుక్రవారం నారే గూడెం , కృష్ణ అనుమాన స్పదంగా మృతి చెందాడు. మృతుడు తల్లి నారే గూడెం అంజమ్మ నా కొడుకు మృతికి కోడలు రాజేశ్వరిపై అనుమానం ఉందని ఫిర్యాదు చేసారు. ఈమెరకు చేవెళ్ల పోలీసులు తల్లి నారే గూడెం అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారని తెలిపారు.

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న
## ఉప సర్పంచ్
**– లకావత్ సవేందర్**




**మల్హార్, సింగిడి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలంలోని కొయ్యూరు గ్రామ ఉప సర్పంచ్ లకావత్ సవేందర్, ఆధ్వర్యంలో శుక్రవారం పవిత్ర రంజాన్ మాసం ఆరంభం సందర్భంగా కొయ్యూరు లో ముస్లిం మత పెద్దలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి పండ్లు పంపిణీ చేశారు. కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు సోదరభావంతో మెలగాలని పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ రోజున తన వంతుగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఎండి అయూబ్ ఖాన్, మోర్సబ్, హోలీ, జాకీర్, అతిక్, షారుక్ ఖాన్, ఫెరోజ్ ఖాన్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డికి వ్యవసాయ నవోత్తేజ పురస్కారం




**భీమదేవరపల్లి సింగిడి:** ముంబాయిలోని తాజ్ ల్యాండ్స్ ఎండ్ హోటల్‌లో గ్లోబల్ సలహా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యవసాయ నవోత్తేజ మహాసభలో ముల్కనూర్ సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డికి వ్యవసాయ నవోత్తేజ పురస్కారం లభించింది. వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలు, సుస్థిర విధానాలను అమలు చేస్తూ రైతులకు లాభదాయకమైన సాగు పద్ధతులు అందిస్తున్నందుకు గాను ఈ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా పార్థా ప్రతీమ్ దాస్ చేతుల మీదుగా ఆయనకు పురస్కారం ప్రదానం చేశారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ఆధునిక సాంకేతికతతో పాటు సుస్థిర వ్యవసాయాన్ని మరింత విస్తరించేందుకు కృషి చేస్తానని అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి తెలిపారు.



## కొత్త జీవితానికి శ్రీకారం పట్టుచీరలతో సత్కారం

మల్లాపూర్, సింగిడి: ఆడబిడ్డ పెళ్లికి పట్టు చీరను అందజేసిన వాల్గొండ తాండ సర్పంచ్ ధరంసోత్ సురేందర్. వాల్గొండ తాండలో స్థానిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలోనీ నూతన వధువుకు (ప్రతి ఆడ బిడ్డకు) పెళ్ళి పట్టు చీరను అందజేస్తానని అన్నారు. అందులో భాగంగా శుక్రవారం నూతన వధూవరులకు సర్పంచ్ ధరంసోత్ సురేందర్ కానుకగా పట్టు చీరను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానావత్ శ్రీనివాస్, వార్డు సభ్యురాలు గుగ్లావత్ కమల, నాయకులు రాజేష్, సతీష్, గణేష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదివితేనే ఉన్నత శిఖరాలకు..

**ధర్మారం ,సింగిడి:** క్రమశిక్షణ తో చదివితేనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటామని చదువు అనేది పరీక్షలకు మాత్రం కాదని ప్రతి విద్యార్థి గ్రహించాలని చదువు జీవితంలో ఎంతో ఉపయోగపడు తుందని, ప్రముఖ న్యాయవాది మకారి రాజేశం ఉన్నాడు ఈరోజు కొత్తూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసిన సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి, పై విధంగా అన్నాడు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ సమయపాలనతో చదివినట్లయితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని నేను కూడా అలాగే పట్టుదల క్రమశిక్షణతో చదివి ఈ స్థాయికి వచ్చానని, ముఖ్యంగా ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని అన్నాడు. విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు మొదలగునవి అందించాడు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే సత్యం పి మురళి ఆర్ శ్రీనివాసచారి కనకయ్య మధుకర్ శేషగిరిరావు నాగయ్య గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# వార్డు సభ్యుల శిక్షణ విజయవంతం
## మొదటి బ్యాచ్‌కు ఎంపీడీవో చేతుల మీదుగా సర్టిఫికెట్ల ప్రదానం



**అశ్వాపురం, సింగిడి:** గ్రామాల అభివృద్ధి, పారదర్శక పాలన లక్ష్యంగా నిర్వహించిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం అశ్వాపురం మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయము ఆవరణ లో విజయవంతంగా పూర్తైంది. ఈ శిక్షణలో పాల్గొన్న మొదటి బ్యాచ్ వార్డు సభ్యులకు ఎంపీడీవో ముత్యాలరావు సర్టిఫికెట్లు అందజేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్ర, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ప్రభుత్వ పథకాల అవగాహన, ప్రజా సమస్యల పరిష్కారంపై శిక్షణలో సమగ్రంగా మార్గనిర్దేశనం చేశారు. గ్రామ స్థాయిలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం, ప్రజలతో సమన్వయం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ముత్యాలరావు మాట్లాడుతూ, “వార్డు సభ్యులు గ్రామాభి వృద్ధికి కీలక భాగస్వాములు. ప్రజల నమ్మకా న్ని నిలబెట్టు కుంటూ, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి” అని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న సభ్యులు తమ బాధ్యతలను మరింత చురుకుగా నిర్వర్తిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూ డి సి పద్మావతి,సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వశక్తి భవనాలకు భూమి పూజ

**భీమదేవరపల్లి సింగిడి:** మహిళలు ఆర్థికంగా ఎదగాలి. అందుకు గ్రామ సంఘాల భవనాలు కీలకమని ఎంపీడీవో వీరేశం అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని కొత్తకొండ, ముల్కనూర్, వంగర మరియు రంగయ్యపల్లి వివో భవనాలకు భూమి పూజ పనులు ప్రారంభించారు . గ్రామీణ ప్రాంతాలలోని మహిళలకు సమావేశాలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు సొంతభవనాలు చాల అవసరమన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏ.ఈ వినయ్ ఏపీఎం.వేణు మార్కెటింగ్ వైస్ చేర్మెన్ బొక్కల స్రవంతి కొత్తకొండ సర్పంచ్ సిద్దమల్ల రమ రమేష్, ముల్కనూర్ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి వంగర సర్పంచ్ గజ్జెల సృజన రమేష్ రంగయ్యపల్లి సర్పంచ్ మండల రజిత మహేష్ గార్ల సీసీలు పి.అశోక్ బి.కర్ణాకర్, వి.సదానందం పంచాయతీ కార్యదర్శులు,కొత్తకొండ వేణు గోపాల్ రెడ్డి ,రంగయ్యపల్లి,నిరంజన్ రెడ్డి మండల సమాఖ్యఅధ్యక్షురాలు షబానా బేగం గ్రామసంఘాలఅద్యక్షురాళ్ళుకవిత,సబిత వివోఎలు అమరావతి,సుమలత,సరిత, సునిత,పరమేశ్వరి,కవిత,రసజ్ఞ,రజిత,జమున, మానస,పద్మ,నిర్మల,కవిత,కమల, రజిత, మరియు మహిళా సంఘాల సబ్యులు పాల్గొన్నారు.



# కార్మిక సంఘ నాయకునికి ఉద్యోగుల ఆత్మీయ సన్మానం






యైటింక్లయిన్ కాలనీ,సింగిడి: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేటర్‌గా గెలుపొందిన ఐ.ఎన్.టి.యు.సీ అర్జీ–2 ఏరియా వైస్ ప్రెసిడెంట్ బదావత్ శంకర్ నాయక్ ను ఓసీపీ–3 ఉద్యోగులు సన్మానించారు. శుక్రవారం ప్రాజెక్టు ఆవరణలోని కృషి భవన్ లో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్ ముఖ్య అతిధిగా హాజరై ఉద్యోగులు కార్మిక సంఘాల నాయకు లతో కలిసి పూలమాల లతో సత్కరించి శాలువాలతో సన్మానించారు. మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రాజెక్ట్ సెక్రటరీ కొంగర రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ ఆకుల రాజయ్య, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఐరెడ్డి సంపత్ రెడ్డి, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాలిగామ మల్లేష్, బ్రాంచ్ సెక్రటరీ తోకల సమ్మయ్య, బర్ల రవీందర్, వాసాల అశోక్,ఇట్ల శ్రీనివాస్,బానోత్‌జాన్, రాజన్న, శేషు, కంది శ్రీనివాస్,రెడ్డి, రాజుల తిరుపతి, ఆవుల లక్ష్మణ్, బెకెం రవి, ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్యామ్సన్, ప్రాజెక్ట్ సెక్రటరీ మహేందర్ తో శీను,తిరుపతి, రాజు,శంకర్‌తో పాటు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సర్ ఫ్రెడరిక్ గ్రాంట్ బాంటింగ్.... మధుమేహ చికిత్సలో విప్లవాత్మక శాస్త్రవేత్త
## సర్ ఫ్రెడరిక్ గ్రాంట్ బాంటింగ్ వర్ధంతి

సర్ ఫ్రెడరిక్ గ్రాంట్ బాంటింగ్ ఒక ప్రముఖ కెనడియన్ వైద్యుడు, శాస్త్రవేత్త, మరియు శస్త్రచికిత్స నిపుణుడు. ఆయన ఇన్సులిన్ కనుగొనడంలో కీలక పాత్ర పోషించాడు. ఇది మధుమేహ రోగుల చికిత్సలో విప్లవాత్మక మార్పుని తెచ్చింది. 1923లో, ఈ విశేషమైన పరిశోధనకు గాను నోబెల్ బహుమతి అందుకున్నాడు. ఆయన కృషి అనేక కోట్లు మంది మధుమేహ రోగుల జీవితాలను కాపాడింది.

సర్ ఫ్రెడరిక్ గ్రాంట్ బాంటింగ్ 1891 నవంబర్ 14 న కెనడాలోని అలిస్టన్, ఒంటారియో లో జన్మించాడు. సాధారణ రైతు కుటుంబంలో పెరిగిన బాంటింగ్ తన విద్యకు పెద్దపీట వేసుకున్నాడు.
టొరంటో విశ్వవిద్యాలయంలో వైద్య విద్య అభ్యసించాడు. 1916లో ఎం బి బి ఎస్ పట్టా పొందాడు. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో కెనడియన్ ఆర్మీ మెడికల్ కార్ప్స్ లో చేరి వైద్యుడిగా పనిచేశాడు. 1920లో బాంటింగ్ మధుమేహంపై లోతైన పరిశోధన చేయాలని నిర్ణయించు కున్నాడు. టొరంటో విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ జాన్ మెక్ లియోడ్ సహాయంతో ఇన్సులిన్ అభివృద్ధిపై పని చేశాడు. బాంటింగ్ తన సహచరుడు చార్లెస్ బెస్ట్ తో కలిసి పాంక్రియాస్ గ్రంథి నుండి ఇన్సులిన్ ను వేరు చేయడానికి ప్రయోగాలు ప్రారంభించాడు. 1921లో, కుక్కలపై నిర్వహించిన ప్రయోగాలు విజయవంత మయ్యాయి. 1922లో, లియోనార్డ్ థాంప్సన్ అనే మధుమేహ రోగికి ఇన్సులిన్ ఇంజెక్షన్ ఇచ్చి, అతని ఆరోగ్యాన్ని మెరుగుపరిచారు.



1923లో, బాంటింగ్, జాన్ మెక్ లియోడ్ లు ఫిజియాలజీ లేదా మెడిసిన్ లో నోబెల్ బహుమతి అందుకున్నారు.
అయితే, బాంటింగ్ తన సహచరుడు చార్లెస్ బెస్ట్ కృషిని గుర్తించక పోవడాన్ని వ్యతిరేకించాడు. అందుకే, తన బహుమతి మొత్తం బెస్ట్ తో పంచుకున్నాడు.
1934లో, “సర్” అనే గౌరవ పదవిని పొందాడు. కెనడా దేశం అతన్ని జాతీయ గౌరవంగా గుర్తించింది. ఇన్సులిన్ కనిపెట్టక ముందు, మధుమేహం ఉన్న రోగులకు ఎటువంటి ప్రభావవంతమైన చికిత్స లేదు. ఈ శాస్త్రసాంకేతిక విజయంతో అనేక కోట్ల మంది రోగులు ప్రాణాలను దక్కించుకున్నారు. నేడు, ఇన్సులిన్ ప్రపంచవ్యాప్తంగా మధుమేహ చికిత్సకు ప్రధాన ఔషధంగా మారింది.

బాంటింగ్ టొరంటో విశ్వవిద్యాలయంలో వైద్య పరిశోధనను కొనసాగించాడు.
రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో, అతను కెనడియన్ ప్రభుత్వానికి వైద్య పరిశోధనలో సహాయం చేశాడు.
1941 ఫిబ్రవరి 21 న, న్యూఫౌండ్‌ల్యాండ్ సమీపంలో ఓ విమాన ప్రమాదంలో మరణించాడు.

బాంటింగ్ ఇన్సులిన్ ఆవిష్కరణ మధుమేహం చికిత్సలో విప్లవాత్మక మార్పులు చేసింది. ఆయన కృషి లక్షలాది మంది జీవనాన్ని మార్చింది.
నవంబర్ 14, బాంటింగ్ పుట్టిన రోజును ప్రపంచ మధుమేహ దినోత్సవంగా జరుపుకుంటారు.
టొరంటోలోని బాంటింగ్ ఇనిస్టిట్యూట్ వైద్య పరిశోధనలకు ప్రాముఖ్యత నిస్తుంది.

సర్ ఫ్రెడరిక్ గ్రాంట్ బాంటింగ్ మానవాళికి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఇన్సులిన్ కనిపెట్టడం ద్వారా ఆయన మధుమేహం రోగుల జీవితాల్లో వెలుగును నింపాడు. ఈ విశేషమైన కృషికి గాను ఆయన పేరు వైద్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయింది


**–రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...9440595494**

### ఐటీసీ బంధన్ ఆధ్వర్యంలో
## మహిళలకు స్వయం ఉపాధి కిట్ల పంపిణీ




**అశ్వాపురం,సింగిడి:** మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో శుక్రవారం ఐ టి సి బంధన్ కార్యక్రమం ఆధ్వర్యంలో మహిళా ఆధారిత కుటుంబాలకు స్వయం ఉపాధి కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఫ్యాన్సీ దుకాణాలు, కిరాణా షాపులు, హోటల్ కు అవసరమైన పాత్రలు, కూరగాయల బండ్లు, పండ్ల వ్యాపారం కోసం సామగ్రి, కుట్టు యంత్రాలు తదితర ఉపాధి సాధనాలను అందజేశారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలనే ఉద్దేశంతో ఈ కిట్లు అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొండికుంట సర్పంచ్ మగ్రి సంధ్య, ఐటీసీ ఆఫీసర్ గీత ప్రవళిక, బంధన్ ఏసీ ఉత్తమ్ మర్జిట్, మేనేజర్ వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఎస్.కే. సుభాని, దేవరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### సీతమ్మసాగర్ ప్రాజెక్టులో
## ఇనుము చోరీ యత్నం భగ్నం..
సిబ్బంది అప్రమత్తతతో నిందితుడు పట్టివేత కేసు నమోదు



**అశ్వాపురం,సింగిడి:** : అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి గ్రామంలోని సీతమ్మసాగర్ ప్రాజెక్టు పరిధిలోని ఎల్ అండ్ టి స్టాక్ యార్డ్‌లో ఇనుము సామాగ్రి దొంగతనానికి యత్నించిన వ్యక్తిని సిబ్బంది పట్టుకుని పోలీసులకు అప్పగించిన ఘటన చోటుచేసుకుంది. అమ్మవారిపల్లి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి సుమారు రూ. 80,000 విలువ చేసే ఇనుము సామాగ్రిని ట్రాక్టర్‌లో తరలించే ప్రయత్నం చేస్తున్న సమయంలో సిబ్బంది గమనించి పట్టుకున్నారు. అనంతరం ట్రాక్టర్‌తో పాటు అతన్ని పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. సెక్యూరిటీ జనరల్ మేనేజర్ చక్రవర్తి ఫిర్యాదు మేరకు సీఐ అశోక్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### స్థానిక ఎంపీటీసీ జడ్పీటీసీ ఎలక్షన్‌లో
## బీసీలకు న్యాయం జరగాలి
**– బిసి సంక్షేమ సంఘం మండల ఇంచార్జీ జక్కం రాజేందర్**




**మల్హార్, సింగిడి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రానున్న ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో అధిక జనాభా కలిగిన బిసి వర్గాలకు అధిక స్థానాలను కేటాయించాలని మండల బిసి సంఘం ఇంచార్జి జక్కం రాజేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తాడిచెర్ల లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మండలంలో ఉన్న ఎంపీటీసీ స్థానాల్లో అధిక సంఖ్యలో బిసిలకు కేటాయించి జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను బిసిలకు రిజర్వేషన్ చేయాలని కోరారు. మేం ఎంతో మాకంతా అని స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన బిసిలకు సామాజిక న్యాయం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

### గురుకుల డిగ్రీ కళాశాల
## ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరణ



**అశ్వాపురం, సింగిడి:** మండల పరిధిలోని మిట్టగూడెం,లో తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల పోస్టర్‌ను ట్రైనీ ఐఏఎస్ సౌరభ్ శర్మ అశ్వాపురం తహశీల్దార్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత ఉన్నత విద్యా సదుపాయా లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల కాకతీయ విశ్వవిద్యాలయంకు అనుబంధంగా కొనసాగుతూ, ఉచిత విద్య, భోజనం, వసతి, డిజిటల్ తరగతులు వంటి సౌకర్యాలు కల్పిస్తోంది. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు మరిన్ని వివరాల కోసం సంప్రదించవలసిన నెంబర్: 7901097698.

## పేదల కల సాకారం
### ఇందిరమ్మ ఇంటిలో నివాసం ప్రారంభం



**మల్లాపూర్,సింగిడి:** మల్లాపూర్ మండలం కొత్త రామరాజు పల్లి గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇంటిలో లబ్ధిదారులు గుండారపు దేవమ్మ పెద్దలు కుటుంబం శుభ ముహూర్తంలో గృహప్రవేశం శుక్రవారం చేశారు. వేద మంత్రాల మధ్య పూజలు చేసి కుటుంబ సభ్యులు కొత్త ఇంటిలోకి ప్రవేశించారు. ముఖ్య అతిథిగా జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జువాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమణి ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కోసం ఎదురుచూసిన తమ కల నెరవేరిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. కొత్త ఇంటిలో సుఖశాంతులతో జీవించాలని అందరూ ఆశీర్వదించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు జువ్వాడి కృష్ణారావు కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి, కొత్త దాంరాజ్ పల్లి సర్పంచ్ ఎగ్యారపు లింబాద్రి, కాంగ్రెస్ నాయకులు బద్దం నర్స రెడ్డి, నిగ రవి, గజ్జి గంగా రెడ్డి, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.



## బాలకృష్ణ- కొరటాల కాంబో
# 25న షూటింగ్ ప్రారంభానికి ముహూర్తం



బాలకృష్ణ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'ఎన్‌బికె 112'గా ప్రచారంలో ఉంది. ఈ సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. తాజాగా ఆ వివరాలను చిత్రబృందం పంచుకుంది. జూన్ 25న వెంకటపాలెంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ సినిమా ప్రారంభోత్సవం జరగనుంది. ముఖ్య అతిథులుగా మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేశ్ హాజరు కానున్నారు. మే నెలలో ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. 'అధికారానికి ఉద్దేశం తోడైతే.. అది ఉద్యమంగా మారుతుంది' అనే పవర్‌ఫుల్ కొటేషన్‌తో టీమ్ దీనిపై అంచనాలు పెంచేసింది. కొరటాల శివ మార్కు సామాజిక సందేశంతో పక్కా మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా ఈ సినిమా ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బాలయ్య.. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. 'వీరసింహారెడ్డి' తర్వాత బాలకృష్ణ – గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. కాజల్ కథానాయికగా నటిస్తుండగా.. మంచు మనోజ్ ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. ఈ రెండు సినిమాలను బాలకృష్ణ ఒకేసారి పూర్తి చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# బాక్సాఫీస్ వద్ద కాక్‌టెయిల్-2 సంచలనం
### భారీ వసూళ్లు రాబడుతున్న మూవీ

బాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ మూవీగా థియేటర్లలోకి వచ్చింది 'కాక్‌టెయిల్ 2'. షాహిద్ కపూర్, రష్మిక మందన్న, కృతి సనన్ జంటగా హోమీ అదాజానియా దర్శకత్వంలో వచ్చిన కాక్‌టెయిల్ బాక్సాఫీస్ వద్ద అదిరిపోయే ఓపెనింగ్స్ రాబట్టింది. మొదటి వీకెండ్‌లోనే ఈ సినిమా ఇండియా వ్యాప్తంగా భారీ వసూళ్లతో దూసుకెళ్తోంది. మూడు రోజుల్లోనే మంచి హోల్డ్ సాధించి ట్రేడ్ వర్గాల్లో పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేసింది. ఈ సినిమా బాక్సాఫీస్ ప్రయాణాన్ని గమనిస్తే.. మొదటి రోజు నుంచే సాలిడ్ కలెక్షన్లు నమోదయ్యాయి. మొదటి రోజు రూ. 115.39 కోట్లు, రెండవ రోజు రూ. 19.25 కోట్లు, మూడవ రోజు ఆదివారం రూ. 20.22 కోట్లు రాబట్టి సూపర్ స్ట్రాంగ్ గా హోల్డ్ చేసింది. మొత్తంగా చూసుకుంటే మూడు రోజుల మొదటి వీకెండ్‌లో 'కాక్‌టెయిల్ 2' ఆల్ ఇండియా ట్రాక్డ్ గ్రాస్ కలెక్షన్స్ రూ. 54.86 కోట్లకు అటు ఇటుగా నమోదు చేసింది. సీక్వెల్ హైప్ కు తోడు మౌత్ టాక్ బాగుండటంతో సాలిడ్ కలెక్షన్స్ రాబట్టింది. బాలీవుడ్ బాక్సాఫీస్ పరంగా ఇదొక అద్భుతమైన వీకెండ్ ఓపెనింగ్ అని చెప్పొచ్చు. అయితే పోటీలో మరే ఇతర సినిమాలు లేకపోవడం ఈ సినిమా రన్ కు కాస్త కలిసొచ్చే అంశం. మరి వీక్‌డేస్‌లో ఈ సినిమా ఎలాంటి ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుందో చూడాలి. రూ. 150కోట్లతో తెరకెక్కిన కాక్‌టెయిల్ 2 ఫైనల్ రన్ లో ఎంత సాధిస్తుందో చూడాలి.



Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737